www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శ్రీకాకుళం 16

గురువారం 24 ఆగస్టు 2017



పర్యావరణ స్పృహ పరిఢవిల్లింది. సృజనాత్మక వెల్లివిరిసింది. చిట్టిచేతులు ముచ్చటైన గణేశుని రూపాలకు ప్రాణం పోశాయి. ఓవైపు శిక్షకుని సూచనలు పాటిస్తూనే... మరోవైపు తమదైన శైలిలో విద్యార్థులు... వినూత్న వినాయకులను సృష్టించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లిటిల్స్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాకుళంలోని వైఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపతి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

మధ్య పేజీల్లో..

(శ్రీకాకుళం సిటీ/ డేఅండ్‌నైట్‌జంక్షన్/ పాతశ్రీకాకుళం)



మణికి ప్రథమ బహుమతి అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి

గణ సంబరం

'ఆంధ్రజ్యోతి లిటిల్స్', 'ఎస్ఆర్ షాపింగ్‌మాల్' నిర్వహించిన 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య'కు విశేష స్పందన



ప్రథమ బహుమతి సాధించిన మణి



శ్రీకాకుళంలో మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు

టెక్కలి వైసీపీలో ముసలం

- ధర్మాన, తమ్మినేని ప్రకటనలపై భగ్గుమంటున్న కేడర్
- 'తిలక్‌కే టిక్కెట్' ప్రకటనపై అసంతృప్తి
- ఆ మాటలపై పార్టీ అధినేత వైఎస్ జగన్, పీకేలకు ఫిర్యాదు



(టెక్కలి)

టెక్కలి నియోజకవర్గ వైసీపీ శిబిరంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం 'నవరత్నాల' ప్రచారానికి సంబంధించి నియోజకవర్గ బూత్‌కమిటీలతో నిర్వహించిన సమావేశంలో భాగంగా 'టెక్కలి' వైసీపీ టిక్కెట్ తిలక్‌కే అంటూ ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు, హైపవర్ కమిటీసభ్యులు తమ్మినేని సీతారాంలు ప్రకటించడంపై మిగిలిన ఆశావహుల్లో - మిగతా 14లో



కనుమురుగు!

- జిల్లాలో మెరుగుపడనున్న భూగర్భ మురుగునీటి వ్యవస్థ
- రూ.34.58 కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం
- మొత్తం 136 కిలోమీటర్ల మేర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

జిల్లాలో పల్లెలను మురుగు చీడ వదలబోతోంది. అస్తవ్యస్త కాలువలు, పొంగిపొర్లే మురుగునీటితో కూడిన అధ్వాన పరిస్థితుల నుంచి జనం బయట పడనున్నారు. భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ లేక... ప్రస్తుతం అనేకచోట్ల - మిగతా 14లో

బయోమెట్రిక్‌పై విముఖత..

- ఎక్కడా లేని విధానం ఇక్కడెందుకు: అర్చకులు
- సమయపాలన కోసమే: ఇన్‌చార్జ్ ఈవో శ్యామలాదేవి
- అరసవల్లి ఆదిత్యుని సన్నిధిలో జగడం

2లో





వైద్యుడితో మాట్లాడుతున్న లల్లూ 7లో

కిడ్నీవ్యాధి మూలాలపై అధ్యయనం

- 30 రకాల కారణాలు
- వ్యాధిని మూడు దశలుగా విభజన
- ప్రముఖ హోమియో వైద్యుడు రమేష్
- ఉద్దానం ప్రజలను భయపెడుతున్నారు: మాజీ ఎమ్మెల్యే లల్లూ
- నవనీత హోమియో వైద్యశాల, 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో వైద్య శిబిరం



16లో

యువతకు ఆదర్శం టంగుటూరి

- కలెక్టర్ ధనంజయరెడ్డి



అరసవిల్లి సూర్యనారాయణస్వామివారి దేవస్థానం

బయోమెట్రిక్‌పై విముఖత..

- ఎక్కడా లేని విధానం ఇక్కడెందుకు: అర్చకులు
- సమయపాలన కోసమే: ఇన్‌చార్జ్ ఈవో శ్యామలాదేవి
- అరసవిల్లి ఆదిత్యుని సన్నిధిలో జగడం

(అరసవల్లి)

"బయోమెట్రిక్.. బయోమెట్రిక్... బయోమెట్రిక్ హాజరా.. మాకెందుకండీ ఇది.. తలనొప్పి కాపోతే.. మేం వస్తాం కదా... ఎక్కడా లేని విధంగా... అర్చకులకు బయోమెట్రిక్ హాజరేంటీ చోద్యం కాకపోతే.. మాకు ఇబ్బందులకు గురిచేయడానికే ఇదంతా.." అని ప్రముఖ పుణ్యక్షేత్రం అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయం అర్చకుల వాదన... అసలు ఏమిటీ ఈ బయోమెట్రిక్ హాజరు కథాకమామీషు.. వివరాల్లోకి వెళితే..

దేవాదాయశాఖ మంత్రి, కమిషనర్ ఆదేశాల మేరకు ఆదిత్యుని ఆలయంలో ఉద్యోగులతో పాటు, వేతనం ఇచ్చే అర్చకులకు కూడా బయోమెట్రిక్ హాజరు ఉండాలని అధి కారులు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఆలయంలో ఇరవై ముగ్గురు ఉద్యోగులకు, వేతనం ఇచ్చే అర్చకులు పది మందికి బయోమెట్రిక్ హాజరు అమలు చేశారు. ప్రతి ఉద్యోగి, అర్చకుడు ఎంత సమయానికి వస్తున్నారు? ఎప్పుడు వెళ్తున్నారు? అసలు వచ్చారా లేదా? అనే విషయం సరాసరి సహాయ కమిషనర్, ఇన్‌చార్జ్ ఈవో సెల్‌కు వెళ్తుంది. అలాగే దేవాదాయశాఖ ఉన్నతాధికారులకూ తెలుస్తుంది. బయోమెట్రిక్ హాజరు విధానం వల్ల ఉద్యోగి, లేదా వేతనం తీసుకునే వ్యక్తి తన ఉద్యోగ సమయాలను పాటిస్తున్నాడా లేదా, వస్తున్నాడా లేదా అన్న విషయం బయటపడు తోంది. ఈ విషయమే సూర్యనారాయణ స్వామి ఆలయంలోని అర్చకుల్లో గుబులు పట్టుకుంది. వారు బయోమె ట్రిక్ హాజరు వేయమంటూ తొలుత భీష్మించినా.. ఉన్నతాధికా రుల ఆదేశాలతో ఇప్పుడు తప్పడం లేదు. అయితే దీనిపై కొందరు అర్చకులు పెదవి విరుస్తుండడం గమనార్హం.

కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాల్సిందే..

శ్రీ సూర్యనారాయణ స్వామి వారి సన్నిధిలో పనిచేసే ప్రతి ఒక్క రూ కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాల్సిందే. ఇలా అమలుజేయకపోతే దేవస్థానం జీతాలు చెల్లించే ఉద్యోగులు, అర్చకులు ఎవరు ఎప్పుడు వస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఉన్నతా ధికారులు ఆదేశాల మేరకు బయోమెట్రిక్‌ని అమలుపర్చాం. అన్ని ప్రముఖ ఆలయాల్లో బయోమెట్రిక్ హాజరు అమలవుతోంది. కొందరు అర్చకులు సమయపాలన పాటించడం లేదని, విధుల్లో కూడా ఉండడం లేదని నా దృష్టికి వచ్చింది. విచారణ జరిపిస్తాను.



వి.శ్యామలాదేవి
సహాయ కమిషనర్, ఇన్‌చార్జ్ ఈవో

బయోమెట్రిక్ హాజరుపై విముఖత..

ఇదెక్కడి చోద్యం దేవుడా... బయోమెట్రిక్ హాజరు.. మాకు కూడా అవసరమా....! ఎక్కడా లేని విధంగా మాకెందుకు దీనిని ప్రవే శపెట్టారు మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొందరు అర్చకులు బాహాటంగానే వాపోతున్నారు. తాము ఆలయం తెరిచే సమయాని వచ్చి, మూసిన తరువాతనే కదా వెళ్తున్నాం. అటువంటప్పుడు అధికారులు మమ్మల్ని ఇక్కట్లకు గురి చేయడానికే బయోమెట్రిక్ అమలుపర్చారని చెబుతున్నారు. స్వామివారి సేవలో ఉండే మాకు పూజలు చేసే సమయంలో మధ్యలో వచ్చి బయోమెట్రిక్ వేయమంటే ఇది సమంజసమా? అని ఆలయ సిబ్బందినే ప్రశ్నించే సందర్భాలూ ఉన్నాయి. ఎక్కడా లేని విధంగా సూర్యదేవాలయంలో ఇలా ప్రవేశపెట్టడం ఎందుకని కొందరు అర్చకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సమయ పాలనలేని హాజరు..

బయోమెట్రిక్ హాజరు వేయమన్నారు కదా.. మా ఇష్టం వచ్చినప్పుడు వచ్చి హాజరు వేసి వెళ్తాం. మాకు అడ్డు చెప్పవద్దు అంటూ బయోమెట్రిక్ హాజరు తీసుకునే ఆపరేటర్‌కు అర్చకులు హుకుం జారీ చేశారు. హాజరుకు వచ్చే అర్చకుల్లో ఒక్కొక్కరిది ఒక్కో సమయం... మరి కొందరైతే బయట పనులు చూసుకుని తీరిగ్గా 11గంటలకు వచ్చి బయోమెట్రిక్ వేసి వెళ్తున్న సందర్భాలు ఉన్నాయి. అడిగేవారు లేక పోవడం, పర్యవేక్షణ లోపాలు ఉండడంతో వారు వేసిన సమయమే హాజరుగా తయారైంది. బయోమెట్రిక్ హాజరు తీసుకునే ఆపరేటర్ కూడా వారికి వత్తాసు పలకడంతో బయోమెట్రిక్ హాజరుకు ఒక సమయాపాలన అనేది లేకుండా పోయింది.



బయోమెట్రిక్ హాజరు వేస్తున్న అర్చకుడు (ఫైల్ ఫొటో)

పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించండి

కలెక్టర్ ధనుంజయరెడ్డి

కలెక్టరేట్ : జిల్లాలో పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా పరిశ్రమల అభివృద్ధి మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు చేసే దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా పరిశీలించి తక్షణమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ణీత కాలంలో అన్ని పత్రాలు సమర్పించే విధంగా సమయం ఇవ్వాలని చెప్పారు. పొందూరు మండలం రాపాక వద్ద గల రాజ్యలక్ష్మి పవన్ ఇన్‌ఫ్రా పరిశ్రమకు వజ్రపుకొత్తూరు మండలం మర్రిపాడు వద్ద రాజరాజేశ్వరీ జీడి పరిశ్రమకు పెట్టుబడి రాయితీగా రూ.33.51లక్షలు అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. అలాగే టెక్కలి మండలంలోని రఘునాథపురం రాజరాజేశ్వరీ మోడల్ రైస్‌మిల్లుకు, గార మండలం అంపోలు వద్ద గల త్రివర ఫిష్‌నెట్ పరిశ్రమకు, కోటబొమ్మాళి మండలం జర్జంగిలో లోకేశ్వర గ్రానైట్‌కు, మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామంలోని వెంకటసాయి జీడి పరిశ్రమకు జిల్లాలో వివిధ చోట్ల ఏర్పాటు చేయనున్న పలు పరిశ్రమలకు సంబంధించి వడ్డీ రాయితీ కింద రూ.19.09 లక్షలు అందించామన్నారు. అలాగే రూ.6.44లక్షలు విద్యుత్ రాయితీ మంజూరు చేశామని పరిశ్రమలశాఖ అధికారులు తెలిపారు. పొందూరు మండలం రాపాకకు చెందిన రాజ్యలక్ష్మి ఫవర్ ఇన్‌ఫ్రా పరిశ్రమకు సంబంధించి క్యాప్ డ్యూటీ కింద రూ.93.07వేలు మంజూరు చేశామన్నారు. అలాగే జిల్లాలో ఎనిమిది రైస్‌మిల్లులకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి వడ్డీ రాయితీ గాను రూ.9.85 లక్షలు, పది కంపెనీలకు సంబంధించి రూ.19.73లక్షలు విద్యుత్ రాయితీలను, ఒక కంపెనీకి సంబంధించి రూ.23.87లక్షలు, సెల్‌ట్యాక్స్ రిఇంబ్రాస్టుమెంట్ మంజూరు చేసేందుకు ఆమోదించామని తెలిపారు. అలాగే జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన దరఖాస్తుదారులను సింగిల్ విండో విధానం ద్వారా త్వరితగతిన మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమశాఖ జనరల్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, ఉపసంచాలకులు సీహెచ్ గణపతి, పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ పి.వెంకటేశ్వరరావు, కార్మికశాఖ ఉప కమిషనర్ టి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి

అక్రమాలపై నిఘానేత్రం

ఆంధ్రజ్యోతి కథనానికి కదిలిన ఐటీడీఏ యంత్రాంగం

ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

సీతంపేట రూరల్ : ఏజెన్సీలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అక్రమాలకు ఆనవాళ్లుగా మారుతున్నాయని ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురించిన 'అక్రమాలకు ఆశ్రమం' అనే కథనానికి ఐడీటీఏ యంత్రాంగం స్పందించింది. గిరిపుత్రులకు సరైన వసతి కల్పించాల్సిన అధికారులు అందినకాడికి దోచుకుంటున్నారనే విషయమై ఐటీడీఏ పీవో లోపేటి శివశంకర్ ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలకు నియమించిన దత్తత్ అధికారులను అప్రమత్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న లోపాలపై పూర్తిస్థాయి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ మేరకు దత్తత్ అధికారులు ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆకశ్మిక తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు అందుతున్న మెను, స్టాక్‌రూంలో ఉన్న నిత్యావసరాల సరుకుల వివరాలు, విద్యార్థుల హాజరుపట్టీ, రికార్డులను పరిశీలించారు. ఇందులో భాగంగా హడ్డుబంగి ఆశ్రమ పాఠశాలను కొత్తూరు తహసీల్దార్ సావిత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలలు ఇదే తరహాలో తనిఖీలు చేపట్టారు. దీనిపై పీవో నివేదికలు అందజేయనున్నారు.



హడ్డుబంగి ఆశ్రమ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ సావిత్రి

అంబేద్కర్ వర్సిటీలో ర్యాగింగ్ కలకలం

● ఇన్‌ఛార్జి వీసీకి విద్యార్థుల ఫిర్యాదు ● విచారణకు త్రిసభ్య కమిటీ

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ర్యాగింగ్ కలకలం చెలరేగింది. మంగళవారం రాత్రి వర్సిటీలోని వంశధార హాస్టల్‌లో ర్యాగింగ్ జరిగిందని, ఈ దృశ్యాలను చిత్రీకరించిన మొబైల్‌ను కొంతమంది విద్యార్థులు బుధవారం బలవంతంగా లాక్కొన్నారని లా విభాగానికి చెందిన విద్యార్థులు ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి లా కోర్సును అభ్యసిస్తున్న అశోక్‌నాయక్‌కు అనారోగ్యం తో బాధపడుతున్నాడు. అతని బ్యాచ్ విద్యార్థి రత్నకుమార్ పాలను తీసుకువెళ్తుండగా డ్యూటీలో సిబ్బంది అడ్డు చెప్పారు. ఈ విషయమై ఫుడ్ కమిటీ సభ్యులైన విద్యార్థులకు, రత్నకుమార్‌కు వాగ్వావాదం జరిగింది. రాత్రి 11 గంటల వరకు గందరగోళం పరిస్థితి నెలకొంది. ఆ తర్వాత కొంతమంది సీనియర్ విద్యార్థులు జూనియర్‌లను ర్యాగింగ్ చేస్తున్నట్టుగా యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ సభ్యుడైన రత్నకుమార్ కంటపడింది. ఈ దృశ్యాలను కొంతవరకు మొబైల్‌లో రికార్డు చేశారు. ఈ విషయం తెలుసుకున్న సీనియర్‌లు కొంతమంది రత్నకుమార్ వద్ద ఉన్న మొబైల్‌ను బుధవారం ఉదయం 7 గంటల సమయంలో లాక్కొన్నారని తొలుత చీఫ్‌వార్డెన్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్యకు కొంతమంది విద్యార్థులు ఫిర్యాదు చేశారు. బుధవారం వర్సిటీని సందర్శించిన ఇన్‌ఛార్జి వీసీకి లా విభాగానికి చెందిన విద్యార్థులు కలిసి ఫిర్యాదు చేశారు. హాస్టల్‌లో కొంతమంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వీసీకి వివరించారు. విద్యార్థుల ఫిర్యాదుపై ఇన్‌ఛార్జి వీసీ తీవ్రంగా స్పందించారు.



ఫిర్యాదు చేసిన విద్యార్థులు

త్రిసభ్య కమిటీ విచారణ..

యూనివర్సిటీ హాస్టల్‌లో జరిగిన వ్యవహారంపై ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు తీవ్రం స్పందించారు. వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చిరంజీవులు, చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, డిప్యూటీ వార్డెన్ డాక్టర్ జి.సంజీవయ్య కమిటీగా ఏర్పాటు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జి వీసీని ముకుమ్మడిగా కలిసిన విద్యార్థులు తమకు సరైన న్యాయం జరపాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు వీసీ క్లాస్..

ర్యాగింగ్ ప్పాల్పడితే సహించేది లేదని, వికృత చేష్టలకు పాల్పడడం ద్వారా జీవితాలు నాశనం చేసుకోవద్దని ఇన్‌ఛార్జి వీసీ విద్యార్థులకు హెచ్చరించారు. స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలే తప్ప, ఎట్టిపరిస్థితుల్లో కూడా తప్పుడు చర్యలకు పాల్పడవద్దన్నారు. వికృత చర్యలకు పాల్పడినట్టు రుజువైతే సహించేదిలేదని హెచ్చరించారు.

బస్సు దిగుతూ రిటైర్డ్ కానిస్టేబుల్ మృతి

రణస్థలం : పర్లాకిమిడి గ్రామానికి చెందిన రిటైర్డ్ కానిస్టేబుల్ సనాపతి దుర్యోధన్ (67) బుధవారం రణస్థలంలో బస్సుదిగుతో ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. విశాఖపట్నం నుంచి పర్లాకిమిడి వెళ్లేందుకు ఏసీ బస్సు ఎక్కాడు. అయితే రణస్థలం వచ్చే సరికి ఏసీ బస్సులో ఊపిరి పీల్చికోవడం కష్టంగా ఉందని దుర్యోధన్ చెప్పడంతో బస్సు డ్రైవర్ అప్రమత్తమై రణస్థలంలో జంక్షన్‌లో బస్సు ఆపి, దుర్యోధన్‌ను దించి, 108 సిబ్బందికి సమాచారం అందజేశారు. 108 సిబ్బంది వచ్చే సరికే దుర్యోధన్ మరణించాడు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌పై పర్లాకిమిడి తీసుకెళ్లారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కోర్టు సిఫారసుతో కేసు నమోదు

సారవకోట : పాతపట్నం కోర్టు సిఫారసు చేసిన మేరకు ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. మండలం బెజ్జి గ్రామానికి చెందిన వనజాక్షికి ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా కొత్తపేట గ్రామానికి చెందిన అమ్మినేని సాంబతో 2011 జూన్ నెలలో వివాహం జరిగింది. అదనపు కట్నం తేవాలని హింసిస్తున్నట్టు వనజాక్షి పాతపట్నం కోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు వారు సారవకోట పోలీసులకు ఈ కేసును రిఫర్ చేశారు. కోర్టు వారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ శ్రీనివాసరావు తెలిపారు.

మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

వీరఘట్టం: మండల కేంద్రానికి చెందిన బార్నాల రాము అనే వ్యక్తి తనను నమ్మించి మోసగించాడని స్థానిక బీసీ కాలనీకి చెందిన అంపావిల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ బి.రామారావు తెలిపారు. ఏడాది నుంచి తామిద్దరం ప్రేమించుకుంటున్నామని, పెళ్లి చేసుకుంటానని నమ్మించిన ఆయన ప్రస్తుతం నిరాకరిస్తున్నాడని ఆమె ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని చెప్పారు. ఈవిషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

కుటుంబీకులకు మృతదేహం అప్పగింత

పాతపట్నం: మండల పెద్ద లోగిడి గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన అగదాల పార్వతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా మృతదేహాన్ని స్థానిక సీహెచ్‌సీలో బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. అంతుకు ముందు గ్రామ ఎద్దల సమక్షంలో ఎస్‌ఐ ఎం.హరి కృష్ణ శవపంచనామా చేశారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులు అప్పగించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దువ్వారి ఉదయ్‌భాస్కర్‌తోపాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ కె.రామ్మూర్తి సారథ్యంలో పోస్టుమార్టం నిర్వహించారు.



శవ పంచానామా నిర్వహిస్తున్న దృశ్యం

కానిస్టేబుల్‌పై దాడి కేసు నిందితుల్లో ఒకరి మృతి

పలాస: కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రోణుకేశ్వరరావుపై హత్యాయత్నం కేసునకు సంబంధించి మొత్తం ముగ్గురి ప్రధాన నిందితుల్లో ఒకరు అస్సాంలోని చెరువులో పడి బుధవారం మృతి చెందినట్టు వారి ఇంటికి సమాచారం అందింది. నిందితులు కానిస్టేబుల్‌పై హత్యాయత్నం అనంతరం అస్సాం రాష్ట్రానికి పరారయ్యారు. ఈ నేపథ్యంలో నిందితుల్లో ఒకడు చెరువులో పడి మృతి చెందడంతో ఆయన శవాన్ని ప్రభుత్వాసుపత్రిలో ఉంచి కాశీబుగ్గలో నివాసం ఉంటున్న వారి ఇంటికి సమాచారం అందించారు. ఈ వ్యవహారంలో కాశీబుగ్గ సీఐ అశోక్‌కుమార్‌ను వివరణ కోరగా తమకు ఈ విషయంపై సమాచారం అందిందని, వారి కుటుంబీకులు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి ఓ నిర్ణయానికి రాగలమని తెలిపారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

● న్యాయవాదుల డిమాండు ● విధుల బహిష్కరణ

శ్రీకాకుళం లీగల్ : న్యాయవాదులకు, న్యాయమూర్తులకు తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తూ 2012 ముందు కేసులను అత్యంత వేగంగా పూర్తి చేయాలన్న దేశ సర్వోన్నత న్యాయస్థాన ఉత్తర్వులను తక్షణం వెనక్కి తీసుకోవాలని న్యాయవాదులు డిమాండు చేశారు. ఈ మేరకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు సత్యనారాయణ మాట్లాడుతూ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలన్న విషయం స్వాగతించదగ్గదేనన్నారు. అయితే పూర్తి చేయాలన్నా ఉద్దేశంతో రోజువారీ ఒత్తిడి పెంచుతోందని చెప్పారు. ఇది న్యాయమూర్తులపై కూడా ఒత్తిడి పెంచుతుందన్నారు. ఈ ర్యాలీ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడగల రాంబాబునాయుడు, కోశాధికారి తాలి లక్ష్మణరావు, త్రిపురాన వరప్రసాద్, మాజీ అధ్యక్షులు వాన కృష్ణచంద్, సీనియర్ న్యాయవాది తర్లాడ రాధాకృష్ణ ఎన్ని సూర్యారావు, గంగు కృష్ణారావు, సీనియర్ న్యాయవాదులు పీవీ రమణరావు, కృష్ణంరాజు, పాడి సీతంనాయుడు, జయరాం, ఆరంగి అప్పలరాజు, కూన అన్నంనాయుడు, షావుకారు వెంకటరమణ, అనిల్‌కుమార్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుట్కా బస్తాలు స్వాధీనం.. నిందితుల అరెస్టు

పలాస: జాతీయ రహదారిపై బుధవారం ఓ వ్యాన్‌పై దాడి చేసి రూ.1.50 లక్షలు విలువైన 18 బస్తాల గుట్కా ప్యాకెట్టును కాశీబుగ్గ పోలీసులు స్వాధీనం చేసుకుని తాడేపల్లిగూడేంకు చెందిన అత్తిలి దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు బరంపురం పెద్దబజారులో వీటిని కొనుగోలు చేశాడు. వీటిని తాడేపల్లిగూడేం తరలించేందకు ప్రయత్నిస్తుండగా కాశీబుగ్గ సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి నిందితుడుతో సహా గుట్కా ప్యాకెట్టు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వాసుదేవ్

గుణుపల్లి(వజ్రపుకొత్తూరు): అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని పలాస నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ దున్నవాసుదేవ్ డిమాండ్ చేశారు. బుధవారం గుణుపల్లి, మెట్టూరుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గుణుపల్లి పంచాయతీలో సుమారు రూ.ఐదు కోట్ల వరకూ నష్టపోయినట్లు గుర్తించామని, వెంటనే వీరిని ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులపై ఉదాసీనతగా వ్యవహరిస్తోందని, సామాన్య ప్రజానీకం ఆర్థికంగా నష్టపోయినా ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఎం.శాంతమూర్తి, తెప్పల వీరాస్వామి, మచ్చ కృష్ణారావు, మురళిత్యాడి పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవోలు

టంగుటూరి సేవలు ఆదర్శనీయం

తహశీల్దార్‌కార్యాలయం(వజ్రపుకొత్తూరు): ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు ఆదర్శనీయమని తహసీల్దార్ ఎస్.రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ అప్పలస్వామి, ఏఎస్ఐ భాస్కరరావు, వీఆర్‌వో ప్రసాద్‌పంతులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

పెదబాడం(వజ్రపుకొత్తూరు): సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని ఎంఈవో పి.కృష్ణప్రసాద్ తెలిపారు. పెదబాడం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై వెళ్లిన పోలాకి కిషోర్‌కు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.గిరిబాబు, టీడీపీమండల ప్రధానకార్యదర్శి కె.గిరి, పాఠశాల చైర్మన్ వి.స్వాతి, వైస్‌చైర్మన్ ఎస్‌పీ.యమున, తాతారావు, ఆనందరావు, భుజంగరావు, ఎస్‌పీ మోహన్, బల్ల చిట్టిబాబుపాల్గొన్నారు.

బదిలీ పశువైద్యాధికారికి సన్మానం

గోవిందపురం(పూండి):గోవిందపురం పశువైద్యాధికారిగా పనిచేసి బదిలీపై నందిగాం పశువైద్యాధికారిగా వెళ్లిన జి.మన్మథరావుకు గోవిందపురంలో బుధవారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ విప్ కర్ని రమణ, గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పశువైద్యాధికారులు పోతనపల్లి చంద్రశేఖర్, మెట్టపాపారావు, బి.శిరీష పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

హరిపురం/మందస:మందస మండలంలోని హరిపురం, మందస, మదనాపురంల్లో గ్లోఆధ్వర్యంలో టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు ఆధ్వర్యంలో సుమారు 1200 విగ్రహాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి జీకేనాయుడు, నాయకులు దేవరశెట్టి మార్కండేయులు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, ప్రకాష్‌చంద్ర పాణిగ్రహి, బమ్మిడి కర్రయ్య, మామిడి తాతారావు, లబ్బ రుద్రయ్య, బావన దుర్యోధన, జుత్తు చిరంజీవులు, సార దూర్వాసులు, పాపారావు, మండల లచ్చయ్య, పుల్లా వాసు, సాలిన మాధవరావు, జుత్తు అమ్మినాయుడు, బొంగుదామోదరం, సుధాకర్ పాల్గొన్నారు.

హరిపురం:మందస మండలంలోని కొర్రాయిగేటు జార్జిమెమోరియల్ హైస్కూల్ హెచ్‌ఎం బీవీ అప్పలరాజు విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కళారెడ్డి, శాంతి, స్వాతి, ఢిల్లేశ్వరి, కల్పన పాల్గొన్నారు.

పూండి: మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని వజ్రపుకొత్తూరు టీడీపీ మండలాధ్యక్షుడు గోవిందుపాపారావు, మండలపరిషత్ విప్ కర్ని రమణ తెలిపారు.పూండిలో గ్లో సంస్థ సౌజన్యంతో 250 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోవిందపురం పీహెచ్‌సీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గర్తం దానేసు పాల్గొన్నారు.



పూండిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

టెక్కలి ఆర్డీవో వెంకటేశ్వరరావు

హరిపురం:ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మందస మండలంలోని సింక్లాపుట్టుగ సముద్రతీరంలో భూముల ఆక్రమణలపై బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి భూముల వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో సర్వే చేయించి ప్రభుత్వ భూములను కాపాడాలని తహసీల్దార్ శ్యామసుందరరావును ఆదేశించారు. రొయ్యల చెరువుల కోసం తీర ప్రాంతంలోని తీరానికి 500 మీటర్ల వరకు ప్రభుత్వ, అటవీ శాఖకు చెందిన భూములు పూర్తిస్థాయిలో సర్వేచేయించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కబ్జాచేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయ న తోపాటు ఆర్ఐ డి.అమర్‌నాథ్, పోలీసులు పాల్గొన్నారు.



శింక్లాపుట్టుగ వద్ద ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారులు

ఆర్టీఐ ప్రజల చేతిలో ఆయుధం

కుంటికోట(హరిపురం):సమాచార హక్కుచట్టం (ఆర్టీఐ) ప్రజల చేతిలో ఆయుధంలా మారిందని, దీంతోనే శాంతియుతంగా అవినీతిపై పోరాటం చేస్తున్నారని ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మందస మండలంలోని కుంటికోట వైటీసీలో వివిధ శాఖల జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లకు ఏర్పాటుచేసిన శిక్షణ బుధవారం ఆయన ఆర్టీఐ చట్టంపై వివరించారు.విశ్రాంత తాహసీల్దార్ డి.రవీంద్రనాద్ సమాచారహక్కు చట్టంద్వారా వెలికితీసిన పలు విజయవంతమైన కథనాలు వివరించారు. ఐతం కళాశాల ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి చట్టంలో క్లాజ్‌లు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా హెచ్ ఆర్‌డీ మేనేజర్ మోహనరావు, వైటీసీ మేనేజర్ రామినాయుడు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించండి

●మండలపరిషత్ సమావేశంలో పలు అంశాలపై వాడివేడిచర్చ

మండల పరిషత్ కార్యాలయం(మందస): వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని, ఏదో నెపంతో కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని పితాతొళి సర్పంచ్, బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు బి.కర్రయ్య ఎమ్మెల్యే గౌతు శివాజీ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం మందస ఎంపీపీ దాసరి జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండలపరిషత్ సమావేశంలో పలు అంశాలపై వాడివేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికారుల ఆదేశాల మేరకు పితాతొళి, మకరజోలలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించినా ఇంతవరకూ వాటికి బిల్లులు చెల్లించలేదని, వెలుగు సిబ్బంది మరుగుదొడ్ల నిర్మాణాలు సైతం పరిశీలించలేదని ఎమ్మెల్యే కు వివరించారు. పట్టాదారుపాసుపుస్తకాలకు ఆధార్ అనుసంధానం చేయించాలని కోరారు. ఓటర్ల జాబితాలో మృతిచెందిన వారి పేర్లు తొలగించడం లేదని సర్పంచ్ బాడ జగన్నాయకులు సభ దృష్టికి తీసుకొచ్చా రు. రైతులు యూనిట్‌గా ఏర్పడి కూరగాయలతోపాటు రుణాలు పొందడానికి దరఖాస్తు చేసుకుంటే రుణాలు మంజూరవుతాయని ఉద్యానవనశాఖాధికారి వి.ఉమాభరణి తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి 548, 2017-18 సంవత్సరానికి 570 ఇళ్లు మంజూరయ్యాయని హౌసింగ్ ఏఈ రఘురామ్ తెలిపారు. గతంలో నిర్మించిన ఇళ్ల బిల్లులు చెల్లించాలని కుంటికోటసర్పంచ్ డి.లింగరాజు కోరారు.

195 సీసీ రోడ్లకు ప్రతిపాదనలు

మండలానికి 77లక్షలతో 17 రోడ్లు మంజూరయ్యాయని, ఎమ్మెల్యే శివాజీ కృషితో రూ.200 కోట్లతో 195 సీసీ రోడ్లు మంజూరుకు ప్రతిపాదన చేసినట్లు ఏఈ రమణమూర్తి తెలిపారు. మండలంలో 38 పంచాయతీల్లో తడి,పొడి చెత్తతో సంపద తయారు చేసే కేంద్రాలు మంజూరయ్యాయని ఎంపీడీవో పి.చంద్రకుమారి చెప్పారు. మందస, హరిపురం, బీఎస్‌పురం, లొహరిబంద, అంబుగాంలో శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు సభ దృష్టికి ఎంపీడీవో తీసుకొచ్చారు. వెలుగు ఏపీఎం ఎ.లలిత మాట్లాడుతూ ప్రతిపంచాయతీలోనూ 22 కిలోమీటర్ల పొడవున జీడి,మామిడి పెంపకానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ పి.శ్యామసుందరరావు, జడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారి, ప్రత్యేక ఆహ్వానితుడు డి.తాతారావు, ఎంఈవో సీహెచ్.శ్రీనివాసరావు, ఈవోఆర్‌డీ బి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.



మందస మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివాజీ

సమాచారం

నేటి నుంచి సత్యసాయి బృందావన్‌లో 92రోజుల దీక్షలు

మందస: స్థానిక సత్యసాయి బృందావన్‌లో గురువారం నుంచి నవంబర్ 23వతేదీ వరకూ 92 రోజులపాటు దీక్షలు నిర్వహించనున్నట్లు సత్యసాయి బృందావన్ సభ్యులు వూన ఈశ్వరరావు, సుంకర శంకరరావు, బి.బైరాగి ఒక ప్రకటనలో తెలిపారు. సత్యసాయిబాబా 92వ జయంత్యుత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

మందుబాబుల హల్‌చల్

● అసౌకర్యానికి గురవుతున్న విద్యార్థులు ●ఇదీ అక్కుపల్లి ప్రాథమిక పాఠశాలలో దుస్థితి

అక్కుపల్లి(వజ్రపుకొత్తూరు): అక్కుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మందుబాబుల వీరంగం రోజురోజుకూ శృతిమించుతోంది. పాఠశాల సమీపంలోఉన్న మద్యం దుకాణం నుంచి బాటిళ్లు కొనుగోలు చేసి రాత్రి వేళల్లో ఆవరణలో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే సమయానికి వరండాలో గాజుపెంకులు పడి ఉండడంతో వాటిని బయటకు విద్యార్థులు పారవేస్తున్నారు. రాత్రివేళల్లో ఈ వ్యవహారం జరుగుతుండడంతో మందుబాబులను గుర్తించలేకపోతున్నామని స్థానికులు చెబుతున్నారు. పాఠశాల ఆవరణలో మద్యం సేవించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాఠశాలకు పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణం లేకపోవడం వల్ల మందుబాబులు ప్రవేశిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో పాటు పాఠశాలకు సమీపంలో మద్యం దుకాణం ఉండడం కూడా శాపంగా మారుతుందని చెబుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా...

అక్కుపల్లి పాఠశాలకు అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణం విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంఈవో పి.కృష్ణప్రసాద్ తెలిపారు. నిధు లు మంజూరైన వెంటనే ప్రహరీ నిర్మిస్తామని చెప్పారు.



పాఠశాల వరండాలో గాజు పెంకులు ఏరుతున్న విద్యార్థులు

పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మించాలి



పాఠశాలలో పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మించాలి. ప్రహరీ అసంపూర్తిగా ఉండడంతో మందుబాబులు రాత్రివేళల్లో ప్రవేశించి శృతిమించుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలి.

-బర్రి పురుషోత్తం, శ్రీరామసేవా సంఘం, అధ్యక్షుడు, అక్కుపల్లి

టంగుటూరి నిస్వార్థపరుడు

రాజమ్మకాలనీ(పలాస): టంగుటూరి ప్రకాశం పంతులు నిస్వార్థపరుడని మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రకాశంజయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, మోహనరావు, బల్ల శ్రీను, పృధ్వీతో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ కోత పూర్ణచంద్రరావు



విధులు బహిష్కరించి నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదుల ధర్నా

ఉదయపురం(పలాస):స్థానిక మున్సిఫ్‌మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు 2012 సంవత్సరానికి ముందు ఉన్న కేసులు సత్వరంగా పరిష్కరించి మూసివేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను నిరసిస్తు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బీకేఆర్ పట్నాయక్, బి.ఆనందరావు, కె.దేవరాజు మాట్లాడుతూ కేసులు పరిష్కారంకోసం తీసుకున్న నిర్ణయం మంచిదైనా రోజుతరువాత రోజుకు వాయిదా వేసి పరిష్కరించడం వల్ల పనిఒత్తిడి పెరడగడంతోపాటు కక్షిదారులకు పూర్తి న్యాయం జరగదని తెలిపారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పునరాలోచించాలన్నారు.ఈనిర్ణయానికి నిరసనగా తాము రెండురోజులపాటు కోర్టును బహిష్కరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పిండి వెంకటరావు, ఎల్.వెంకటరావు, రమణపట్నాయక్, హేమసుందర్ పాల్గొన్నారు.

ఎలుగు దాడిలో ఒకరికి గాయాలు

లోహరిబంద(హరిపురం):మందస మండలంలోని లోహరిబందలో బుధవారం ఉదయం ఎలుగుదాడి చేసిన ఘటనలో బడ్డి అప్పలస్వామి(52) గాయపడ్డాడు. ఉదయం జీడితోటలో పనిచేసేందుకు వెళ్తుండగా.. ఎలుగు దాడిచేసింది.అదేదారిలో వస్తున్న గ్రామస్థులు ఎలుగును తరిమివేసి గాయపడిన అప్పలస్వామిని చికిత్సకోసం హరిపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. వైద్యుడు కృష్ణారావు చికిత్సచేశారు.అప్పలస్వామిని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పుల్లావాసు, వైద్య సిబ్బంది సేవలందిచారు. మెరుగైన వైద్యంకోసం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆర్ఐ అమర్‌నాధ్ బాధితుడ్ని పరామర్శించి నివేదికను ఉన్నతాధికారులకు స్పందించారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే

పలాస:కాశీబుగ్గ నారాయణదొర కళాశాలలో ఇంటర్ విద్యార్థులు ఫ్రెషర్స్‌డే బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ హనుమంతు వెంకటరావు మాట్లాడుతూ కష్టపడి చదవే కంటే ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా ప్రణాళికబద్ధంగా విద్య ను అభ్యసించాలన్నారు.విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను నేర్చుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆక ట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. షణ్ముఖరావు, తులసీరావు, హరికృష్ణ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయండి

పోస్టల్ ఉద్యోగుల సంఘం డిమాండ్

పలాస:పోస్టల్‌శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పోస్టల్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కాశీబుగ్గ పోస్టాఫీసు వద్ద ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు నౌపడా నందికేశ్వరరావు మాట్లాడుతూ కమలేష్‌చంద్ర కమిటీ నివేదికలో సానుకూల సిఫారసులు వెంటనే అమలు చేస్తూ జీడీఎస్‌లను సివిల్ సర్వెంట్లుగా గుర్తించాలని డిమాండ్ చేశా రు. మెంబర్‌షిప్ వెరిఫికేషన్ సత్వరమే జరిపి రెగ్యులర్ ఉద్యోగుల వెరిఫికేషన్ ఫలితాలను వెంటనే ప్రకటించాలని కోరారు. టెక్నాలజీ పేరుతో జరుగుతున్న వేధింపును వెంటనే ఆపాలని, కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కేంద్రప్రభుత్వ పెన్షనర్లకు సీజీహెచ్‌ఎస్ సదుపాయం కల్పించాలని,వారానికి ఐదురోజులు పనిదినాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్.సోమేశ్వరరావు, బి.విశ్వేశ్వరరావు,ఎస్.నర్సింహమూర్తితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ పోస్టాఫీసు వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులు

పర్యావరణాన్ని పరిరక్షించండి

- **మట్టిగణపతులను వినియోగించండి**
- **ఎమ్మెల్యే గౌతు శివాజీ**

చిన్నబడాం(పలాస):మట్టి విగ్రహాలు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ పిలుపునిచ్చారు. స్థానిక చిన్నబడాం పెట్రోల్ బంక్ వద్ద బుధవారం గ్లో సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగులు వేసిన బొమ్మలు చెరువులో కలపడం వల్ల కలుషితం కావడంతో పాటు పర్యావరణానికి కూడా విఘాతం కలుగుతుందన్నారు. తొలుత పెట్రోల్ బంక్ వద్ద నైట్రోజన్ ఫిల్లింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. కాగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరిష కాశీబుగ్గ బస్టాండులో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీచేశారు.కార్యక్రమంలో కాశీబుగ్గ డీఎస్పీ సీహెచ్.వివేకానంద, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావు యాదవ్, కార్యదర్శి బడ్డ నాగరాజు, సీహెచ్‌సీ చైర్మన్‌కృష్ణారావు, వైస్ చైర్మన్ గురిటి సూర్యనారాయణ, దుర్గాప్రసాద్ పాత్రో, కొవ్వూరు సురేష్‌కుమార్,నిమ్మాన బైరాగి, చంద్రశేఖర్‌త్యాడి పాల్గొన్నారు.



మట్టి వినాయకుడి విగ్రహాన్ని అందజేస్తున్న శివాజీ



మట్టి విగ్రహాలే వినియోగించండి

పలాస:మట్టివిగ్రహాలు వినియోగించి పర్యా వరణాన్ని పరిరక్షించాలని కాశీబుగ్గ మేథ గ్రామర్ స్కూల్ విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు.కిలోమీటరు పొడవునా ర్యాలీ నిర్వహించి మట్టి వినాయకుడి విగ్రహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పలాసలో మట్టి విగ్రహాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రైతుల సమస్యలపై పోరాటం

వైసీపీ సమన్వయకర్త అప్పలరాజు

పుచ్చపాడు(హరిపురం):రైతులసమస్యలపై తమ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని పలాస నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. మందస మండలంలోని పితాతోళి పంచాయతీ పరిధిలో గల పుచ్చపాడుతోపాటు సొండిపూడి, కొత్తపల్లిల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గతఏడాది కరవు మండలంగా మందసను ప్రకటించినా.. ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాలో మండలానికి చోటు కల్పించలేదని, రైతులకు టీడీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. ఈ విషయమై మండల రైతుల తరపున సోమవారం మందసలో జరిగే ధర్నాలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మెట్ట కుమారస్వామి, బాడ జగన్నాయకులు,గోపాలకృష్ణ, భవానీ దాస్, రట్టి లింగన్న, దాసరి షన్ముఖరావు, జానకిరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

సీహెచ్‌సీలో పనులు పూర్తి చేయండి

- **ఆధునికీకరణకు రూ.43 లక్షల మంజూరు**
- **టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష**

పలాస:పలాస ప్రభుత్వాసుపత్రిని(సీహెచ్‌సీ) ఆధునీకరించేందుకు ప్రభుత్వం రూ.43 లక్షలు మంజూరు చేయడంతో, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష వైద్యఆరోగ్యశాఖ ఈఈ కె.రాంబాబును ఆదేశించారు. ఈ మేరకు బుధవారం పలాస ప్రభుత్వాసుపత్రిని ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. సీహెచ్‌సీని జిల్లా ఆసుపత్రికి ధీటుగా తయారు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని శిరీష తెలిపారు. ఈ నిధులతోపాటు అదనంగా రూ.70 లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని, రూ.43లక్షలతో అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే కొత్త నిధులు విడుదల అవుతాయని చెప్పారు. ఈ నిధులతో ఆసుపత్రి ప్రాంగణం సుందరీకరణ, శుద్ధజలం, శవాగారం ఆధునీకరణ, ఆసుపత్రిలో రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. పలాసతో పాటు సోంపేట సీహెచ్‌సీకి కూడా రూ.70 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ గాలి కృష్ణారావు, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, డీఈఈ బీఎన్.ప్రసాద్, కాంట్రాక్టర్ కె.మోహనరావు, కోఆప్షన్ సభ్యుడు అంబటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ఆసుపత్రిలో పరిశీలిస్తున్న గౌతు శిరీష

మృతుని కుటుంబానికి పరామర్శ

పల్లిసారథి(వజ్రపుకొత్తూరు): పల్లిసారథిలో ఇటీవల మృతి చెందిన రెయ్యిప్రవీణ్ కుటుంబానికి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు యు.నీలవేణి, ఎంపీటీసీ సభ్యుడు బత్తిన మోహనరావు, టీడీపీ నాయకులు కె.గోపి, తామాడ విశ్వనాథం, పోతనపల్లి షణ్ముఖరావు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోండి

డోకులపాడు(వజ్రపుకొత్తూరు): డోకులపాడు నుంచి సముద్రతీరం వరకూ తారురోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అంబటి లక్ష్మణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గండుపల్లి ఉష ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీషకు పలాస టీడీపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లే సమయంలో రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండు నెలల్లో రోడ్డు సమస్య పరిష్కరిస్తానని శిరిష వారికి హామీఇచ్చారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఆనందో బ్రహ్మ

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-నేనే రాజునేనే మంత్రి

అన్నపూర్ణ-లై

మందస

మహేంద్ర-జయజనాకినాయక

ఒడిశా

విద్యుత్ సరఫరా అంతరాయంపై ధర్నా

పర్లాకిమిడి: పట్టణంలో నెలరోజులుగా తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండడంతో జిల్లా విద్యుత్ కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తలు న్యాయవాది పీకే ప్రదాన్ పర్యవేక్షణలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదాన్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.



ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు

పర్లాకిమిడి కవులకు పుట్టినిల్లు

పర్లాకిమిడి: పర్లాకిమిడి కవులకు పుట్టినిల్లని, ఎంతో మంది కవులు విశిష్టతను చాటారని జగదీష్‌మహాపాత్రో అన్నారు. పర్లాకిమిడిలో కవితా దినోత్సవం పురస్కరించుకొని భక్తి సంగీత కార్యాలయంలో కవిసమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో పుష్పాంజలి, విచిత్రనందబెహరా, బాబాచరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోఆప్టెక్స్‌లో రాయితీపై దుస్తుల విక్రయం

పర్లాకిమిడి: తమిళనాడు కోఆప్టెక్స్ వినాయకచవితి, గురుపూజదినోత్సవం పురస్కరించుకొని 30 శాతం రాయితీపై దుస్తులు విక్రయించే పథకాన్ని ఎస్‌డీపీవో ఉత్కళరంజన్‌దాస్ బుధవారం ప్రారంభించారు. కోఆప్టెక్స్ దుస్తులు స్థానిక సూర్యహాల్‌మార్క్ యాజమాన్య ప్రతినిధి సి.రామకృష్ణ మొదటి కొనుగోలుచేసి ప్రారంభించారు. ఈ అమ్మకాలు సెప్టెంబర్ 14వ తేదీ వరకూ కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీరాజు, పి.రామకష్ణ, స్థానిక కోఆప్టెక్స్ మేనేజర్ శ్రీకాంత్, ఎం.కృష్ణారావు, డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విక్రయాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌డీపీవో

లక్ష్యసాధనకు కృషి చేయండి

పర్లాకిమిడి ఎమ్మెల్యే సూర్యారావు

నెహ్రూనగర్(పలాస): లక్ష్యసాధనకు కృషి చేయాలని పర్లాకిమిడి నియోజకవర్గ ఎమ్మెల్యే కె.సూర్యారావు పిలుపునిచ్చారు. బుధవారం పలాసలోని టీకేఆర్ కళ్యాణమండపంలో శ్రీమేధా కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సూర్యారావు మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు. రాజకీయాల్లోకి రావాలంటే నిస్వార్థం అవసరమన్నారు. సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బమ్మిడి చంద్రశేఖరరావు, కరస్పాండెంట్ చాపర వేణుగోపాల్, మేధా స్కూల్ డైరక్టర్ ఐ.సోమేశ్వరరావు, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ దుర్గాప్రసాద్‌పాత్రో, టెక్కలిపట్నం సాయికాన్వెంట్ స్కూల్‌కరస్పాండెంట్ ఉన్నారు.



మాట్లాడుతున్న పర్లాకిమిడి ఎమ్మెల్యే సూర్యారావు



ఆర్టీవోకు వినతిపత్రం అందజేస్తున్న అధ్యక్షుడు కృష్ణ, కార్మికులు

మోటారు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

పర్లాకిమిడి: తమ సమస్యలు పరిష్కరించాలని మోటారు కార్మికుల సంఘ అధ్యక్షుడు పి.కృష్ణ నేతృత్వంలో పలువురు కార్మికులు కార్మికశాఖాకార్యాలయం ఆర్టీవో బీకే మహాపాత్రోను బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధవృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులకు పలుసౌకర్యాలు కల్పిస్తోందని, పనిముట్లుకూడా అందజేస్తోందని, అదేమాదిరిగా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

582 మంది వైద్యుల నియామకం

పర్లాకిమిడి: రాష్ట్రంలో 582 మంది వైద్యులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ కొత్తగా నియమితులైన వైద్యులకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందజేసి రోగుల మన్ననలు పొందాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి ఆరోగ్యసేవలను మెరుగుపరిచేందుకు కొత్తగా నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో 169 హోమియో, 50 ఆయుర్వేద వైద్యులను నియమించనున్నట్లు చెప్పారు.

తపాలా సిబ్బంది ధర్నా

పర్లాకిమిడి: తమ సమస్యలు పరిష్కరించాలని బుధవారం గ్రామీణ తపాలా సిబ్బంది పర్లాకిమిడిలో ధర్నా నిర్వహించారు. తమను ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు పలు సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా ఇక్కడి తపాలా సిబ్బంది నిరసన తెలిపారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో చేరండి

ఎస్పీ త్రివిక్రమవర్మ పిలుపు

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి: కమ్యూనిటీ పోలీసింగ్‌లో యువత చేరాలని ఎస్పీ త్రివిక్రమవర్మ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకాకుళంనగరంలో గ్రాండ్ హోటల్‌లో పలు కళాశాలల విద్యార్థులతో ఎస్పీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను తొలుత అనంతపురం జిల్లాలో ప్రవేశపెట్టారని, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు అన్ని జిల్లాలకు కమ్యూనిటీ పోలీసింగ్ విస్తరించిందని తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ, పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులు

ప్రత్యేక డ్రస్‌కోడ్...గుర్తింపుకార్డు

కమ్యూనిటీ పోలీసింగ్‌లో చేరిన వారికి ప్రత్యేకంగా డ్రస్‌కోడ్, గుర్తింపుకార్డును ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. దీంతోపాటు సీసీ కెమెరాల్లో పుటేజీ పరిశీలించడం, రిషెప్షన్, నైట్‌బీట్లు, పెట్రోలింగ్ విధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రస్తుతం పలాస కాశీబుగ్గ, ఇచ్ఛాపురంల్లో చురుగ్గా కమ్యూనిటీ పోలీసింగ్ నడుస్తోందని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి యువతపనిచేస్తే ప్రమాదరహిత జిల్లాగా మార్చవచ్చని తెలిపారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై

ప్రతి విద్యార్థి తమ ఇంటిపక్కన ఉన్న 20 మంది సీనియర్ సిటిజన్ల ఫోన్‌నంబర్లను సేకరించాలని ఎస్పీ సూచించారు. వారివారి చిన్నసమస్యలను ఏవిధంగా పరిష్కరించాలో ఆలోచించాలని తెలిపారు. ఇటీవలే ఇంటి భద్రత విషయంలో పోలీసులు ప్రవేశపెట్టిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ గురించి ప్రతి ఒక్కరు ప్రచారం చేయాలని కోరారు. సీపీవో విభాగంలో ప్రత్యేకంగా నలుగురి సిబ్బందిని నియమించామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు భార్గవరావునాయుడు, పెంటారావు, శివానీ కళాశాల డైరక్టర్ దుప్పల వెంకటరావు, గాయిత్రి సంస్థల హెచ్‌వోడీ మహేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రఘువీర్‌విష్ణు, తిరుపతిరావు, పాల్గొన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో చేరాలంటే...

శ్రీకాకుళంనగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఐ లక్ష్మణరావుకు , హైవేపై ట్రాఫిక్‌ను పరిశీలనకు ఏఎస్ఐ ప్రసాదరావు, పెట్రోలింగ్ క్రైం పర్యవేక్షణకు ఏఎస్ఐ వెంకటరావు, ఇన్‌డోర్ రిషెప్షన్ డ్యూటీలకు జగదాంబలను ఎస్పీ నియమించారు. ఆసక్తిగల అభ్యర్థులు కమ్యూనిటీ పోలీసింగ్‌లో చేరేందుకు వీరిని సంప్రదించవచ్చని ఎస్పీ స్పష్టంచేశారు.

రిటైర్డ్ ఏఎస్ఐకి గాయాలు

మెళియాపుట్టి: మెళియాపుట్టి నుంచి టెక్కలి వైపు ద్విచక్ర వాహనంపై బుధవారం వస్తుండగా మర్రిపాడు(సి) వద్ద గుంతలో దిగడంతో అదుపుతప్పి బోల్తాపడడం వల్ల టెక్కలికి చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ సుధాకర్‌కు, ఆయన భార్య పద్మకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనం రాకపోవడంతో ప్రైవేట్ వాహనం సహాయంతో టెక్కలి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

ఐటీడీఏ పీవోకు సీనియర్ టైంస్కేల్

శ్రీకాకుళం సిటీ: సీతంపేట ఐటీడీఏ పీవో లోతేటి శివశంకర్‌కు ప్రభుత్వం సీనియర్ టైంస్కేల్ వర్తింపజేసింది. 2013 ఐఏఎస్ క్యాడర్‌కు చెందిన ఆయనకు సర్వీస్, సీనియార్టీ ప్రాతిపదికన ఈ స్కేల్‌ను వర్తింపజేస్తూ బుధవారం జీవో 1859 ద్వారా జీఏడీ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో శివశంకర్‌కు వేతనం, భత్యాలు పెరగనున్నాయి. పెరిగిన ఆర్థిక ప్రయోజనాలు ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి వర్తించనున్నాయి.

రిజిస్ట్రేషన్లకు అంతరాయం లేకుండా చర్యలు

జిల్లా రిజిస్ట్రార్ జానికీదేవి

పొందూరు: భూముల రిజిస్ట్రేషన్లకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రిజిస్ట్రార్ జీహెచ్ జానికీదేవి తెలిపారు. బుధవారం పొందూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక సమస్యల వల్ల రిజిస్ట్రేషన్లకు తీవ్ర అంతరాయం కలిగిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో పెద్దనోట్ల రద్దుతో అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశించినట్లు తెలిపారు. ఆమెతో పాటు సబ్‌రిజిస్ట్రార్ ఎస్.రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

● మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలు..

ఉపకార వేతనాలకు దరఖాస్తుల చేసుకోండి

కలెక్టరేట్: మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలు 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రధానమంత్రి ఉపకారవేతనం పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమాధికారి జి.సత్యానందం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ, బీటెక్, ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎడ్, బీబీఏ, బీసీఏ, బీఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర వృత్తి విద్యాకోర్సులకు సంబంధించి ప్రథమ సంవత్సర విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఉపకార వేతనం దర ఖాస్తు చేసుకున్నవారు కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలని తెలిపారు. నెలకు రూ.రెండువేలు చెప్పున విద్యార్థినులకు రూ.2,250 చెప్పున ఉపకారవేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కేఎస్‌బీ.జీవోవీ.ఇన్ ద్వారా పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులు నవంబరు 15లోగా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

కిడ్నీవ్యాధి మూలాలపై అధ్యయనం

● 30 రకాల కారణాలు ● వ్యాధిని మూడు దశలుగా విభజన
● ప్రముఖ హోమియో వైద్యుడు రమేష్ ● ఉద్దానం ప్రజలను భయపెడుతున్నారు: మాజీ ఎమ్మెల్యే లల్లూ ● నవనీత హోమియో వైద్యశాల, 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న లల్లూ



రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ రమేష్



రోగుల నుంచి వివరాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

కవిటి/కవిటిరూరల్ : ఉద్దాన ప్రాంతాన్ని కబళిస్తున్న కిడ్నీ వ్యాధి మూలాలపై అధ్యయనం చేస్తున్నట్టు వైజాగ్‌కు చెందిన ప్రముఖ హోమియో వైద్యుడు కొంగర రమేష్ తెలిపారు. బుధవారం బి.గొనపపుట్టుగలో నవనీత హోమియో వైద్యశాల, 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' సంయుక్తంగా ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించాయి. మాజీ ఎమ్మెల్యే నరష్‌కుమార్ అగర్వాలా (లల్లూ) ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోమియో వైద్యుడు రమేష్ మాట్లాడుతూ, ఉద్దానం ప్రజల అలవాట్లు, లక్షణాలు, తీసుకునే ఆహారం, నీరు వంటి వాటిపై అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు. కిడ్నీ వ్యాధికి 30 రకాలు కారణాలు ఉన్నట్టు పేర్కొన్నారు. రోగులకు యూరిన్ పరీక్షలు చేసి ఫలితాల ఆధారంగా నిర్ధారణ చేస్తామని తెలిపారు. ఇకోలి బాక్టీరియాపై పరీక్షలు జరిపిస్తామన్నారు. సాధారణ జ్వరం, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలకు అధిక మోతాదుల్లో మందులు వాడటం వంటి అంశాలన్నీ పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మూడు దశలుగా విభజన...

కిడ్నీవ్యాధిని మూడు దశలుగా విభజించి మందులు అందజేస్తామని హోమియో వైద్యుడు రమేష్ తెలిపారు. మొదటి దశలో ఉన్న రోగులకు పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ఉద్దాన ప్రాంతంలో అధికంగా ఉపయోగిస్తున్న కిళ్లీ సున్నంను సైతం పరీక్షిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 25 మంది రోగులను పరీక్షించారు. క్వాంటమ్ రిజోనెన్స్ మెగ్నటిక్ ఎనలైజర్‌తో శరీరంలో ఉన్న ఆర్గాన్స్ పనితీరు పరిశీలించారు.

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ప్రయత్నం అభినందనీయం

కిడ్నీ వ్యాధి మూలాలు కనుగొనేందుకు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి', ప్రముఖ హోమియో వైద్యుడు కె.రమేష్ నేతృత్వంలో వైద్య బృందం చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే లల్లూ అన్నారు. ఉద్దానంలో కిడ్నీ రోగులు అధికంగా ఉండడంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఇటీవల సర్వే పేరిట పలు బృందాలు పర్యటించి ఉద్దాన ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయన్నారు. కొబ్బరి, పనస, మునగ పంటలతో పాటు ఊట చేప, సముద్రపు చేపలతో కిడ్నీ వ్యాధి వ్యాపిస్తుందని ప్రకటన చేయడంతో ఏమి తిని జీవించాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని లల్లూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైజాగ్ బృంద సభ్యులు డా.కె. ప్రతిభ, ఎ.పద్మాకర్, సూర్యనారాయణ, సర్పంచ్ బి.ప్రకాష్, పి.నీలాచలం, పి.దేవ్, పి.కృష్ణారావు, శ్రీనివాస్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మందులకు డబ్బులు లేవు



నాకు ఏడాది క్రితం కిడ్నీవ్యాధి సోకింది. అప్పటి నుంచి మందులు వాడుతున్నాను. పేద కుటుంబం కావడంతో మందులు కొనుక్కొనేందుకు డబ్బులు ఉండడం లేదు. అప్పుచేసి మందులు తీసుకుంటున్నాను. ప్రస్తుతం సోంపేటలో వారానికి రెండుసార్లు డయాలసిస్ చేసుకుంటున్నాను. హోమియో మందుతో కాస్త ఉపశమనం పొందితే అంతకన్న ఆనందం మరొకటి ఉండదు.

-తోట లోలమ్మ, తుంగానపుట్టుగ.

డయాలసిస్ చేయించుకోలేకపోతున్నా



ఆర్థిక స్థోమత చాలక వైద్యులు సూచించినా డయాలసిస్ చేయించుకోలేకపోతున్నా. రెండు సంవత్సరాల క్రితం వ్యాధి సోకింది. మందులకు అధికంగా ఖర్చు అవుతుంది. ముందు వైజాగ్‌లో మందులు వాడేవాడిని. ప్రస్తుతం కంచిలిలో వైద్యుడి వద్ద మందులు వాడుతున్నా. హోమియో వైద్యం ద్వారా వ్యాధి నయమైతే ఆనందమే.

-బెవర దుదిష్టి, బెవరపుట్టుగ.

వ్యాధి కారణాలు తెలుసుకోవాలి



ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధి మూలాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. రకరకాల బృందాలు ఉద్దానంలో పర్యటించి లేనిపోని సర్వేలు చేస్తున్నాయి. దీనివల్ల ప్రజలు భయపెడుతున్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, నవనీత హోమియో వైద్య శిబిరం ద్వారా ఉద్దాన ప్రాంత ప్రజలకు మేలు జరగాలని కోరుకుంటున్నా.

-బద్రి ప్రకాష్, సర్పంచ్, బీజీ.పుట్టుగ.

కిలిమంజారో పర్వతారోహకులకు సన్మానం

శ్రీకాకుళం సిటీ: కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన మామిడి వెంకటరమణ, గేదెల చిన్నమ్మడును కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి సన్మానించారు. బుధవారం గీతాశ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించి సిక్కోలు యువరత్న అవార్డును బహూకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో సాధన చేస్తే విజయం పాదాక్రాంతమవుతుందన్నారు. తానుకూడా పర్వతారోహణ చేశానని, ఎవరెస్టుతో సమానమైన కిలిమంజారో అధిరోహించి సిక్కోలు ఖ్యాతిని, దేశప్రతిష్టను చాటిచెప్పిన రమణ, చిన్నమ్మడును చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రమణ, చిన్నమ్మడుకు చెరో రూ. 20వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు ప్రకటించారు. సామాజిక కార్యకర్త గీతాశ్రీకాంత్ మాట్లాడుతూ, పేదరికం, ఆర్థిక ఇబ్బందులు వెంటాడినా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు రమణ, చిన్నమ్మడుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, సర్పంచ్ వి.వెంకటరావు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి ఫ్రెడరిక్, ట్రైబల్ స్టూడెంట్స్ అధ్యక్షుడు భగవాన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శంకరనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



చిన్నమ్మడుకు సిక్కోలు యువరత్న అవార్డు బహూకరిస్తున్న కలెక్టర్

పార్టీని మరింత బలోపేతం చేద్దాం

● వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన



బూత్ కమిటీల నాయకులతో మాట్లాడుతున్న ధర్మాన

శ్రీకాకుళం సిటీ: వైసీపీని సంస్థాగతంగా, జిల్లావ్యాప్తంగా మరింత బలోపేతం చేద్దామని పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బూత్‌కమిటీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి బూత్ కమిటీలు కృషి చేయాలని కోరారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 248 బూత్‌కమిటీలు ఉండగా ఒక్కోకమిటీకి ఒక కన్వీనర్‌తో పాటు పది మంది కార్యవర్గసభ్యులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి బూత్‌కమిటీ సభ్యుడు ఓటరు జాబితాను పరిశీలించి కొత్తఓటర్ల నమోదు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. సెప్టెంబరు 4న శ్రీకాకుళంలో నవరత్నాల సభ జరుగుతుందని, అనంతరం బూత్‌కమిటీ కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కన్వీనర్‌లకు కిట్లు, కరపత్రాలు, బ్యాడ్జిలు అందజేస్తామన్నారు. సమావేశంలో నాయకులు మామిడి శ్రీకాంత్, చల్లా రవికుమార్, అంధవరపు సూరిబాబు, పైడి మహేశ్వరరావు, ఎంవీ పద్మావతి, అంధవరపు వరం, సిమ్మ రాజశేఖర్, ఎన్ని ధుంజయ, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లకు ఓకే

● ఎన్ఏసీఎల్ కార్మికుల ఆనందం

అరిణాం అక్కివలస(ఎచ్చెర్ల): అరిణాం అక్కివలస పరిధిలోని నాగార్జున అగ్రికెమ్ కార్మికుల డిమాండ్లకు యాజమాన్యం ఓకే చెప్పింది. దీంతో కార్మికుల 11 నెలల సుదీర్ఘ పోరాటానికి బుధవారం తెరపడింది. 57 రోజుల రిలే నిరాహార దీక్షలు, 90 రోజుల గేటు ధర్నాల ఫలితంగా యూనియన్ నాయకులతో యాజమాన్యం చర్చించి నూతన వేతన ఒప్పందాన్ని అంగీకరించింది. కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 67 రూపాయలు, కాంట్రాక్ట్ నుంచి రెగ్యులర్ అయిన కార్మికులు 70 రూపాయలు ఇచ్చేం దుకు అంగీకారం కుదరినట్టు యూనియన్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులకు ప్రమాదబీమా, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. వీటితో మరికొన్ని డిమాండ్లపై అంగీకారం కుదరినట్టు పేర్కొన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడి విజయం సాధించారని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు తెలిపారు. కార్యక్రమంలో వర్కర్ల యూనియన్ నాయకులు ఎల్.రామప్పడు, చిక్కాల సత్యనారాయణ, బి.చిరంజీవి, ఎస్. చిన్నా, పరశురామ్, ఎల్.భాస్కరరావు, బి.సూర్యనారాయణ, కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు
కరవంజ విద్యార్థులు



కరవంజ (జలుమూరు): ప్రకాశం జిల్లాలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 3 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కరవంజ మోడల్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయినట్టు పీడీ ఎల్.వినోద్‌కుమార్ తెలిపారు. ఈ నెల 12న శ్రీకాకుళంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఆర్.చాణుక్య, ఐ.హేమలత, టి.శిరీష, ఎన్.సౌజన్య, బి.దీక్షిత, బి.మౌనిక, టి.సంధ్య ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని ప్రిన్సిపాల్ బాలమురళీకృష్ణ, సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు అభినందించారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి
యువతకు ప్రత్యేక శిక్షణ

ఇచ్ఛాపురం : విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో అక్టోబరు 6 నుంచి 17 వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కోసం నిరుద్యోగ యువకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాద్ తెలిపారు. శ్రీకాకుళం, పాలకొండ, టెక్కలి డివిజన్‌ల నుంచి 600 మందికి సెప్టెంబరు ఒకటి నుంచి ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. టెక్కలి డివిజన్‌కు సంబంధించి 2 మున్సిపాల్టీలు, 12 మండలాల యువకులకు కాశీబుగ్గ పోలీస్ గ్రౌండ్‌లో శిక్షణ ఇస్తామన్నారు.

డివిజన్‌స్థాయి యువజనోత్సవాలు

కాశీబుగ్గలో సెప్టెంబరు 1న డివిజన్ స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్టు సెట్‌శ్రీ సీఈవో తెలిపారు. జానపద నృత్యం, భరతనాట్యం , కూచిపూడి వంటి 18 పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో ప్రభాకరరావు



బొమ్మల తయారీలో విద్యార్థులు



గణ సంబరం

● 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య'కు విశేష స్పందన
● 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి లిటిల్స్' ఆధ్వర్యంలో నిర్వహణ
● వెల్లివిరిసిన సృజనాత్మకత
● ప్రతిభ చాటిన విద్యార్థులు

(శ్రీకాకుళం సిటీ/ డేఅండ్ నైట్ జంక్షన్/ పాతశ్రీకాకుళం) శ్రీకాకుళంలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో బుధవారం 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి లిటిల్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎస్ఆర్ షాపింగ్ మాల్, రణస్థలం శ్రీసాయి డిగ్రీ కళాశాల చైర్మన్, ఉత్తరాంధ్ర టీడీపీ శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు సౌజన్యంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన వందలాది విద్యార్థులు ఇందులో భాగస్వాములయ్యారు. తొలుత జిల్లా విద్యాశాఖాధికారి డా.ఆబోతుల ప్రభాకరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపట్టిన ఈ కార్యక్రమం సమున్నత ఉద్దేశంతో కూడుకున్నదని తెలిపారు. బహుమతి ప్రధాన కార్యక్రమానికి హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి మాట్లాడుతూ పత్రికలు కేవలం వార్తాకథనాలకే పరిమితం కాకుండా ఇటువంటి సమాజ హిత కార్యక్రమం చేపట్టడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ రౌతు సోమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

తరలివచ్చిన విద్యార్థులు

నగరంలోని సెయింట్‌పాల్స్, న్యూసెంట్రల్ స్కూల్, టీపీఎం ఉన్నత పాఠశాల, వికాస్, గాయత్రి, శర్వాణి, అమర్, సత్యసాయి పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆమదాలవలస అశోక స్కూల్, శాంతాకల్యాణ్ అనురాగనిలయం బాలలు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. దాదాపు 500 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సురవరానికి చెందిన జనార్దనరావు, అనంతరావు బొమ్మల తయారీపై శిక్షణ ఇచ్చారు. మొదటి 20 స్థానాల్లో నిలిచిన వారికి జడ్పీ చైర్‌పర్సన్, డీఈవోతో పాటు ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, సాయిడిగ్రీ కళాశాల అధినేత కలిశెట్టి అప్పలనాయుడు బహుమతులు అందజేశారు. ప్రముఖులకు జ్ఞాపికలు అందించారు.



బొమ్మల తయారీని పరిశీలిస్తున్న దృశ్యం

● విజేతలు వీరే...

మొదటిస్థానంలో శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని టి.మణి (శాంతాకల్యాణ్ అనురాగనిలయం) నిలిచింది. రెండోస్థానంలో విశాఖ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కె.వెంకటమోహన్, మూడోస్థానంలో శర్వాణి పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్.ఆకాష్ నిలిచారు. ఆ తరువాతస్థానాల్లో గాయత్రి పాఠశాలకు చెందిన పి.సాయిలక్ష్మీప్రియ, వికాస్ పాఠశాల విద్యార్థి ఎం.వంశీకృష్ణ, న్యూసెంట్రల్‌స్కూల్‌కు చెందిన ఏ.కాశిరెడ్డి, వికాస్ పాఠశాలకు చెందిన వి.సోమేశ్వరరావు, శర్వాణివిద్యాలయానికి చెందిన పి.వినయ్, టీపీఎం పాఠశాలకు చెందిన పి.జోగేంద్ర సాయి నిలిచారు. విశాఖ పాఠశాలకు చెందిన ఎ.షణ్ముఖరెడ్డి, సత్యసాయి పాఠశాల విద్యార్థి కె.లోకేశ్వరరావు, టీపీఎం పాఠశాలకు చెందిన పి.జ్ఞానేశ్వరరావు, అమర్ కౌముది పాఠశాల విద్యార్థులు పి.మౌనిక, బి.సహిత, న్యూసెంట్రల్ స్కూల్‌కు చెందిన పి.దివ్యశ్రీ, గీతాంజలి పాఠశాలకు చెందిన ఎస్.శ్రీవిద్య, అశోక పాఠశాలకు చెందిన బి.సంతోష్‌కుమార్, సెయింట్ మౌంట్స్ పాఠశాల విద్యార్థిని డి.మౌనిక, విశాఖ పాఠశాలకు చెందిన ఎస్.నరేంద్ర, కేంద్రీయ విద్యాలయానికి చెందిన కె.నిఖిల్ లక్ష్మీమోహన్ కూడా బహుమతులు సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ వాటర్‌బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు.

● పిల్లల్లో సృజనాత్మకత పెంచేందుకే...



విద్యార్థుల్లో సృజనాత్మకత, పోటీతత్వం పెంచేందుకే 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో కలిసి తాము ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకొచ్చామని ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. కేవలం వస్త్రవ్యాపారానికే పరిమితం కాకుండా సామాజిక సేవాకార్యక్రమాలు ఆంధ్రజ్యోతితో కలిసి చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

● పర్యావరణ హితం కోరి..



ఉత్తరాంధ్ర తెలుగు దేశం శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పనాయుడు మాట్లాడుతూ పర్యావరణ హితాన్ని కోరి 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఇచ్చిన పిలుపుమేరకు విద్యార్థులు పర్యావరణ హితంతో పెద్దఎత్తున ముందుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఈ తరహా కార్యక్రమాలతో పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత బహిర్గతమవుతుందన్నారు.

● ప్రజలముంగిటకు వెళ్తాం...



ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ రౌతు సోమశంకరరావు మాట్లాడుతూ పత్రికంటే కేవలం వార్తాకథనాలే కాకుండా ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యంతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. బ్యూరో ఇన్‌చార్జి చుక్క అప్పారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎడిషన్ ఇన్‌చార్జి పూడి రాజేశ్వరరావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ అనంతకుమార్, అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, వివిధ సంస్థల ప్రతినిధులు భాగస్వాములయ్యారు.

ఆనందంగా ఉంది



ఈ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. మొదటిబహుమతి కైవసం చేసుకోవడం రెట్టింపు సంతోషాన్ని ఇస్తోంది. శాంతాకల్యాణ్ అనురాగ నిలయంలో ఉంటూ ఈ తరహా కార్యక్రమాల్లో సైతం పాల్గొనడం మంచి అవకాశం.

- టి.మణి, మొదటి బహుమతి విజేత

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'కి ధన్యవాదాలు



ఇప్పటివరకు చదువుకే పరిమితమయ్యా.. పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొన్నా. రెండో బహుమతి గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ పోటీలు నిర్వహించిన 'ఆంధ్రజ్యోతి'కి ధన్యవాదాలు.

- కె.వెంకటమోహన్, ద్వితీయ బహుమతి విజేత

సంస్కృతిపై అవగాహన పెరిగింది



వాస్తవానికి నేను ఒడిశాలోని గజపతిజిల్లాకు చెందినవాడిని. నాన్న ఉద్యోగరీత్యా ఇక్కడ చదువుకుంటున్నా. ఆంధ్రాలో వివిధ పండగలు నిర్వహించే విధానం ఆసక్తిగా ఉంటుంది. ఇక్కడ సంస్కృతి, సంప్రదాయాలపై ఆసక్తి పెరిగింది.

-ఎస్.ఆకాష్, తృతీయ బహుమతి విజేత



వినాయకుడి ప్రతిమలతో విద్యార్థులు



మట్టిని అందజేస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం సోమశంకరరావు



విద్యార్థితో మాట్లాడిస్తున్న ఎస్ఆర్ షాపింగ్‌మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి





పరిశీలిస్తున్న దృశ్యం



పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు



ద్వితీయ,తృతీయ విజేతలు వెంకటమోహన్, ఆకాష్ (కుడి నుంచి ఎడమ)



ఎస్ఆర్ షాపింగ్‌మాల్ రూపొందించిన వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



వినాయకుడి ప్రతిమలు చూపిస్తున్న శిక్షకులు జనార్దనరావు, అనంతరావు



పడవపై ప్రయాణిస్తున్న కిమ్మి - రుషింగి గ్రామస్థులు

తప్పని పడవ ప్రయాణం

● నత్తనడకన నాగావళిపై వంతెన నిర్మాణం
● అవస్థల్లో కిమ్మి-రుషింగి గ్రామస్థులు
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

వీరఘట్టం: వీరఘట్టం - వంగర మండలాల మధ్య నాగావళి నదిపై కిమ్మి - రుషింగి గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న వంతెన నిర్మాణపు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. వంతెన నిర్మాణ గడువు మూడోసారీ దాటింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో దీనికి శంకుస్థాపన జరిగింది. తదనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వంతెన నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. అనంతరం 2007లో కిమ్మి - రుషింగి గ్రామాల మధ్య నాగావళిలో పడవ బోల్తాపడి ముగ్గురు చిన్నారులతోపాటు ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోవడంతో మళ్లీ వంతెన ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం 2012లో రూ.27 కోట్ల మేర నిధులు మంజూరు చేసింది. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాల్సి ఉండగా 2014 నాటికి కేవలం 30 శాతం మేర పనులు మాత్రమే పూర్తికావడంతో మరో ఏడాది పాటు గడువు పొడిగించారు. అప్పటికి కూడా పనులు ఆశించిన స్థాయిలో జరగలేదు. దీనిపై ప్రభుత్వం మూడోసారి గడువు పొడిగించి 2017 జూన్ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని షరతు విధించింది. ఈపర్యాయం గడువులోగా వంతెన నిర్మాణం తప్పనిసరిగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్‌తో పాటు అధికారులు ధీమా వ్యక్తం చేసినప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ప్రస్తుతం నాగావళిలో 12 పిల్లర్లు, 11 శ్లాబ్‌ల నిర్మాణం మాత్రమే పూర్తి చేయగా ఇంకా ఆరు పిల్లర్లు, ఐదు శ్లాబ్‌ల నిర్మాణంతోపాటు కిమ్మి - రుషింగి గ్రామాల వైపుగా రోడ్లు కూడా నిర్మించాల్సి ఉంది.

పరిష్కారం కాని భూ సమస్య..

రెండు గ్రామాల వైపు ఉన్న భూ సమస్యను ఇప్పటివరకు పరిష్కరించడంలో అధికారుల అలసత్వం కారణంగా నిర్మాణం వేగవంతం చేసేందుకు అడ్డంకిగా మారిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులు పలుమార్లు రైతులతో సంప్రదించినప్పటికి పరిహారం చెల్లింపు ఒక కొలిక్కి తీసుకురావడంలోతగిన చొరవ చూపించలేదనే విమర్శలున్నాయి.

పడవ ప్రయాణమే శరణ్యం..

వంతెన నిర్మాణం సకాలంలో పూర్తికాకపోవడంతో వీరఘట్టం - వంగర మండలాలకు చెందిన తీర గ్రామాల వారికి పడవ ప్రయణమే శరణ్యమవుతోంది. గతంలో జరిగిన ప్రమాదాల కారణంగా నదిలో పడవలపై వెళ్లేందుకు ప్రజలు భయపడుతున్నప్పటికి గత్యంతరం లేక ప్రయాణించాల్సి వస్తోంది. వర్షాకాలంలో నది ఉధృతికి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి తప్పడం లేదు. వంతెన పనులు పూర్తయి తమ కష్టాలు గట్టెక్కుతాయని, ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి మరో రెండేళ్లలో కూడా పనులు పూర్తికాగలవనే నమ్మకం సన్నగిల్లుతోంది. రెవెన్యూ అధికారులు కూడా భూ సమస్యలపై రైతులను ఒప్పించి పనులకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

డీఈఈ వివరణ ....

వంతెన నిర్మాణ పనులపై ఆర్‌అండ్‌బీ డీఈఈ జాన్ విక్లిక్ వద్ద ప్రస్తావించగా రైతుల భూసమస్యలను పరిష్కరించకపోవడం కారణంగానే పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. భూసేకరణ చేపట్టి సుమారు నాలుగు ఎకరాల భూమిని తమకు అప్పగిస్తే నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేస్తాం.



పూర్తికాని వంతెన నిర్మాణం

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?**
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. **కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు ‘మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017’కి ఎంపికైన ఇండో అమెరికన్?**
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. **ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?**
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. **షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన ‘అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ’ నివేదికలో తొలిస్థానం పొందింది?**
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. **2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?**
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. **‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’ పురుషుల సింగల్స్ విజేత?**
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. **ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. **ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై ‘మూడ్ ఆఫ్ ద నేషన్’ పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?**
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. **మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. **ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. **తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. **2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?**
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే ‘వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017’కి ఎంపికైనది?**
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. **2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017’కి ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జౌ(చైనా)

16. **ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని ‘సద్భావన దివస్’గా నిర్వహిస్తారు?**
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. **భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన ‘నావికా సాగర్ పరిక్రమ’ ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?**
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం ‘సాంస్కృతిక రథాన్ని’ ఎక్కడి నుంచి గ్రహించారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. **‘నికోలాయ్ కుద్‌షెవ్’ ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?**
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. **భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. **పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?**
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. **2017కిగాను ‘స్పానిష్ సూపర్ కప్’ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రిమీయర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. **2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని ‘పోలియో రహిత దేశం’గా ప్రకటించింది?**
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. **‘అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018’కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. **భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)**
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. **భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేధోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?**
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. **హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?**
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. **ఇటీవల విడుదలైన ‘ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్’ పుస్తక రచయిత?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. **మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ‘నమో యువ రోజ్‌గార్ కేంద్ర’ ప్రధాన ఉద్దేశం?**
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. **2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?**
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. **కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ ‘ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్’ ఏ రాష్ట్రానికి చెందింది?**
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. **‘ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్’ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?**
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. **శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?**
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. **ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?**
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. **స్కూల్ టీచర్ల కోసం ‘మేఘశాల’ అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య’ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?**
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. **2017కిగాను ‘రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న’కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. **దేవేంద్రతోపాటు 2017కిగాను ‘ఖేల్‌రత్న’ పొందిన మరో క్రీడాకారుడు?**
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. **2017కిగాను ‘ధ్యాన్‌చంద్’ అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?**
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. **2017కిగాను ‘ద్రోణాచార్య’ అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?**
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. **2017కిగాను ‘అర్జున’ అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?**
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94


పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

1. **'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?**
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. **1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?**
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. **సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?**
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. **ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?**
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. **సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?**
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. **గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?**
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. **సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?**
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. **గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?**
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. **సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?**
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. **ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?**
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. **ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?**
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. **గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?**
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. **సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?**
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. **ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?**
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. **కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?**
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. **సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?**
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. **భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?**
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. **టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?**
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. **1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?**
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. **'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?**
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. **1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?**
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. **సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?**
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. **అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?**
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. **భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?**
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. **మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?**
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. **నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?**
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. **1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?**
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. **అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?**
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. **అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?**
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. **సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?**
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. **బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?**
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. **ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?**
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. **భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?**
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. **తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?**
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. **బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?**
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. **భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?**
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్‌ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్‌ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు: 6**
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవర్ల లైసెన్స్ రద్దు

ఇచ్ఛాపురం: నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన వ్యాన్లు, ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తే డ్రైవర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని ఇచ్ఛాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.హరిప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తమ పరిధిలోని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస మండలాల్లో విద్యార్థులను తరలించే వాహనాలపై దాడులు చేస్తున్నామన్నారు. మందసలో అనుమతికి మించి పిల్లలను తీసుకెళ్తున్న ఆరు వాహనాలను పట్టుకొని అపరాధ రుసుం విధించామన్నారు. ఈసారి పట్టుబడితే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించినట్టు ఆయన తెలిపారు.

అగ్గితెగులుపై అప్రమత్తం: ఏవో కిరణ్‌వాణి




రైతులకు వేపనూనె, ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంచిలి : వరికి ఆశించే అగ్గి తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి పి.కిరణ్‌వాణి తెలిపారు. బిన్నలకొత్తూరులో బుధవారం చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని వరి చేలను పరిశీలించారు. స్వర్ణకు అగ్గితెగులు బాగా వ్యాపించినట్టు గుర్తించారు. ఈ తెగులు సోకిన వరి ఆకుపై నూలికండలాంటి అంచు ఎరుపు వర్ణంలో ఉండి మధ్యలో తెల్లనిచుక్క ఉంటుందని, దీనివల్ల మొక్క ఎదుగుదల తక్కువగా ఉంటుందని తెలిపారు. నివారణకు లీటరు నీటిలో 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్ మందు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. చంద్రన్న రైతుక్షేతంలో భాగంగా వేపపిండి, జీవన ఎరువులు, వేపనూనె రైతులకు అందించారు. ఎకరానికి 10 కిలోల పొటాష్ తప్పకుండా వేయాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి డి.శంకరరావు, ఎంపీఈవోలు బి.విద్యాసాగర్, పి.భాగ్యలక్ష్మి, రైతులు జి.కామరాజు, భక్తవాసులు పాల్గొన్నారు.

గంటపాటు నిలిచిన దురంతో ఎక్స్‌ప్రెస్

● సాంకేతిక లోపమే కారణం



ఇచ్ఛాపురం: హౌరా నుంచి యశ్వంత్‌పూర్ వెళ్తున్న దురంతో ఎక్స్‌ప్రెస్ సాంకేతిక లోపంతో ఇచ్ఛాపురం రైలు నిలయంలో గంట పాటు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు. ఖుర్ధా స్టేషన్ దాటిన వెంటనే బీ-3 ఏసీ బోగీ నుంచి శబ్దం రావడంతో పాటు బోగీ కదిలినట్టు అనిపించటంతో ప్రయాణికులు రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన రైల్వే అధికారులు ఇచ్ఛాపురం రైలు నిలయంలో రాత్రి 8.30 గంటల నుంచి 9.30వరకు ట్రైన్‌ని నిలిపివేశారు.మెకానిక్‌లు అందుబాటులో లేకపోవటంతో తిరిగి బయలుదేరింది. పలాసలో మరమ్మతులు చేయిస్తామని డ్రైవరు,గార్డు తెలిపారు.

సోంపేట ఎంపీడీవోగా ఈశ్వరమ్మ

సోంపేట : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అదే కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఈశ్వరమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎంపీడీవో సీహెచ్ మల్లేశ్వరరావు బదిలీపై వెళ్లిపోయారు. ఈశ్వరమ్మకు ఈవోపీఆర్డీ రాజేంద్రప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్ స్వాగతం పలికారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఈశ్వరమ్మ

ఆర్‌ఎంపీలకు గుర్తింపుపై హర్షం

సోంపేట: ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులను పారామెడిక్స్‌గా గుర్తించి ధ్రువపత్రాలు ఇస్తామని మంత్రి కామినేని శ్రీనివాసరావు ప్రకటించడంపై సోంపేట ఆర్‌ఎంపీలు హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల నైపుణ్యమైన ఆర్‌ఎంపీలు ప్రజలకు సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే, నకిలీ ఆర్‌ఎంపీలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. హర్షం వక్యతం చేసిన వారిలో బి.షణ్ముఖరావు, విష్ణుచంద్ర, మోహన్‌పట్నాయక్, సుభాష్, తదితరులు ఉన్నారు.

జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

ఇచ్ఛాపురం : రానున్న ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పార్టీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల దేవరాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. నవరత్నాలపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామారావు, యాదవరెడ్డి, కోటి, ప్రకాష్‌రావుపట్నాయిక్, పిలక సంతు, చల్లా దేవరాజ్, లోకనాథంరెడ్డి, బలరాంరెడ్డి, వెంకటరెడ్డి, తారకేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'టంగుటూరి' జయంతి



టంగుటూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంస్కారభారతి యాజమాన్యం, ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయంలో...

కొర్లాం(సోంపేట): మండలంలోని కొర్లాంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) యూనిట్ గ్రామంలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ లక్ష్మణరావు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రస్థాపనకు ప్రకాశంపంతులు చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి నిరాడంబర జీవితం గడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కళశాల డైరెక్టర్ రాంబుడ్డి గణపతి, ఎన్ఎస్ఎస్ పీవో పూర్ణచంద్రరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పలువురు వక్తలు అన్నారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.రజనీకుమారి ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎ.రామినాయుడు, సంధ్య, తదితరులు పాల్గొన్నారు. సంస్కారభారతి విద్యాసంస్థల్లో జరిగిన టంగుటూరి జయంతి వేడుకల్లో చైర్మన్ వై.దేవరాజు, డైరెక్టర్ శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ కవిబాబు, ఏవో పాపారావు, తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీనివాస్‌రావు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకాశంపంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఇచ్ఛాపురం : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశంపంతులు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి తహసీల్దార్ సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణప్రసాద్‌రౌలో, డీటీ గురుప్రసాద్, సర్వేయర్ తవిటినాయుడు, వీఆర్వో సంఘ అధ్యక్షుడు రాజారెడ్డి, వీఆర్వోలు సీతారాం, సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మట్టి వినాయక ప్రతిమలను వినియోగించండి



గ్రామస్థులకు మట్టి విగ్రహాలు అందిస్తున్న జి.కరాపాడు విద్యార్థులు,
తయారు చేసిన మట్టి విగ్రహాలతో సూర్య పాఠశాల విద్యార్థులు

ఆర్.కరాపాడు(కవిటి రూరల్): వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను వినియోగించాలని జి.కరాపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ కోరారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించి ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో హానికలుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ మట్టి ప్రతిమలను వినియోగించి చవితిని ఆనందంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, రజితాకుమారి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని ఎం.తోటూరు శ్రీసూర్య పాఠశాల విద్యార్థులు బుధవారం మట్టి విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోండి

కవిటి : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని సాధన చేయాలని కళ్యాణి కళాశాల కరస్పాండెంట్ ఎల్.రాజేష్, సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమఅన్నారు. భవిష్యత్‌కు బంగారు బాట వేసుకునేందుకు ఇంటర్ పునాది వంటిదని చెప్పారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక, సాంఘిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఆర్.గోపాలరత్నం 9441852965
పంచాయతీరాజ్ ఏఈ
సీహెచ్ సూర్యారావు 9441853963
ఈవోపీఆర్‌డీ
ఎన్.రాజేంద్రప్రసాద్ 8985922599
ఏవో వ్యవసాయశాఖ
పి.శ్రీదేవి 8886612655
సోంపేట సీహెచ్‌సీ సూపరిండెంటెంట్
లక్ష్మీనారాయణ 9652592590
పశు వైద్యాధికారి
కె.నాగశివకుమార్ 9640990506
హౌసింగ్ ఏఈ
కేవీ రమణరావు 7093930231
మండల విద్యాశాఖాధికారి
జోరాడు 8985008903
ఏఈఈ (ఆర్అండ్‌బీ)
ఈ.రవికాంత్ 9440459129
ఏఈ (విద్యుత్‌శాఖ)
కోటేశ్వరరావు 9440812436
హెచ్‌వో(హర్టీకల్చర్)
భరణి 8187890299
ఏపీవో (ఎన్ఆర్‌జీఎస్)
నాగరాజు 8790008376
ఎంసీవో(సాక్షరభారత్)
ఎం.శంకరరావు 9000051045
ఏఈ (నీటిపారుదలశాఖ)
జి.సంతోష్‌కుమార్ 9100120643
సీడీపీవో రంగలక్ష్మి 9441178864
ఏసీడీపీవో మాధవిలత 8019613696
ఉద్దానం, ఏఈ రమేష్‌బాబు 8886332106

(సోంపేట)

వైద్య సమాచారం

● కవిటి మండలం మాణిక్యపురం పీహెచ్‌సీ పరిధిలోని తలతంపర, కుత్తుమ, మండపల్లి గ్రామాల్లో గురువారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు వైద్యాధికారులు తెలిపారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 24న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 25న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 26న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని అరకభద్ర,శాసనాం, టి.బరంపురం, జగన్నాథపురం, లొద్దపుట్టి, అయ్యవారిపేట, మశాఖపురం గ్రామాల్లో గురువారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

దసరా ఉత్సవాలకు శుభరాట

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం వాసుల ఇలవేల్పు స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు బుధవారం శుభరాట వేశారు. సెప్టెంబరు 21 నుంచి 29 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. వేద పండితులు లక్ష్మీకాంత్‌పాడి ఆధ్వర్యంలో అమ్మ వారికి సహస్రనామార్చన, కుంకుమ పూజలు చేసి ఆలయ ప్రాంగణంలో శుభరాట వేశారు. తొమ్మిది రోజులపాటు ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని వేడుకున్నారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



కాన్వెంట్‌లకు దీటుగా బోధించాలి

● మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి
● అంగన్‌వాడీ ప్రీస్కూల్ భవనాలు ప్రారంభం



అంగన్‌వాడీ ప్రీస్కూల్‌ను ప్రారంభిస్తున్న ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం : నూతనంగా ప్రవేశపెట్టిన అంగన్‌వాడీ ప్రీస్కూళ్లలో ఇంగ్లీష్ బోధనను కాన్వెంట్‌లకు దీటుగా పిల్లలకు అందించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. బుధవారం రత్తకన్న సెక్టార్ పరిధిలోని రత్తకన్న ఎస్సీ వీధి, సంతోషం వీధిలో అంగన్‌వాడీ ప్రీ స్కూళ్ల భవనాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మూడు అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి ఒక ప్రీస్కూల్‌గా ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్య అందించవచ్చని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రవిబాబు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి చంద్రకళ, సూపర్‌వైజర్లు ఉషారాణి, ఈశ్వరి, కౌన్సిలర్లు బుగత కుమారి, సంజురౌలో, సీహెచ్ బుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జీవోపై న్యాయవాదుల నిరసన



కోర్టు బయట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఇచ్ఛాపురం: హైకోర్టు జారీ చేసిన ఆర్‌ఓసీ నెం.2614-ఓపీసెల్-ఇ-2017 జీవోను ఉపసంహరించుకోవాలని బార్ అధ్యక్షుడు గిన్ని సీతయ్యరెడ్డి డిమాండ్ చేశారు. ఈ జీవోకు వ్యతిరేకంగా బుధవారం కోర్టు ఆవ రణలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ జీవో అమలు జరిగితే 2012 వరకు ఉన్న పెండింగ్ కేసులన్నీ రెండు నెలల్లో పరిష్కారం చేయాల్సి ఉంటుందన్నారు. న్యాయవాదులు చేయకపోతే జడ్జి పరిష్కరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీన్ని తామంతా వ్యతిరేకిస్తున్నట్టు బార్ అధ్యక్షుడు సీతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎన్‌సీ సాహు, ఆర్.దేవరాజ్‌రెడ్డి, అల్లాడ సత్యనారాయణ, అల్లాడ నారాయణరావు, వల్లంపాటి సాంబ మూర్తి, ఎస్‌ఎల్ నారాయణ, ఎన్.రమణయ్యరెడ్డి, జి.కామేష్, రంగారావు, భగవాన్‌దాస్, బైరాగిరెడ్డి,మురళిబెహరా, ఎ.నారాయణరావు పాల్గొన్నారు.

ఆడిట్ అభ్యంతరాలు పరిష్కరించుకోండి

కవిటి : 2010 నుంచి 2017 మధ్య కాలానికి సంబంధించిన ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించుకోవాలని ఆడిట్ అధికారి వి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ ఆడిటర్లు ఎం.రామ్మూర్తి, ఐ.చిట్టిబాబుతో కలిసి రికార్డులు పరిశీలించారు. ఆడిట్ అభ్యంతరాలను సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ డి.సుదర్శనరావు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఆడిట్ అధికారులు

హరి..హరీ

● రికార్డుల్లో కనిపించని శ్రీహరిపురం పేరు
● ఏళ్లుగా అభివృద్ధికి దూరం
● దరి చేరని ప్రభుత్వ పథకాలు



ఇదే శ్రీహరిపురం గ్రామం

కవిటి మేజర్ పంచాయతీకి కూత వేటు దూ రంలో ఉన్న ఆ గ్రామాన్ని ప్రజాప్రతినిధులు, అధి కారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కన్నెత్తి చూడడం లేదు. అనామకంగా.. అతీగతీలేకుండా.. ఆలనాపాలనకు నోచుకోకుండా ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉంది. అసలు పంచాయతీ రికార్డుల్లో ఆ ఊరి పేరు లేకపోవడం గమనార్హం. ఇదీ శ్రీహరిపురం గ్రామ దుస్థితి. - కవిటి

కవిటి పంచాయతీ పరిధిలో 16 హెమలేట్ గ్రామాలు ఉన్నాయి. అందులో శ్రీహరిపురం లేదు. ఈ గ్రామానికి పంచాయతీ రికార్డుల్లో గుర్తింపు కరువయ్యింది. సుమారు 50 పైగా ఇళ్ల సుమారు 250 మందికి పైగా జనాభా ఉన్నారు. నిరుపేదలు, రోజువారీ కూలీలే ఎక్కువ. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు వీరివి. ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన అధికారులు, నాయకులు పత్తాలేకుండా పోతున్నారు. ప్రభుత్వ పథకాలు కూడా అందడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. 21వ శతాబ్దంలోనూ గుర్తింపులేని గ్రామంగా శ్రీహరిపురం మిగిలిపోయింది. ఈగ్రామానికి ఒకపక్క తుత్తడిపుట్టుగ మరోపక్క బొర్రపుట్టుగ గ్రామాలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ పథకాలన్నీ ఈ రెండు గ్రామాల పేరుతో వస్తున్నాయి. అవేవీ వీరికి చెందడం లేదు. ఆ గ్రామనికి వెళ్లే ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డు పూర్తిగా పాడైంది. కాలువలు కూడా లేదు. తాగునీటికి సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటినా అధికారులు స్పందించి శ్రీహరిపురంలో కనీససౌకర్యాలు కల్పించి హెమలేట్ గ్రామంగా గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.





శ్రీహరిపురంలో సిమెంట్ రోడ్డు దుస్థితి, సర్పంచ్‌కు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్థులు

మధుర గ్రామంగా గుర్తించాలి



కవిటి పంచాయతీలో మా గ్రామాన్ని మధుర గ్రామంగా గుర్తించాలి. తుత్తడిపుట్టుగ పక్కన ఉండటంతో మా గ్రామానికి ప్రభుత్వం పథకాలు పూర్తి స్థాయిలో అందడంలేదు. అభివృద్ధి సైతం కుంటిపడుతుంది. పంచాయతీలో ఉండి కూడా లేనట్టు నివశిస్తున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా గ్రామాన్ని అభివృద్ధికి సహకరించాలి.

-పి.దేవ, శ్రీహరిపురం గ్రామస్థుడు.

జిల్లా అధికారుల దృష్టిలో పెట్టా



శ్రీహరిపురాన్ని పంచాయతీలో హేమలేట్ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తున్నా. ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారి దృష్టిలో పెట్టా. గ్రామస్థులు గతంలో వినతిప్రతం అందజేశారు. తప్పనిసరిగా శ్రీహరిపురాన్ని అన్ని గ్రామాలతో సమానంగా అభివృద్ధి చేస్తా. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అశోక్ దృష్టికి తీసుకెళ్లాను.

-పి.శేఖర్, సర్పంచ్ కవిటి.

ఏఎంసీ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం

కవిటి రూరల్: మండలంలోని భైరిపురంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు రమణ 220 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. 290 గొర్రెలకు, 80 లేగదూడలకు అంతర పరాన్న జీవులు నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమలో ఏఎంసీ ఛైర్మన్ ఎస్.సహదేవ్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ ఎస్‌వీ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్ : కొఠారి గ్రామంలో ఏఎంసీ ఛైర్మన్ ఎస్.సహదేవ్‌రెడ్డి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా లు వేశారు. 50 పశువులకు ఈ టీకాలు వేసినట్టు పశు వైద్యాధికారి శిరీష తెలిపారు.



భైరిపురంలో ఆవుదూడకు మందు వేస్తున్న దృశ్యం

ఎట్టకేలకు చెత్త తొలగింపు



చెత్త తొలగింపును పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి

(ఇచ్ఛాపురం)

పట్టణంలోని సిద్ధ భైరవి గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా రోడ్డు పక్కఉన్న చెత్తను మున్సిపల్ అధికారులు బుధవారం తొలగించారు. వర్షానికి ఈ చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 5న 'ముఖద్వారం వద్ద ముక్కు మూసుకో వాల్సిందే' అనే కథనాన్ని 'ఆంధ్రజ్యోతి' ప్రచురించింది. అలాగే, చెత్తను కాల్చే సమయంలో వెలువ డిన దట్టమైన పొగతో రోడ్డుపై వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుం టున్నట్టు కథనంలో వివరించింది. దీనిపై స్పందించిన మున్సిపల్ అధికారులు రోడ్డుకిరువైపులా పేరుకుపోయిన చెత్త నిల్వలను జేసీబీతో తొలగించారు. ఈ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి పరిశీలించారు. ఇక నుంచి వార్డు ల్లో సేకరించిన చెత్తను రోడ్డుపక్క వేయ వద్దని, వ్యాపారస్థులు కూడా చెత్త వేయకుండా వారికి నోటీసులు అందజేయాలని కమిషనర్ పి.రవిబాబుకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ ఇమ్మాన్యువల్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కను'మురుగు'!

(మొదటి పేజీ తరువాయి)

మురుగునీరు రహదారులు, ఇళ్ల సమీపంలో నిల్వ ఉంటూ రోగాలను తెచ్చిపెడుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణం. పంచాయతీలకు ఏటా ఎన్ని నిధులు విడుదలైనా మురుగుకాలువల నిర్వహణ, వాటి అధోగతిలో ఏమాత్రం మార్పు ఉండడం లేదు. ఈ నేపథ్యంలో తీవ్ర సమస్యాత్మక ప్రాంతాల్లో కొత్తగా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం జిల్లాకు రూ.34.58కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో త్వరలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులకు రంగం సిద్ధం చేస్తోంది. కొత్తపద్ధతిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ముందుకు వచ్చింది. అందులో భాగంగా నియోజకవర్గాల్లో నిర్మించనున్న భూగర్భ కాలువలకు అయ్యే వ్యయంలో 70శాతం నిధులను ఉపాధిహామీ పథకానికి సంబంధించి మిగిలి ఉన్న మెటీరియల్ కాంపొనెంట్ డబ్బుల నుంచి భరించనుంది. మరో పది శాతం సంబంధింత పంచాయతీకి వచ్చే 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించనుంది. మిగిలిన 20 శాతం నిధులను పంచాయతీరాజ్(పీఆర్), గ్రామీణాభివృద్ధిశాఖలు భరించేలా ఉత్తర్వులు జారీచేసింది.

నియోజకవర్గాలవారీగా ఎక్కడెక్కడంటే...

- ఆమదాలవలస నియోజకవర్గం పొందూరులో 28.43కిలోమీటర్ల మేర నిర్మించనున్న భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు రూ.7.39కోట్లు ఖర్చు పెట్టనున్నారు. ఇందులో ఉపాధిహామీ పథకం నిధుల మెటీరియల్ కాంపొనెంట్ నుంచి 70శాతం వాటాగా రూ.5.17 కోట్లు, సంబంధిత పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 10శాతం వాటా కింద రూ.73.97 లక్షలు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తరపున 20శాతం వాటా కింద రూ.1.47కోట్లు వెచ్చిస్తారు.
- ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధిలోని కవిటిలో 14.02 కిలోమీటర్ల భూగర్భ డ్రైనేజీకి మొత్తం రూ.3.50 కోట్లు వెచ్చిస్తున్నారు. ఇందులో ఉపాధి వాటాగా రూ.2.45కోట్లు, ఆర్థిక సంఘం నిధులు రూ.35లక్షలు, పీఆర్ నుంచి రూ.70లక్షలు మంజూరు చేస్తారు.
- నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం చెల్లవానిపేటలో 7.30 కిలోమీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి రూ.1.82కోట్లు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇందులో ఉపాధి నిధుల వాటాగా రూ.1.27 కోట్లు, ఆర్థిక సంఘం వాటా కింద రూ.18.25 లక్షలు, పీఆర్ నుంచి రూ.36.50 లక్షలు ఇస్తారు.
- పాలకొండ నియోజకవర్గం సీతంపేటలో 9.73 కిలోమీటర్ల నిర్మాణానికి ఉపాధివాటాగా రూ.1.71కోట్లు, ఆర్థిక సంఘం నిధులు రూ.24.50లక్షలు, పీఆర్ నుంచి రూ.49లక్షలు చొప్పున రూ.2.45కోట్లు విడుదల చేయనున్నారు.
- పలాస నియోజకవర్గం మందసలో 15కిలోమీటర్ల నిర్మాణానికి అనుమతులు లభించాయి. ఇందుకు రూ.3.75కోట్లు ఖర్చుచేయనున్నారు. రూ.2.62 కోట్లు, రూ.37.50 లక్షలు, రూ.75 లక్షల చొప్పున ఉపాధి,ఆర్థిక సంఘం, పీఆర్ విభాగాలు నిధులు వెచ్చిస్తాయి.
- పాతపట్నంలో 20కిలోమీటర్ల నిర్మాణానికి రూ.5 కోట్లు ఖర్చుచేయాలని నిర్ణయించారు. ఇందులో రూ.3.50కోట్లు ఉపాధి నుంచే చెల్లిస్తారు.
- రాజాం నియోజకవర్గం పొగిరిలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు 9.75కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టడానికి రూ.2.43కోట్లు వ్యయం చేయనున్నారు. ఇందులో రూ.1,709కోట్లు ఉపాధి, రూ.24.30 లక్షలు ఆర్థిక సంఘం నిధులు, రూ.48.60లక్షలు పంచాయతీరాజ్ శాఖ వెచ్చిస్తాయి.
- శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం అంపోలులో 8 కిలోమీటర్ల నిర్మాణానికి రూ.2.10కోట్లు మంజూరయ్యాయి.
- ఎచ్చెర్ల నియోజకవర్గం జి.సిగడాంకు 9.21 కిలోమీటర్లకుగాను రూ.2.38కోట్లు నిధులు కేటాయించారు. ఇందులో రూ.1.66కోట్లు ఉపాధి నుంచి వెచ్చిస్తారు.
- టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళిలో 15 కిలోమీటర్ల నిర్మాణం కోసం రూ.3.75 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో రూ.2.62కోట్లు ఉపాధి నుంచి చెల్లిస్తారు. ఈవిధంగా మొత్తం అన్ని నియోజకవర్గాల్లో 136 కిలోమీటర్ల మేర భూగర్భ మురుగునీటి పారుదల నిర్మాణం కోసం కిలోమీటరుకు రూ.25.31లక్షలు ఖర్చు కానున్నట్లు అంచనా వేశారు. ఈ విధంగా రూ.34.58 కోట్లు వెచ్చించనున్నారు.

టెక్కలి వైసీపీలో ముసలం

(మొదటి పేజీ తరువాయి)

అసంతృప్తి వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఎక్కడా.. ఎవరినీ.. అభ్యర్థిగా ప్రకటించలేదు. అధినేతే ఎక్కడ పోటీ చేస్తాడో తెలియని పరిస్థితులు ఉండగా.. వీరిద్దరూ కుండబద్దలు కొట్టినట్టు టెక్కలి టిక్కెట్ తిలక్‌కే అని ప్రకటించడంతో అసమ్మతి శిబిరాలు ఖంగుతిన్నాయి. ఓవైపు రాష్ట్రంలో పీకే టీం సర్వేలు కొనసాగిస్తూ పదికి పది మార్కులు వచ్చే వారికే టిక్కెట్ అని... గెలుపు గుర్రాలకే టిక్కెట్ అని చెబుతోంది. ఈ సమయంలో ధర్మాన, తమ్మినేనిలు ఏకపక్షంగా టెక్కలి వైసీపీ అభ్యర్థిత్వం ప్రకటించడం ఆపార్టీ కార్యకర్తలకు మింగుడు పడడంలేదు. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి, పీకేలకు వారి మాటలను సీడీల రూపంలో అందజేసి.. ఫిర్యాదు చేశారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన పేపర్ క్లిప్పింగులను ఫ్యాక్స్ రూపంలో పంపించారు. ఏకపక్షంగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన తీరును సైతం దుమ్మెత్తి పోస్తున్నారు. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉండగా.. ఇప్పటి నుంచి తిలక్‌కే టిక్కెట్ అని ప్రకటించడం వెనుక భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందులో.. పార్టీ శ్రేణులకు పక్కచూపులు లేకుండా, స్పష్టత ఇవ్వడం ఒకటి కాగా... మరోవైపు త్వరలో వైసీపీలోకి కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి వస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఆమెకు చెక్ చెప్పే ఉద్దేశం మరొకటి. ధర్మానపై గుర్రుగా ఉన్న ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి దువ్వాడ శ్రీనివాస్‌కు ... టెక్కలి టిక్కెట్ ఆశిస్తున్న జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చింతాడ మంజుకు ప్రాథమిక దశలోనే చెక్ చెప్పేందుకు ధర్మాన ఎత్తుగడని కొందరు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

మరోవైపు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న ముఖ్య నాయకులు కొందరు దీనిపై లోతుగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు పోటీగా బలమైన అభ్యర్థే బరిలో ఉండాలి తప్ప జిల్లా నాయకత్వం ఇప్పటినుంచే పేర్లు ప్రకటించడం సరికాదని ఇంకొందరు పేర్కొంటున్నారు. కేవలం అచ్చెన్నాయుడును గెలిపించేందుకు ఓ వర్గం నాయకుడి ఎత్తుగడలో భాగమే అని చెవులు కొరుక్కుంటున్నారు. జిల్లా నాయకులు ప్రకటించిన టిక్కెట్ రేపు పీకే బృందం సర్వేతో మారితే.. దానికి బాధ్యులెవరంటూ మరికొందరు ప్రశ్నిస్తున్నారు. మొత్తమ్మీద ధర్మాన, తమ్మినేనిల ప్రకటనతో టెక్కలి వైసీపీలో కుంపటి రాజేసినట్టయింది.



క్రీడాకారిణీలను అభినందిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

క్రీడాకారులు వెలుగొందాలి

● కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

కలెక్టరేట్ : గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి రావాలని.. ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తుందని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ సింగుపురం కేజీబీవీ విద్యార్థులు అత్యధిక పతాకాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యారులు విద్యతోపాటు క్రీడల్లో రాణించడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించండి

పాత శ్రీకాకుళం : తమిళనాడు, కర్ణాటక తరహాలో బీసీలకు 50 శాతం రిర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి.చంద్రపతిరావు అన్నారు. బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సబ్‌ప్లాన్ 55 శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రతిపదికన రూ.50 వేల కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డీపీ దేవ్ మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం, సమన్యాయం కల్పించాలన్నారు. గౌరవాధ్యక్షులు డీవీఎస్ ప్రకాశరావు మాట్లాడుతూ ఈనెల 27న గుంటూరులో జరగనున్న బీసీ మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బి.దేవభూషణరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంధవరపు సూరిబాబు, సంఘం యువ నాయకులు ఆర్.భానుచంద్, న్యాయ సలహాదారు వాన కృష్ణనంద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నాయకులు

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

కలెక్టరేట్: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఉధృతం చేస్తామని సంఘం ప్రతినిధి యజ్జల అప్పలస్వామి అన్నారు. బుధవారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24 అన్ని తహసీల్దారు కార్యాలయాల ఎదుట ధర్నా చేపడతామన్నారు. 25న రిలే దీక్షలు చేపట్టనున్నట్టు చెప్పారు. సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల్లో వీఆర్‌ఏలకు రూ. 10,700 చెల్లిస్తుండగా....మన రాష్ట్రంలో మాత్రం కేవలం రూ.6,400లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగిన వేతనం అందించకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సీహెచ్ రామరాజు, డి.మన్నారావు, పి.అసిరయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్ట్‌టైం అధ్యాపకులను కొనసాగిస్తూ ఉత్తర్వులు

శ్రీకాకుళం సిటీ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పార్ట్‌టైం ప్రాతిపదికన (అవర్లీబేస్) పనిచేస్తున్న అధ్యాపకులను 2017-18 విద్యాసంవత్సరంలో కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యనాద్‌దాస్ బుధవారం జీవో 156 విడుదల చేశారు. 2000 నుంచి మినిమం టైంస్కేల్ ప్రాతిపదికన రూ.10వేలు నెల వేతనంతో పనిచేస్తున్న వీరికి ఈ ఉత్తర్వులతో ఉపశమనం కలిగింది. జిల్లాలో పార్ట్‌టైం ప్రాతిపదికన దాదాపు 90మంది పనిచేస్తుండగా వీరందరికీ ప్రయోజనం కలగనుంది.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?
బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!
టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH
చెప్పగలరా? : నాలుక

యువతకు ఆదర్శం టంగుటూరి

● కలెక్టర్ ధనంజయరెడ్డి



టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

(కలెక్టరేట్)

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులును యువత ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ ధనంజయరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టంగుటూరి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన టంగుటూరి బ్రిటీష్ ప్రభుత్వాన్ని అత్యంత ధైర్యంతో గడగడలాడించారని కొనియాడారు. దేశంలో సైమన్ కమిషన్ అడుగుపెట్టినప్పుడు గో బ్యాక్ నినాదాలతో ఎదిరించిన ఘనత ప్రకాశం పంతులు సొంతమన్నారు బ్రిటీష్ తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన మహానుభావుడని శ్లాఘించారు. 1872లో జన్మించిన టంగుగూరి న్యాయవిద్యను పూర్తి చేసి న్యాయవాదిగా ఎంతో గుర్తింపు పొందారని గుర్తు చేశారు. 1922 స్వరాజ్య పత్రికను స్థాపించి పత్రికకు సమాజంలో మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. 1937లో రెవెన్యూ మంత్రిగా, 1946లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎంతో మంచిపేరు దక్కించుకున్నారన్నారు. 1953 అక్టోబరులో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి.. 1957 మేలో మరణించారని తెలిపారు. రెవెన్యూ శాఖలో భూసంస్కరణలు, భూ పరిపాలన చట్టాన్ని ప్రవేశపెట్టిన ఘనత టంగుటూరికే దక్కిందన్నారు. ఉద్యోగులు ఒక మంచిపని చేసే సమయంలో టంగుటూరి ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పనిపై నిబద్ధత, దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఆయన సాహసం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. అంతకుముందు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు మాట్లాడుతూ టంగుటూరి దేశానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరి జయంత్యుత్సవంలో మాట్లాడుతున్న జేసీ చక్రధర్‌బాబు



బీచ్‌ను శుభ్రం చేసేందుకు వెళ్తున్న డైట్ విద్యార్థినులు


బీచ్‌లో స్వచ్ఛభారత్

● వందలాదిగా పాల్గొన్న విద్యార్థులు

కె-మత్స్యలేశం(గార) : కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కె-మత్స్యలేశం పరిధిలోని బీచ్‌లో బుధవారం స్వచ్ఛభారత్ పెద్దఎత్తున నిర్వహించారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, ఆర్డీవో బలివాడ దయానిధి, తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీవో పి.కాంతారావు, మెరైన్ సీఐ అంబేద్కర్, గార ఎస్సై బి.గణేష్, సర్పంచ్ మైలిపిల్లి లక్ష్మీజనార్దనరావు, మండల ఉపాధ్యక్షురాలు మైలిపిల్లి ఎల్లాయ్యమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యులు జేసీ దేవదాస్, కేజీజే కళాశాల, శ్రీబుద్ధా స్కూల్, వమ్మరవిల్లి డైట్, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని బీచ్‌లో చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ నల్ల తిరుపతినాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుప్పల జగన్నాథరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బీచ్‌ను శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రుద్రాక్ష వినాయకుడు

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళంలో మొదటిసారిగా పర్యావరణహితంగా అరటి చెట్లు, సుమారు 40వేల పంచముఖి రుద్రాక్షలతో వినాయక విగ్రహం తయారుచేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ షాపింగ్‌మాల్ ఎండీ ఎస్ఆర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు కుటుంబ సమేతంగా పంచముఖి రుద్రాక్ష గణపతిని దర్శించుకొని స్వామివారి దివ్యాశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28న సోమవారం సాయంత్రం గణపతి నిమజ్జనం ఊరేగింపుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ పాల్గొని పూజలందుకున్న పంచముఖి రుద్రాక్షలను, తీర్థ ప్రసాదాలను పొంది స్వామివారి దివ్యాశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి

● మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలి

● ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

● వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

కలెక్టరేట్ : ఇసుక అక్రమంగా తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన.. జిల్లా కలెక్టర్‌తో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మా ణాలు, ఇసుక ర్యాంపులు, మొక్కల పెంపకం, ప్రజారోగ్యం, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్షించారు. ఇసుక అధిక ధరలకు విక్రయిచినా కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇసుక అక్రమంగా తరలిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 1100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. మొక్కలు ముమ్మరంగా నాటి లక్ష్యసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి మొక్కను పరిరక్షించాలన్నారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు భారీగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రత్యేక శ్రద్ధతో చేపడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ నివాస ప్రాంతాల్లో మంచినీటి సదుపాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్‌కు సూచించారు. 30 నాటికి ప్రజాసాధికార సర్వే పూర్తి చేసి ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి గృహనిర్మాణ లబ్ధిదారుల జాబితా తయారు చేయాలన్నారు. సెప్టెంబరు 16 నాటికి తుది జాబితా సమర్పించాలని తెలిపారు. సెప్టెంబరు 10లోగా ఉపాధి హామీ పనులపై ఆడిట్ పూర్తి చేసి సామాజిక ప్రజా వేదిక నిర్వహించి అడిట్ అభ్యంతరాలపై రికవరీ నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలని అదేశించారు. జలసిరిలో సోలార్ పంప్ సెట్లను అమర్చాలని, ప్రతీ గ్రామంలో వర్షపాత వివరాలను తెలియజేసే వాటర్ బడ్జెట్ తయారు చేయాలని తెలిపారు. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలు జిల్లాకు 401 మంజూరు చేయగా 79 ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్.. దినేష్‌కుమార్‌కు వివరించారు. అంగన్‌వాడీ భవనాలు 104 పూర్తి కాగా 441 భవనాలు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. జిల్లా నుంచి విశాఖపట్నంకు ఇసుక విక్రయించేందుకు 3 ఇసుక ర్యాంపులు గుర్తించామని, వీటికి సంబంధించి ధరలు నిర్ణయించనున్నామని తెలిపారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ పీపీ శోభ, జడ్పీ సీఈవో బి.నగేష్, డీఆర్‌డీఏ పీడీ జేసీ కిషోర్‌కుమార్, డ్వామా పీడీ హెచ్. కూర్మారావు, వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్. తిరుపతిరావు, ముఖ్య ప్రణాళికాధికారి శివరాంనాయక్, జిల్లా గృహనిర్మాణశాఖ మేనేజర్ వి.నర్సింగరావు పాల్గొన్నారు.





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు



కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

ముగిసిన గిరి ఒలింపిక్ క్రీడలు

సీతంపేట: ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాసంస్థల్లోని విద్యార్థులకు చేపట్టిన గిరి ఒలింపిక్ క్రీడలు బుధవారం ఘనంగా ముగిశాయి. సీతంపేట, పాతపట్నం, మందస క్లస్టర్లుగా నాలుగు రోజుల పాటు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేయనున్నారు.

విజేతలు వీరే..

జూనియర్ బాలుర వాలీబాల్ విభాగంలో ప్రథమస్థానాన్ని సీతంపేట ఆశ్రమపాఠశాల, ద్వితీయస్థానం ఎస్ఎస్.మణుగు విద్యార్థులు సాధించారు. కబడ్డీలో మొదటిస్థానం చినబగ్గ, రెండోస్థానాన్ని దోనుబయి ఆశ్రమ పాఠశాల, ఖోఖోలో ప్రథమస్థానం మల్లి, ద్వితీయస్థానం కిల్లోయి ఆశ్రమ పాఠశాల, షటిల్‌లో ప్రథమ, ద్వితీయస్థానాలు సీతంపేట, జయపురం, అర్చరీలో మల్లి, పాలకొండ, సీతంపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. 100 మీటర్ల పరుగుపందెంలో ఎస్.నీలయ్య, ఎస్.సలీం, కె.అభిషేక్, 800 మీటర్ల పరుగుపందెంలో ఎస్.నీలయ్య, ఎస్.విశ్వనాథం, ఇమ్మాన్యుయేలు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. లాంగ్‌జంప్‌లో ఎస్.సలీం, కామేష్, ఎస్.శ్రీను, షార్ట్‌పుట్‌లో ఎస్.నీలయ్య, కె.అభిషేక్, ఎం.రాజు ఎస్.సలీంలు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు.

బాలికల విభాగంలో వాలీబాల్‌లో ప్రథమస్థానం సీతంపేట ఆశ్రమపాఠశాల, ద్వితీయస్థానం హడ్డుబంగి విద్యార్థులు సాధించారు. కబడ్డీలో మొదటిస్థానం పెద్దమడి, రెండోస్థానాన్ని బుడంబో ఆశ్రమపాఠశాల, ఖోఖోలో ప్రథమస్థానం పెద్దమడి, ద్వితీయస్థానం సీతంపేట ఆశ్రమపాఠశాల, షటిల్‌లో ప్రథమ, ద్వితీయస్థానాలు సీతంపేట, పూతికవలస, అర్చరీలో సీతంపేట, పట్టులోగం, బందపల్లి ఆశ్రమపాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. 100 మీటర్ల పరుగుపందెంలో ఎ.శాంతి, బి.అనసూయమ్మ, దిబ్బికలు, 400 మీటర్ల పరుగుపందెంలో కె.శాంతి, ఎస్.ప్రశాంతి, కె.శిరీషలు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. లాంగ్ జంప్‌లో కె.సుశీల, ఎస్.లక్ష్మి, ఎ.శాంతి, షార్ట్‌పుట్‌లో జె.మోహిని, కె.కావ్య, శిరీష ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. ఈ పోటీ టల్లో పీడీలు ఆర్‌సీ రెడ్డి, అక్బర్, వి.అరుణ్‌భాస్కరరావు, ఐటీడీఏ క్రీడా సంస్కృతిక కోఆర్డినేటర్ మంతిన వాసుదేవాచారి, రమణమూర్తి, వెంకటరావు, రాజారావు, ఆనంద్, బీవీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరం

బూర్జ: అన్నంపేట పంచాయతీ జంగాలపేటలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం కిమ్స్, సింధూర ఆసుపత్రులకు చెందిన వైద్యులు.. 130 మంది రోగులకు వైద్యప రీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈశిబిరంలో పలు వురు వైద్యాధికారులు, జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశరావు, డీఎం శ్రీనివా సరావు, ఎంపీహెచ్ఈవో జనార్ధనరావు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆదమరిస్తే అంతే..

● రహదారులపై గోతులు ● ప్రమాదపుటంచుల్లో ప్రయాణికులు
● మౌనం వహిస్తున్న అధికారులు

చీమలవలస (ఆమదాలవలస రూరల్): బొడ్డేపల్లి పేట జంక్షన్ నుంచి కొత్తవలస జంక్షన్ వరకు ఉన్న బీటీ రోడ్డు మలుపుతో ద్విచక్ర వాహన దారులు నిత్యం ప్రమాదాల బారిన పడు తున్నారు. అలాగే చీమలవలస మలుపు వద్ద రహదారి పక్కనే లోతుగా గొయ్యి ఏర్పడింది. ఈ దారిలో ద్విచక్ర వాహనదారులు ఆద మరిచి ప్రయాణిస్తే అంతే సంగతులు. ఈ ప్రమాద కరమైన గోతులను పూడ్చాల్సిన అధికారులు మౌనం వహించడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోతులను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


చీమలవలస రోడ్డులో మలుపు వద్ద ఎర్పడిన గొయ్యి

బూర్జ: మండల కేంద్రం నుంచి నీలంపేట మీదుగా సీఎస్‌పీ రహదారికి వెళ్లే మార్గంలో రోడ్డుకు గండి పడటంతో ప్రయాణికులు ఆందోళన చెందు తున్నారు. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో రహదారిపై పడిన గండి కారణంగా ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని అంతా భయాందోళ న చెందుతున్నారు. ఈ గుంత కారణంగా రాత్రి సమ యాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారు వాపోతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పం దించి ఈమార్గంలో ఉన్న గండిని పూడ్చాలని అంతా కోరుతున్నారు.


బూర్జనుంచి నీలంపేట వెళ్లే దారిలో పడిన గండి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయండి


మిలియన్‌మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బూర్జ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న నిర్వహించే మిలియన్ మార్చ్ సభ పోస్టర్‌ను బుధ వారం ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల కు నష్టం వాటిల్లుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేం దుకు మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: సీపీఎస్ వినాశకర విధానమని ఎస్టీ యూ నాయకుడు చింతాడ సూర్యారావు అన్నారు. స్థానిక ఎంఆర్సీ భవనంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఎస్టీయూ చేపట్టిన కార్యాచరణ కరపత్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ వద్ద నిర్వహిం చనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్టీ యూ అధ్యక్షతన సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో బి.చంద్రశేఖర్, తమ్మినేని పాపారావు, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వినియోగించండి


విగ్రహాలతో గుత్తావిల్లి పాఠశాల విద్యార్థులు,




మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న న్యాయవాది సీపాన గోవిందరావు, శిష్టకరణ సంఘ నాయకులు

ఆమదాలవలస/రూరల్: వినాయక ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే వినియోగించాలని న్యాయవాది సీపాన గోవిందరావు కోరారు. చింతలపేట గ్రామంలో ఆయన బుధవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశా రు. సర్పంచ్ ముచ్చ రామారావు పాల్గొన్నారు.

పట్టణంలో శిష్టకరణ సంఘ నాయకుడు ఎం.ర వీంద్ర బాబు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపి ణీ చేశారు. కార్యక్రమంలో శిష్టకరణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

బూర్జ: మట్టి విగ్రహాలనే వినియోగించాలని గుత్తావిల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం పాలక రామా రావు కోరారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు అచ్యుత రావు ఆధ్వర్యంలో విద్యార్థులతో సుమారు 300 మట్టి విగ్రహాలను తయారు చేశారు. వీటిని గ్రామాల్లో ఉచి తంగా పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. అలాగే సమరసత సేవా సమితి అధ్యక్షుడు గొట్టి రాము మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు.

రొట్టవలస (సరుబుజ్జిలి): మండలంలోగల రొట్టవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో కృష్ణం వందే జగద్గురుమ్ వ్యవస్థాపకులు బృందా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను బుధవా రం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సరుబుజ్జిలి శాఖ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరు వి.ఉద యభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్ర మంలో రొట్టవలస జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ ఎం ఎన్.కృష్ణ, యంగ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎం.రామకృష్ణారావు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ


విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ఆమదాలవలస: 2012 సంవత్సరం లోపు పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆమదాలవలస బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. ఈసందర్భంగా బార్ అసో సియేషన్ అధ్యక్షుడు చింతాడ సత్యనారాయణ మాట్లాడుతూ మార్చి 31, 2018లోగా కేసులు పరిష్కరించాలని ఉత్తర్వులు వెలువరించడం బాధాకరమని అన్నారు. ఇందుకు నిరసనగా బుధ, గురువారాల్లో విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాధు ధనుంజయరావు, తమ్మినేని అన్నంనాయుడు, సనపల శ్రీనివాసరావు, వి.రమణమూర్తి, అల్లాడ విజయ్‌తో పాటు సెక్రటరీ లక్ష్మణరావు, సుదర్శనరావు, బి.నాగేశ్వరరావు, ఐలూ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

పొందూరు: విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ఎక్కడైనా గౌరవం ఉంటుందని డీఈవో ఆబోతుల ప్రభాకర రావు అన్నారు. కింతలి జడ్పీ ఉన్నత పాఠ శాల నుంచి బదిలీపై వెళ్లిన హెచ్ఎం, ఉపా ధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. అనంత రం కళా ఆసుపత్రి ఎండీ పైడి వెంకట రమణ అందించిన పుస్తకాలను విద్యార్థులకు అం దించారు. సర్పంచ్ దవళ గణపతి, ఎం పీటీసీ సభ్యుడు ఎస్.రమణ పాల్గొన్నారు.

తాడివలస రేషన్ డీలర్ సస్పెన్షన్

పొందూరు: తాడివలస రేషన్‌డీలర్ మెట్ట వెంకటలక్ష్మిని సస్పెండ్ చేస్తూ ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి కాను కలు, కిరోసిన్ ఇవ్వలేదనే ఫిర్యాదుమేరకు ఆర్డీవో ఆదేశాలతో తహసీల్దార్, ఆర్ఐలు విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. ఈమేరకు సస్పెండ్ చేశారు.

ఘనంగా టంగుటూరి జయంతి




టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆమదాలవలస: టంగుటూరు ప్రకాశం పంతుల గుండె ధైర్యం యువతలో కనిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. టంగుటూరు ప్రకా శం పంతులుగారి 145వ జయంతి వేడుకలను మున్సిప ల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన బుధవారం నిర్వ హించారు. కార్యక్రమంలో మేనేజర్ కె.శ్రీనివాస రావు, ఆర్ఐ తమ్మినేని గోవిందరావు, కేఎన్‌పీ చక్రవర్తి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరు: టంగుటూరి జయంతిని పురస్కరిం చుకుని తోలాపి జడ్పీ పాఠశాలలో హెచ్ఎం కె.భూలక్ష్మి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ర వికుమార్, గోవిందరావు, వై.అప్పలరాజు, శ్రీనివాసరావు, పి.పద్మజ, పావని, ధర్మారావు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ఆమదాలవలస/ రూరల్: పట్టణంలోని సాగర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వ హించారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ బమ్మిడి పోలీసు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడుదారులను వీడి మంచి నడవడిక కలిగిఉండాలని సూచించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ షణ్ముఖరావు, ఆర్.అప్పారావు, జె.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌ఆర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డేలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ టి.చిరంజీవినాగ్ మాట్లాడుతూ విద్యా ర్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. పూజారి కాంతారావు, బి.సూర్యారావు, మెట్ట చక్రధర బాబు, పేడాడ ప్రసాదరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిన్సిపాల్

విత్తనోత్పత్తిపై అవగాహన అవసరం

ఆమదాలవలస రూరల్: రైతులకు విత్తనోత్పత్తిపై పూర్తి అవ గాహన అవసరమని ఏడీ రజని అన్నారు. పొలం పిలు స్తోంది కార్యక్రమంలో భాగం గా నిమ్మతొర్లాడ, చేపానపేట గ్రామాల్లో విత్తనోత్పత్తి పథకం పై మండల ఏవో దుంపల ఉషారాణి అధ్యక్షతన బుధవారం అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. ప్రతి రైతుకు తనకు అవసరమైన మేలు రకం విత్తనాలను తానే స్వయం సమకూర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రత్నకుమారి, ఎంపీఈవోలు వరప్రసాద్, సాయితేజ ఆత్మ ఏటీఎం అలేఖ్య, అభ్యుదయ రైతులు ముద్దాడ కృష్ణారావు, నక్క దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏడీ రజని

ప్రభుత్వ ధరకే ఎరువులను విక్రయించండి

బూర్జ: రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయాలని ఏవో పైడి లతశ్రీ తెలిపారు. మండలంలోని బూర్జ, కొల్లివలసల్లోగల ఎరువుల దుకా ణాలను బుధవారం తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు బయో మెట్రిక్ విధానంలోనే ఎరువులను అందించాలని సూచించారు. బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయని పక్షంలో తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించిన యజమా నులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమెతోపాటు ఏఈవో కృష్ణకాంత్ ఉన్నారు.

అధ్వానంగా అరిణాం అక్కివలస రోడ్డు

అరిణాం అక్కివలస(ఎచ్చెర్ల): అరిణాం అక్కివలస గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. జాతీయ రహదారి నుంచి ఈ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైంది. పదేళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారి గతుకులు ఏర్పడడంతో పాదచారులు, వాహనచోదకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడిదంటే చాలు రోడ్డు కొలను తలపిస్తుంది. దీంతో బారికిపేట, అరిణాం అక్కివలస తదితర గ్రామాల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. రోడ్డు మరమ్మతులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి



టంగుటూరికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఎచ్చెర్ల: నేటి సమాజానికి టంగుటూరి స్ఫూర్తిదాయక మని పలువురు వక్తలు కొని యాడారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రకేసరి, మాజీముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరి దేశానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బలివాడ శ్రీహరిబాబు, ఏఎస్‌వో వి.శ్రీనివాస్,అరుణ్ కుమార్, వెంకటరమణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

● 250 మంది రోగులకు వైద్యపరీక్షలు



రోగులకు మందులు అందజేస్తున్న దృశ్యం

రణస్థలం : రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బుధవారం రణస్థలం ఎంపీయూపీ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి రమేష్ ప్రారంభించారు. 250 మంది రోగులు ఈ శిబిరం ద్వారా వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ జ్వరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యసిబ్బంది ఉచితంగా వైద్య సేలతో పాటు, మందులు పంపిణీ చేయడం శుభ పరిణామమని తెలిపారు. వైద్యతనిఖీలలో 80 మంది శస్త్రచికిత్సకు ఎంపికయ్యారని, వీరికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని డాక్టర్ ఎం.కావ్యశ్రీ, బీవీఎస్ మాణిక్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఇడదాసుల తిరుపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

రణస్థలం : ప్రతి ఒక్కరూ మట్టివినాయ విగ్రహాలను వినియోగించాలని ఎంఈవో త్రినాధరావు అన్నారు. గురువారం మేమున్నాం ఫౌండేషన్ అధ్యక్షుడు పచ్చిగుళ్ళ సాయిరాం ఆధ్వర్యంలో 1200 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో త్రినాధరావు మాట్లాడుతూ మేమున్నాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. దైవ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావడం మంచిదని అన్నారు. స్నేహితుల సహకారంతో మేమున్నాం ఫౌండేషన్ స్థాపించామని, అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సాయిరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎన్.శ్రీనివాసరావు, వి.సురేష్, జగదీష్, కిరణ్, సీసీరెడ్డి, ఏడుకొండలు, కరాటే లక్ష్మణ్, పలువురు యువకులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యుత్ వెలుగులేవీ..?

● అంధకారంలో పొన్నాడ వంతెన ● రాత్రివేళలో ప్రయాణించాలంటే భయం ● ప్రారంభించి ఏడాదైనా విద్యుత్ దీపాలు లేని వైనం



అంధకారంలో పొన్నాడ వంతెన



పొన్నాడ(ఎచ్చెర్ల): జిల్లా కేంద్రాన్ని కలుపుతూ నాగావళి నదిపై నిర్మించిన పొన్నాడ వంతెన ప్రారంభించి ఏడాది పూర్తయినా నేటికీ విద్యుత్ వెలుగులు ప్రసరించలేదు. ఎచ్చెర్ల మండలంలోని పొన్నాడ, కొంగరాం, ధర్మవరం, బొంతలకోడూరు, భగీరధీపురం, డి.మత్స్యలేశం, బడివానిపేట తదితర గ్రామాలకు రాక పోకలు సాగించేందుకు ఎంతగానో ఉపయోగపడే ఈ వం తెనపై సాయంత్రం 6 గంటలు దాటిందంటే ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వంతెన ఇవతలి నుంచి అవతలికి వెళ్లే వరకు విద్యుత్ దీపాలు లేకపోవడంతో గమ్యం చేరేందుకు ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు.

అంతేకాకుండా ప్రమాదాలు కూడా సంభవించే అవకాశముందని ఈ ప్రాంతీయులు ఆందోళన చెందుతున్నారు. కాగా రైతులకు నష్టపరిహారం చెల్లించని కారణంగా 400 మీటర్లు రోడ్డు నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని వంతెనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయాలని ఈ ప్రాంతీయులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రోడ్లను పాడు చేస్తున్నారు..!

● పట్టించుకోని అధికారులు



రణస్థలం బీటీ రోడ్డు మట్టితో నిండిన దృశ్యం



అధ్వానంగా ఉన్న రామతీర్థం రోడ్డు

రణస్థలం : కోట్లాది రూపాయల వ్యయంతో ప్రజా సంక్షేమం కోసం వేసిన బీటీ రోడ్లను కొంతమంది కేబుల్ కాంట్రాక్టర్లు పాడుచేస్తున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. ఇటీవల మండలంలోని కేబుల్ లైన్ కోసం బీటీ రోడ్డు పక్కన పెద్ద గోతులు తీసి, ఆ మట్టిని రోడ్డు మీద వేస్తున్నారు. దీంతో విలువైన బీటీ రోడ్డు పూర్తిగా పాడవుతుంది. జాతీయరహదారి నుంచి రామతీర్థం వెళ్ళే ఆర్అండ్‌బీ రోడ్డు పక్కనుంచి పెద్ద గోతులతో లైన్ వేశారు. గోతులు తీసి అలా విడిచిపెట్టేయడంతో పాటు మట్టిని బీటీ రోడ్డు పై వేశారు. దీంతో వర్షాలకు బీటీ రోడ్డు పూర్తిగా నాశనమైంది. అదేవిధంగా మండల కేంద్రం నుంచి రణస్థలం మీదుగా తెప్పలవలస వెళ్ళే రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. రోడ్డుపై మట్టి వేయడంతో పూర్తిగా బురదమయం అయ్యింది. ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డుపై మట్టి వేస్తున్న కేబుల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కేబుల్ పనులను అడ్డుకుంటామని రణస్థలం, కొండములగాం, కమ్మసిగడాం, బంటుపల్లి గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

ఘనంగా జడ్పీ ఛైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు



జడ్పీ ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు చెబుతున్న టీడీపీ నేతలు

ఎచ్చెర్ల: జడ్పీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీకాకుళం నగరంలోని జడ్పీ గెస్ట్‌హౌస్‌లో ఎచ్చెర్ల తదితర మండలాల టీడీపీ నేతలు, అధికారులు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ అధ్య క్షుడు చౌదరి నారాయణమూర్తి, ఎంపీపీ బీవీ రమణారెడ్డి, పార్టీ నేతలు బెండు మల్లేశ్వరరావు, పంచిరెడ్డి సత్యనారాయణ, వావిలపల్లి రామకృష్ణ, మెండ రాజారావు, జీరు రామారావు, పంచిరెడ్డి కృష్ణారావు, బాన్న రాంబాబు, చౌదరి అవినాష్, పొందూరు భీమారావు, చిలక రాము, గాడు రామారావు, గోపిన నాగేంద్రకుమార్ బాబు. నక్క లక్ష్మణ రావు, గూరు జగపతిబాబు, తంగి మల్లేశ్వరరావు, బచ్చు కోటిరెడ్డి, బోర వెంకటరావు, గట్టెం శివరాం, బోర శ్రీనివా సరావు, బోర సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

అల్లినగరంలో లోవోల్టేజీ సమస్య



అల్లినగరం కాలనీకి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

అల్లినగరం(ఎచ్చెర్ల): మండలంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న అల్లినగరం గ్రామంలో లోవోల్టేజీ సమస్య పట్టిపీడిస్తోంది. అల్లినగరం ప్రధాన గ్రామంతో పాటు ఎస్సీ, బీసీ కాలనీ వాసులు లోవోల్టేజీ సమస్య వేధిస్తోంది. వర్షం పడితే చాలు విద్యుత్ సరఫరా ఉంటుందో లేదోనన్న భయంతో ఇక్కడి ప్రజలు ఉన్నారు. గతంలో చిలక పాలెం ఫీడర్ నుంచి ఈ గ్రామానికి విద్యుత్ సరఫరా చేసేవారు. ఐదారు నెలల క్రితం కేశవరాయునిపాలెం ఫీడర్‌కు మార్చడ ంతో కరెంట్ కష్టాలు ప్రారంభమయ్యాయి. కండక్టర్ వైరు పాడవ్వడం వల్ల కూడా సమస్య ఉన్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా అల్లినగరం జడ్ప ఉన్నత పాఠశాలకు ఆనుకొని ఉన్న ఎస్సీ, బీసీ కాలనీ (ప్రశాంత్ నగర్ కాలనీ)లో నిత్యం కరెంట్ కష్టాలతో వేగలేకపోతున్నామని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫారం కావడంతో విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నట్టు చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో లోవోల్టేజీ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

● సమస్య పరిష్కరించండి

అల్లినగరం గ్రామంలో విద్యుత్ కష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చిన్న చినుకు పడినా కరెంట్ కష్టాలు తప్పడం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

- యు.భార్గవీ ప్రసాద్,
విశ్రాంత జిల్లా ఆడిట్ అధికారి

● కండక్టర్ మార్చాల్సి ఉంది

ఈ మండలంలో లోవోల్టేజీ ఉన్న గ్రామాలను గుర్తించాం. కండక్టర్ మార్చి నట్లయితే ఈ సమస్య పరిష్కారమవు తుంది. త్వరలో ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

- ఈశ్వరరావు, ఏఈ, ట్రాన్స్‌కో

శ్రీముఖలింగం హుండీ ఆదాయం రూ.1.47 లక్షలు

శ్రీముఖలింగం (జలుమూరు): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగేశ్వరాలయ హుండీ ఆదాయం రూ.1.47 లక్షలు వచ్చినట్లు ఈవో వీవీ సూర్యనారాయణ తెలిపారు. ఆలయహుండీని బుధవారం లెక్కించారు. అష్ట తీర్థ ఉత్సవాలనుంచి 41 రోజులకు రూ.1.47 లక్షలు వచ్చి నట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్ర మంలో నరసన్నపేట వేంకటేశ్వరాలయం ఈవో ఎస్.వి.ర మణయ్య, ట్రస్టుబోర్డు చైర్మన్ బైరి బలరాం, అర్చకుల సంఘం అధ్యక్షులు పెద్దలింగన్న, పలువురు అర్చకులు, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

నరసన్నపేట: మారుతీనగర్‌లో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నిధులు మంజూరు చేశారని సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తెలిపారు. స్థానిక మారుతీనగర్‌లో ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో ఎం పీటీసీ సభ్యుడు కింజరాపు చిన్నవాడు, వార్డు సభ్యులు బలగ భార తి, డా.సూరపు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బొంతు కూడలిలో ఉన్న భూమి ఎస్‌వీకేదే


మాట్లాడుతున్న గిరిజన ఐక్య వేదిక అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

సారవకోట: బొంతు కూడలిలో ఉన్న భూమి.. సామాజిక వికాస కేంద్రానిదేనని గిరిజన ఐక్య వేదిక అధ్యక్షుడు చౌదరి లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన స్థానిక విలేక రులతో బుధవారం మాట్లాడారు. గిరిజనుల డీపట్టాలు భూమిని ఎస్‌వీకే ఆక్రమించుకుందని ఆరోపణలు రావడంతో తాము పూర్తి సమాచారం సేకరించామన్నారు. ఇది జిరాయతీ భూమి అని తమ విచారణలో తేలిందని చెప్పారు. పలువురు గిరిజన నాయకులు తమ స్వార్థం కోసం ఈ భూమి గిరిజనులకు సంబంధించిందని అంటున్నా రని విమర్శించారు. మండల రెవెన్యూ అధికారులు, జిల్లా అధికా రులు, ఐటీడీఏ పీవో ఈ భూమి విషయమై పరిశీలించి సంస్థకు చెందిన భూమి అని నిర్ధారించారని ఆయన తెలిపారు. ఈయనతో గిరిజన నాయకులు బెల్లుకోల దండాసి, రామారావు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు తీసుకోండి

నరసన్నపేట: ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబం ధిత గ్యాస్ ఏజెన్సీల నుంచి గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఎంఈవో ఉ ప్పాడ శాంతారావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరం లో బుధవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకంలో వారానికి మూడు రోజులు గుడ్డు వడ్డిం చాలని ఆదేశించారు.

బదిలీపై వెళ్లిన గ్రంథాలయాధికారిణికి సన్మానం

సారవకోట: స్థానిక గ్రంథాలయంలో అధికారిణిగా పని చేసిన కె.ఎర్రమ్మకు రీడర్స్ ఫోరం అధ్యక్షుడు సారవకోట అప్పారావు ఆధ్వ ర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డు ఉపాధ్యాయులు జేసీహెచ్ భూషణరావు పట్నాయక్, రిటైర్డు ఎంపీడీ వో బి.నాగభూషణరావు, బోయిన రఘునాథరావు, నాయుడు హైస్కూ లు కరస్పాండెంట్ బోర గొరినాయుడు, రిటైర్డు గ్రంథాలయాధికారి ఆర్.జగదీశ్వరరావు, గ్రంథాలయాధికారిణి సాయమ్మ, లోక్‌సత్తా ప్రతి నిధి సారవకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

గంటపేట(పోలాకి): పోలాకి పంచాయతీ పరిధి గంటపేటకు చెందిన పి.చెవులమ్మ ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందగా.. మృతురాలి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధ వారం పరామర్శించారు. తన వంతుగా రూ.4వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పోలాకి గ్రామానికి చెందిన కార్యకర్త గణేష్ తల్లి ఇటీ వల మృతి చెందగా.. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ యన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లి వేణు, వంశధార ప్రాజె క్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకట అప్పలనాయుడు, శ్రీనివాసరావు, శ్యామ్, సర్పంచ్ కల్పనారాంబాబు, హరికృష్ణ ఉన్నారు.

ఉపాధి హామీ దస్త్రాల పరిశీలన

పోలాకి: ఉపాధి హామీ పథకం ద్వారా ఇంతవరకూ లబ్ధిపొందిన వేతనదారుల జాబితాను, వారి మస్టర్లను సంబంధిత పరిశీలకుడు శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. స్థానిక కార్యాలయంలో రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేతనదారులకు ఇక నుంచి పోస్టల్ కార్యాలయంలో బిల్లు చెల్లింపులు చేస్తామని తెలియజేశారు. ఏపీవో సీతారాం, ఎంపీడీవో అలివేలు మంగమ్మ, పంచాయతీ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించండి

కంబకాయి (నరసన్నపేట): బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని లీడ్ బ్యాంకు మేనేజ ర్ వెంకటేశ్వరరావు సూచించారు. కంబకాయిలో ఆంధ్రా బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థికస్వావలంబనపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దారిద్రరేఖ దిగువనగల కుటుంబాల తలసరి ఆదా యం పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను వినియో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ టి. తేజేశ్వర రావు, రామినాయుడు, సర్పంచ్ పోగోటి ఉమామహేశ్వరి, ఎంపీటీసీ చెట్టు క్రిష్ణమూర్తి, పోగోటి అప్పలనాయుడు పాల్గొన్నారు.

కాలనీ ఏర్పాటు చేశారు..

వసతులు మరిచారు

● సాయినగర్ కాలనీ వాసుల గోడు వినేదెవ్వరు..?


ఇళ్ల ముంగిట చేరిన వర్షం నీరు

పోలాకి: మండల కేంద్రం ఇందిరానగర్ కాలనీ ఎదురుగా నూతనంగా సాయినగర్‌పేరుతో కాలనీ ఏర్పాటు చేశారు. కాని కనీస వసతులు కల్పించడం మరిచారు. దీంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయినగర్ కాలనీ ప్రారంభిం చి నేటికి ఐదు సంవత్సరాలు అవుతోంది. రహదా రులు, కాలువలు ఏర్పాటు చేయలేదు. కాలనీ పల్లం లో ఉండటంతో వర్షం కురిస్తే వారం రోజుల పాటు ఇళ్ల ముంగిటే నీరు నిల్వఉంటుంది. దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక యువజన నాయకులు యాబాజీ రాము, డోల ఉమామహేశ్వరావు, రామారావు, శ్రీనివాసరావు, రాజేంద్ర, గోపి తదిత రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ప్రజలు విషపురుగులు, పాములు బెడ దతో భయాందోళన చెందుతున్నారు. సాయినగర్ కాలనీలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తు న్నాయి. గతంలో హుదూద్ తుఫాన్ కారణంగా కాలనీకి వచ్చిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బగ్గు రమ ణమూర్తికి, తహసీల్దార్ జెన్ని రామారావు, సర్పంచ్ లుకలాపు కల్పనకు వినతిపత్రం ద్వారా విన్నవిం చామని కాలనీ యువకులు తెలిపారు. ఇంతవరకూ అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా ప్ర జాప్రతినిధులు స్పందించి సాయినగర్ కాలనీకి క నీస వసతులు కల్పించాలని కాలనీవాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

టంగుటూరికి ఘన నివాళి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట: ఆంధ్రజాతి ఔన్నత్యాన్ని చాటిన మనత టంగుటూరి ప్రకాశం పంతులకే దక్కుతుం దని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. టంగు టూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకల ను మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు శిమ్మ పాపి నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కర రావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ, జామి వెంకటరావు, తాళాభక్తుల గోవిందరావు, వార్డు సభ్యులు బలగ భారతి, ఎంపీ డీవో విద్యాసాగర్ ఈవోపీఆర్డీ మధుసూదనరావు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం వద్ద టంగుటూరి చిత్రపటానికి తహసీల్దార్ జల్లేపల్లి రామారావు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది వెంక నాయుడు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జలుమూరు: టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ కొనియాడారు. టంగు టూరి జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థా నిక తహసీల్దారు కార్యాలయంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డీ అప్ప లనాయుడు టంగుటూరి చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. డిప్యూటీ తహసీ ల్దారు నారాయణరావు, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, చిన్నారావు, సీఎస్‌డీటీ బీవీఎన్ రాజు, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.


జలుమూరులో నివాళులర్పిస్తున్న తహసీల్దార్

వాడవాడలా మట్టి విగ్రహాల పంపిణీ

నరసన్నపేట: మండలంలోని లకిమేర పాఠశా లకు చెందిన విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహా లను తయారు చేసి గ్రామంలో ఇంటింటా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు బమ్మిడి శ్రీరామమూర్తి, సు రేఖల ప్రోత్సాహంతో పాఠశాల ఆవరణలో సుమారు 50 వినాయక విగ్రహాలను తయారు చేశారు. అనం తరం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు.

స్థానిక శిష్టకరణ సంఘ ఆధ్వర్యంలో బుధవారం శిష్టకరణ సంఘ భవనం వద్ద ఉచి తంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. శిష్టకరణ సంక్షేమ సంఘ నాయకుడు సదాశివుని కృష్ణ ఆధ్వర్యంలో 1,500 మట్టి ప్రతిమ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎంవీజీ మోహనరావు, అంపలం వసంతకుమార్, సదాశివు ని రాంబాబు, డబ్బీరు రఘు, ఉర్లాం మురళి, సదా శివుని శ్రీను పాల్గొన్నారు.


సుబ్రహ్మణ్యపురంలో వినాయకుని మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న జేబీటీ వ్యవస్థాపకుడు

జలుమూరు: మండలంలోని సుబ్రహ్మణ్యపురం, యడ్లవానిపేట గ్రామాల్లో బుధవారం అవలింగి జేబీటీ పాఠశాల వ్యవస్థాపకుడు మోహనగాంధీ వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. సుబ్రహ్మణ్యపురంలో సర్పంచ్ కూన కేశవరావు ఆధ్వ ర్యంలో మట్టివిగ్రహాలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు లక్ష్మణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న శిష్టకరణ సంక్షేమ సంఘ నాయకులు, విగ్రహాలతో లకిమేర విద్యార్థులు

మౌలిక సదుపాయాలు కల్పించండి

నరసన్నపేట: స్థానిక సీహెచ్‌సీలో మౌ లిక వసతులను కల్పించాలని ఆసుపత్రి సూ పరింటెండెంట్ డా.నిక్కు పద్మావతి అన్నారు. ఆసుపత్రిలో బుధవారం అభివృద్ధి కమిటీ స మావేశం నిర్వహించారు. కొత్త భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కోరా రు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమి టీ చైర్మన్ తెలుగు నాగేశ్వరరావు, డాక్టర్లు బొడ్డేపల్లి మీనాక్షి, నవీన్ పాల్గొన్నారు.

నేడు కేజీబీవీలో వనమహోత్సవం

గంగివలస(పోలాకి): గంగివలస కస్తూ ర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాల యంలో గురువారం వనమహోత్సవ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు సంక్షేమాధికారిణి ఎం.సూర్యకళ చెప్పారు.

ఉద్యోగికి పనితనంతోనే గుర్తింపు


లింగాలపాడులో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

జలుమూరు: ప్రతి ఉద్యోగికి పనితనంతోనే గుర్తింపు వస్తుం దని సర్పంచ్ ప్ర తినిధి చల్ల సింహాచలం తెలి పారు. లింగాల పాడు ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నూక ఉమారావు, రాజా రావులను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి వాన నాగేశ్వరరావు, తెలుగుదేశం అధికార ప్ర తినిధి వాన వామనమూర్తి, జన్మభూమి కమిటీ సభ్యుడు చల్ల దశ రథరావు, పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టి దమయంతి, వైస్ చైర్మన్ పి.జ్యోతి, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యా యులు టి.రామారావు, ఉపాధ్యాయులు దవళ సరస్వతి, పైల తవిటయ్య, డి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వి నియోగదారులు ఈనెల 20న బుక్‌చేసిన వారికి, ఈనెల 19న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి

రాజేశ్వరి - లై

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

వర్షం వస్తే అంతే..!

కె.వీరఘట్టం (సీతంపేట రూరల్): దోనుబాయి పంచాయతీ కె.వీరఘట్టం అంగన్‌వాడీ కేంద్రం వర్షం వస్తే చుట్టూ నీరు నిలిచి చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. గ్రామంలో వర్షపు నీరంతా అక్కడికే చేరి నిలిచి పోతోంది. దీంతో చిన్నారులు ఆడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి నీటిని తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ నిలిచిన వర్షం నీరు

పనులు నాసిరకం..

- కల్వర్టుల వద్ద కుంగిపోయిన రోడ్డు
- దారుణంగా తయారైన రహదారి
- ఇబ్బందులుపడుతున్న వాహనచోదకులు

భామిని: బత్తిలి-కొత్తూరు ఏబీ రోడ్డులో కల్వర్టుల వద్ద అప్రోచ్ రోడ్డు పనులు నాసిరకంగా చేయడంతో అప్పుడే పాడయ్యాయి.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. వాహనాల రాకపోకలకు వీలుగా పటిష్ఠంగా రోడ్డు పనులు చేపట్టాల్సి ఉన్నా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్లు పనులను ఇష్టానుసారంగా చేపట్టడంతో పనులు చేసిన కొద్ది రోజులకే గోతులమయం కావడం, రోడ్డు కుంగిపోవడంపై విమర్శలొస్తున్నాయి.. బత్తిలి- కొత్తూరు ఆర్అండ్‌బీ రహదారిలో ఇటీవల రహదారి విస్తరణ పనులు చేపట్టారు.. శిథిలావస్థలో ఉన్న కల్వర్టుల వద్ద కూడా విస్తరించారు. ఆయా సమీపంలో అప్రోచ్ రోడ్డు కూడా నిర్మించినా పనుల్లో నాణ్యతాలోపం వల్ల రోడ్డు దారుణంగా తయారైంది.. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు అవస్థలకు గురవుతున్నారు. బాలేరు, తాలాడ, సతివాడ తదితర గ్రామాల వద్ద రోడ్డు, కల్వర్టులు వెడల్పు చేశారు. వంశధార వరద కాలువపై కొరమ, సతివాడ వద్ద పెద్ద వంతెనలు నిర్మించారు. అయితే సంబంధిత కల్వర్టులు, వంతెనల వద్ద ఇరువైపులా అనుసంధానం చేసే పనులను నాసిరకంగా చేపట్టారు. రహదారులపై తారు వేసినా కనీసం దాని ఆనవాలు లేకుండా పోయింది. కొద్ది పాటి వర్షం కురిసినా గోతుల్లో నీరు నిండి పెద్ద వంతెనల వద్ద వాహనదారులు తరచూ గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



బాలేరు కల్వర్టు వద్ద రహదారి దుస్థితి.. (ఇన్‌సెట్‌లో) తాలాడ వద్ద కుంగిన రోడ్డు

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయండి



ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను పరిశీలిస్తున్న పీవో

సీతంపేట: పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. హడ్డుబంగిలో వెలుగు ఆధ్వర్యంలో చేపడుతున్న ఎవెన్యూ ప్లాం టేషన్ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటి పరిరక్షించే బాధ్యతను ఆ గ్రామస్థులే స్వీకరించాలన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మొక్కల సంరక్షణకు అయ్యే ఖర్చులను వెలుగుశాఖ ద్వారా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీడీ విజయ్‌కుమార్, ఏపీఎం ఉషశ్రీ, సర్పంచ్ సవర సూర్యారావు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీ విజేతలకు అభినందన

తంపటాపల్లి (పాలకొండ రూరల్): ఇటీవల చిత్తూరులో యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో తంపటాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 14 మంది చక్కని ప్రతిభ కనబరిచారు. పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించిన నేపథ్యంలో బుధ వారం పాఠశాలలో హెచ్ఎం చౌదరి లీలావతి ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు మురళితో పాటు ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చందక జగదీష్, మాజీ సర్పంచ్ వంజరాపు ఈశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ కొంచాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సమాచారమ్

● మున్సిపల్ దుకాణాల వేలం

పాలకొండ రూరల్: నగరపంచాయతీ పరిధిలో ప్యూజికాల్ ఆఫీసు సమీపంలో ఖాళీగా ఉన్న రెండు దుకాణాలను అద్దె ప్రాతిపదికన మూడేళ్లకు బహిరంగ వేలం వేయనున్నట్లు కమిషనర్ బాలాజీ ప్రసాద్ తెలిపారు. నగరపంచాయతీ కార్యాలయంలో ఈనెల 31న నిర్వహించనున్న బహిరంగవేలానికి సంబంధించి ఇతర వివరాలకు కార్యాలయ నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆసక్తి గలవారు ఆరోజు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న వేలంలో పాల్గొనాలని కోరారు.

● 'అంత్యోదయ'కు కిలో పంచదార

వీరఘట్టం: మండలంలో 1,250 అంత్యోదయ కార్డులకు కిలో చొప్పున పంచదార అందజేయనున్నట్లు తహసీల్దార్ ఎంవీ రమణ తెలిపారు. కొత్తగా రేషన్ కార్డులు కావాల్సిన వారు నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. దీనికి సంబంధించి కుటుంబసభ్యుల గ్రూప్ ఫొటో, ఆధార్ కార్డుల జిరాక్సులు, బ్యాంకు ఖాతా నెంబర్లతో పాటు విద్యుత్ బిల్లు అందజేయాలన్నారు.

● రేపటి నుంచి పశువులకు వ్యాక్సిన్

వీరఘట్టం: గ్రామాల్లో ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 25 వరకు 18వేల పశువులకు వ్యాక్సినేషన్ చేయనున్నామని పశువైద్యాధికారి భాగ్యరాజు తెలిపారు. పశువులకు వచ్చే నోటి సంచుల వ్యాధులకు సంబంధించి వ్యాక్సిన్ వేయనున్నామన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సినిమాలు

పాలకొండ
శ్రీరామ-నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం
బీఎంఆర్- జయ జానకి నాయక

క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయండి

సీతంపేట: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని ప్రిన్సిపాల్ ఆర్కే పాండే కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ఇదే తగిన సమయమని, ఆ దిశగా విద్యార్థులు పాటుపడాలన్నారు. అవకాశ మన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హెచ్.వై.దొర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.శంకరరావు, ఎస్ఐ కె.రాము పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

'టంగుటూరి' సేవలు చిరస్మరణీయం





సీతంపేట, పాలకొండల్లో టంగుటూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పీవో, ఆర్డీవో

సీతంపేట: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమని ఐటీడీఏ పీవో ఎల్. శివ శంకర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రకాశంపంతులు చేసిన సేవలను కొనియాడారు. దేశంలోనే సేవా కార్యక్రమాలు మొట్టమొదటి సారి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. టంగుటూరిని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో కనవయ్య, పరిపాలనాధికారి ఎల్.ఆనందరావు, ఏపీడీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ టౌన్: పాలకొండలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఆర్.గున్నయ్య మాట్లాడుతూ.. తెల్లదొరల దురాగతాలను ఎదిరించి గుండెను చూపి సింహగర్జన చేసి ఆంధ్రకేసరిగా పేరుగడించారన్నారు. ఆంధ్రరాష్ట్ర స్థాపనకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి నిరాడంబర జీవితం గడిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.మంగు, ఏవో వీర్రాజు, డీఎస్‌వో లిల్లీపుష్పనాథం, సూపరింటెండెంట్ ఎం.రాజశేఖర్, ఆర్ఐలు ఎన్.తిరుపతిరావు, ఎ.చంద్రమౌళి, గంటా సంతోష్, సుంకరి అనిల్‌కుమార్, అంపోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వీరఘట్టంలో టంగుటూరి జయంతి వేడుక

వీరఘట్టం: ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జనార్ధన నాయుడు మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని ఎదిరించి గుండె చూపించి ఆంధ్ర కేసరిగా పేరు పొందిన ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, ఎన్ఎస్ఎస్ పీవో సీహెచ్ రామమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలకు డిమాండ్

పాతపట్నం: మండల పరిధి పెద్దలోగిడికి చెందిన అడదల పార్వతి హత్య కేసులో నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వాబ యోగి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక ఎస్ఐ ఎం.హరికృష్ణకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. పార్వతి మృతికి గంగువాడకు చెందిన శేఖర్ అలియాస్ బుజ్జి ప్రధాన కారకుడని భావిస్తున్నట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి హత్యకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందే'



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్టు ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణ తెలిపారు. బుధవారం ఆయన సోమరాజపురం పాఠశాల ఆవరణలో రిలే నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఓపీఎస్ సాధనకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాజకీయ పార్టీలకే ఎస్‌టీయూ మద్దతు ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా...



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

పాతపట్నం: స్థానిక కిరణ్మయి డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే ఉత్సహంగా... ఉల్లాసంగా సాగింది. మండల పరిధి కొరసవాడలోని సీతారామ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పోటాపోటీగా డ్యాన్స్ చేసి ఆహుతులను అలరించారు. సోలోతో పాటు గ్రూప్ డ్యాన్స్‌లు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల పీహెచ్‌డీ చేసిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న కె.ఛత్రపతిను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.మానస, యాజమాన్య ప్రతినిధి జి.సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పారావు

ఎల్.ఎన్.పేట: గ్రామాల్లో నిత్యావసర సరుకులు సకాలంలో పంపిణీ చేయాలని తహసీల్దార్ కె.అప్పారావు అన్నారు. బుధవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వేలిముద్రలు పడనివారి, ఆధార్ నెంబర్లు నమోదుకాని వారి వివరాలు త్వరితగతిన సేకరించాలన్నారు. సరుకుల తూకానికి సంబంధించిన గుళ్లకు సీళ్లు వేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ జి.వి.నారాయణమూర్తి, ఆర్ఐలు కె.గోవిందరావు, వై.ఆర్.కె.బాబ్జి, డీలర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి 92 రోజులు జ్యోతుల వెలిగింపు

శ్యామలాపురం(ఎల్.ఎన్.పేట): సత్యసాయిబాబు జయంతిని పురస్కరించుకుని శ్యామలాపురంలో గురువారం నుంచి 92 రోజుల పాటు 92 జ్యోతులు వెలిగించనున్నట్లు సత్యసాయి భజన మండలి సభ్యుడు దుర్గారావు తెలిపారు. ఆసక్తిగల సమీప గ్రామాల వారు కార్యక్రమంలో పాల్గోవాలని కోరారు.

'టంగుటూరి సేవలు శ్లాఘనీయం'



కొత్తూరు: జ్యోతి వెలిగిస్తున్న దృశ్యం



మెళియాపుట్టి: పూలమాల వేస్తున్న దృశ్యం



ఎల్.ఎన్.పేట: నివాళులర్పిస్తున్న టీచర్లు

పాతపట్నం: ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు శ్లాఘనీయమని పాతపట్నం ఏఎంసీ అధ్యక్షుడు కొంచాడ వీరభద్రరావు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రకాశం జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివుళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పైల లక్ష్మయ్య, శివాల చిన్నయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు శాసనపురి మధుబాబు, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు నల్లి సుజాత, ఎస్‌ఎస్‌మణుగు సర్పంచ్ కేలం కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో ప్రకాశం జయంతిని నిర్వహించారు. ముందుగా ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాశం నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపమని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.వేణుగోపాలరావు, ఆర్ఐలు సోమేశ్వరరావు, ఎం.సునీల్, వీఆర్వో తాడి వెంకటరావు, ప్రధానోపాధ్యాయుడు పి.రామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాతపట్నం: నివాళులర్పిస్తున్న నేతలు

ఆయన సేవలు మరువలేనివి

మెళియాపుట్టి: ఆంధ్రకేశరి ప్రకాశం సేవలు మరువలేనివని పాతపట్నం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ప్రకాశం జయంతిని నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనపాన మాట్లాడుతూ ప్రకాశం పంతులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే పెద్దమడి బాలికల ఉన్నత పాఠశాలలో ప్రకాశం జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ టి.భారతి, గోపి, సురేష్, భాస్కర్‌గౌడో, కదంబాల రాజు, పరమేశ్వరరెడ్డి, గూడ రామారావు, సత్యం, లావన్న, కార్యదర్శి సువ్వారి రాజేశ్వరరావు, పెద్దమడి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావు, సుజాత, కోత ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో...

కొత్తూరు: మండలంలో టంగుటూరి ప్రకాశం జయంతిని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రకాశం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మెట్టూరు హైస్కూల్‌లో హెచ్‌ఎం మయూరిమణి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలైన శశాంక్, రమ్యకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, రాఘవదాస్ పాల్గొన్నారు.

హిరమండలంలో...

హిరమండలం: టంగుటూరి ప్రకాశం జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో తహసీల్దార్ ఎం.కాళీప్రసదరావు, ఎంపీడీవో జి.కాశీవిశ్వనాథరావు, ఎంఈవో కె.రాంబాబు టంగుటూరి చిత్రపాటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆదర్శ పాఠశాల, గాయత్రి పాఠశాలలో టంగుటూరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.సింహాచలం, అల్లు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేటలో...

ముంగెన్నపాడు(ఎల్.ఎన్.పేట): ముంగెన్నపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో టంగుటూరి ప్రకాశం జయంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి సర్పంచ్ వై.రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ప్రకాశం చేసిన సేవలను హెచ్‌ఎం వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, బాలసుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు

హిరమండలం: చిన్నయ్య ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహకారంతో మన్య దీపిక రైతు ఉత్పత్తిదారుల సంఘంని నాబార్డు ఏజీఎం వాసుదేవన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘం ఏర్పాటుతో దళారి వ్యవస్థను నిర్మూలించవచ్చునని చెప్పారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దీనివల్ల రైతులు అదనంగా రూ.10 వేలు ంంపాదించుకునే అవకాశం ఉందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ చిన్నంనాయుడు మాట్లాడుతూ భూమి ఉండి సాగుచేసే ప్రతి రైతు ఈ సంఘంలో చేరవచ్చన్నారు. ఈ సంఘంలో 1000 మంది సభ్యులు ఉంటారని, సభ్యత్వంగా రూ.1000 చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డీజీఎం వరప్రసాద్, ఐటీడీఏ ఏపీవో రషీద్, వ్యవసాయాధికారి గాయత్రి, చిన్నయ ఆదివాసి సంఘం అధ్యక్షురాలు పడాల భూదేవి, కైలాష్ సాహు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం వాసుదేవన్

'ప్రతి వ్యక్తికి చంద్రన్న బీమా ఉండాలి'

మెళియాపుట్టి: ప్రతి వ్యక్తికి చంద్రన్న బీమా ఉండాలని ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. బుధవారం ఆయన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఐకేపీ, ఉపాధి హామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది రూ.15 కట్టారని, ఈ ఏడాది రెన్యువల్ చేసుకోవాల్సి ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరు దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి రెన్యువల్ చేసుకునేలా చూడాలన్నారు. అశ్రద్ధ వహిస్తే ప్రజలకు తీరని నష్టం ఉంటుందని తెలిపారు. రూ.15తో సాధారణ మరణానికి రూ.2 లక్షలు బీమా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు బీమాలో చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఐకేపీ సిబ్బందిపై ఉందన్నారు. మహిళలకు అధికంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా, అనపాన రాజశేఖరరెడ్డి, ఏపీవో సురేష్, ఏపీఎం రఘు, సర్పంచ్‌లు టి.గోపి, రవీంద్రనాథ్ జెన్నా, భాస్కర్‌గౌడో, పడాల భాస్కరరావు, బీమామిత్ర విమోచిని, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



చంద్రన్న బీమాపై అవగాహనా కల్పిస్తున్న దృశ్యం

'సూక్ష్మపోషక ఎరువులతో అధిక దిగుబడులు'

ఎల్.ఎన్.పేట: రైతులు సూక్ష్మపోషక ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి బొడ్డేపల్లి పద్మనాభం తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో రైతులకు సూక్ష్మపోషక ఎరువులను సబ్సిడీపై అందజేసి మాట్లాడారు. పంటలకు సోకిన తెగుళ్లను సకాలంలో గుర్తించి ఎరువులను తగు మోతాదులో వేస్తే పంట ఏపుగా ఎదగడమే కాకుండా అనుకున్న దిగుబడులు సాధించడం సాధ్యపడుతుందన్నారు. మోనోక్రోటోపాస్, ఎస్పేర్ మందులు కొనుగోలు చేసిన రైతులకు జింకు, జిప్సం ఉచితంగా ఇవ్వనున్నట్లు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: జయ జానకి నాయక

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక
ఉమాశంకర: లై

నూతన విద్యా విధానం అమలు చేయండి

వంగర: ఉపాధ్యాయులు నూతన విద్యావిధానాన్ని అనుసరించి విద్యాబోధన చేయాలని ఎంఈవో వై.దుర్గారావు సూచించారు. బుధవారం ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాబోధనలో టీఎల్ఎం తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో

నాణ్యమైన ఎరువులు అందించండి



మాట్లాడుతున్న పీడీ ప్రమీల

రాజాంరూరల్: రైతులకు వ్యవసాయ ఖరీఫ్ పనులు ప్రారంభం కావడంతో నాణ్యమైన ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆత్మ పీడీ పి.ప్రమీల సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఎరువుల వ్యాపారులు, వ్యవసాయాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరువుల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి రికార్డుల నిర్వహణను పరిశీలించాలని సూచించారు. పంటల దిగుబడి విషయంలో రైతులకు సరైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టిపెట్టేలా రైతులను చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.సురేష్‌కుమార్, ఏడీఏ సీహెచ్ వెంకటరావు, ఏవోలు బి.రవికుమార్, జి.రంగారావు, బాబ్జి, మధుసూదనరావు, వ్యాపార సంఘం ప్రతినిధులు వెంకటరావు, సమతం శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ



వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

రాజాంరూరల్: మట్టి గణనాథులకు పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసినట్లవుతుందని తహసీల్దార్ వై.శ్రీనివాసరావు అన్నారు. ఠాణా వీధిలో పదో తరగతి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వ ర్యంలో బుధవారం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు యునీలకంఠేశ్వరయాదవ్, కలిశెట్టి శ్రీనివాసకుమార్, పురిపండ వెంకటేశ్వరరావు, చిప్పాడ జనార్దనరావు, ఆనెం శంకరరావు, బనిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాంఅర్బన్: బొద్దాం జడ్పీ ఉన్నత పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో బుధవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం ఎ.గీతారాణి, డి.మహేష్, ఎంవీకేడీ లక్ష్మి, వి.గౌరీకుమార్ ఆధ్వర్యంలో వీటిని అందించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని వారు సూచించారు.

నూతన విధానంలో పింఛన్ల పంపిణీ

● డీఆర్‌డీఏ ఏపీడీ మూర్తి



వంగర: జిల్లాలో వచ్చే నెల నుంచి పింఛన్ల పంపిణీకి నూతన విధానం అమలుచేస్తున్నట్లు డీఆర్‌డీఏ ఏపీడీ డీఎస్ఆర్ఎస్ మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. గతంలో పింఛన్ల పంపిణీకి 3.3 వెర్షన్ ద్వారా పంపిణీ చేయడం వల్ల జాప్యం జరిగేదని, దీనిని మార్పు చేసి 4.2 విధానం అమలు చేస్తోంన్నారు. జిల్లాలో 2.89 లక్షల పింఛన్లకు గాను రూ. 31.54 కోట్లు ప్రతినెలా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెలా పింఛన్ల పంపిణీలో వంగర, సంతకవిటి, ఆమదాలవలస, పలాస చివరి స్థానాల్లో ఉండడంతో ఆయా మండలాల్లో అవగాహన కలిగించామని చెప్పారు.

అవార్డుతో మరింత ప్రోత్సాహం



అవార్డు అందుకుంటున్న కొండలరావు

రాజాంఅర్బన్: రాజాం పట్టణంలో ప్రముఖ సినీనటుడు చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురష్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని గుర్తించి అవార్డు అందజేశారని, ఈ అవార్డుతో మరింత ఉత్సాహం కలుగుతోందని అఖి ల భారత చిరంజీవి అభిమాన సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.కొండలరావు అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం సమీపంలో ఫంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులు అందించారన్నారు. ప్రముఖ యువ నటుడు వరుణ్‌తేజ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనతోపాటు రాజాం అభిమాన సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్‌కూడా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.

దారులిలా.. వెళ్లేదెలా?

కంచరాం.. మండలంలోని పెద్ద పంచాయతీగా గుర్తింపు పొందింది.. పేరులో పెద్దదైనా సదుపాయాల కల్పనలో చిన్నదిగానే ఉందని పలువురు అభిప్రాయపడుతున్నా రు.. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ గ్రామంలోని రహదారులే.. ప్రధానమార్గం గతుకులమయం కాగా వీధి రోడ్లు కూడా దారుణంగా ఉన్నాయి.. ఏమాత్రం వర్షం కురిసినా గోతుల్లో నీరుచేరి రోజుల తరబడి నిలిచిపోతోంది.. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా ఒక్కోసారి జారిపడిన సందర్భాలూ లేకపోలేదు.. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారు లు దారుణంగా తయారయ్యాయి.. ఈ మార్గంలోనే కొత్తకంచరాం, ఆగూరు, దోసరి, రామినాయుడువలస, అమరాం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు నిత్యం రాకపోకలు చేస్తుంటారు. గ్రామానికి చెందిన టంకాల పాపి నాయుడు జడ్పీ టీసీ సభ్యుడిగా ఉన్నప్పటికీ విపక్షానికి చెందిన వ్యక్తి కావడం తో గ్రామంపై అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలొ స్తున్నాయి.. అధికారులు స్పందించి రహదారుల దుస్థితిని మార్పు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -రాజాంఅర్బన్



కంచరాం ప్రధాన మార్గంలో నీరు చేరిన దృశ్యాలు

ఉపాధి హామీలో రూ. 3 లక్షలు స్వాహా

● సామాజిక తనిఖీ బృందం వెల్లడి

వంగర: మండలంలోని 27 పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో గత ఏడాది రూ. 3 లక్షలు సిబ్బంది స్వాహా చేసినట్లు సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ప్రిసైడింగ్ అధికారి అప్పలసూరి, నిఘా అధికారి వెంకటరావు, డీఆర్‌డీఏ ఏపీడీ డీఎస్ఆర్ఎస్ మూర్తి, జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, ఎంపీపీ వై.అమ్మడమ్మల ఆధ్వర్యంలో సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. ముందుగా డీఆర్పీలు గ్రామాల్లో తనిఖీ నివేదికలను చదివి వినిపించారు. తలగాంలో 15 మంది మరణించిన వారి పేరిట పింఛన్లు రూ.30 వేల వరకు కాజేశారని డీఆర్పీలు ప్రకటించడంతో డీఆర్‌డీఏ సభ్యులు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కింజంగి, రుషింగిల్లో బినామీ మస్తర్లు వేయడంతో పాటు, ఫారంపాండ్ల నిర్మాణంలో కొంత మొత్తాలు వసూలు చేసినట్లు రుజువైనట్లు డీఆర్పీలు ప్రకటించారు. ఈ మొత్తాలను కూడా రికవరీ చేసేందుకు అధికారులు చర్యలు సిద్ధం చేసినట్లు వివరించారు.
పది గ్రామాల్లో 60 ఏళ్ల లోపు వారు అనేక మంది పింఛన్లు పొందుతున్నారని, బినామీ పత్రాలు సమర్పించారని ప్రకటించగా అరసాడ సర్పంచ్ ధనలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకుడు పిన్నింటి మోహనరావు, బి.త్రినాథ, రాజాం మార్కెట్ యార్డు చైర్మన్ పైల వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ వెసులుబాటు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మరో పది గ్రామాల్లో బినామీ మస్తర్లు, తప్పుడు కొలతలతో లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేసినట్లు డీఆర్పీలు సభలో చెప్పగా పూర్తిస్థాయి దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటానని జిల్లా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీఆర్పీ తిరుపతిరావు, ఏపీవో సంగం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వేదిక నిర్వహిస్తున్న అధికారులు

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

● మండల ప్రత్యేకాధికారి శ్రీధర్

వంగర: గ్రామాల్లో మంజూరైన మరుగుదొడ్లు వెంటనే పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓడీఎఫ్ నాలుగు గ్రామాల్లో మరుగుదొడ్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. నిధులు ముందుగానే అడ్వాన్స్ రూపేనా లబ్ధిదారునికి చెల్లించినా పనులు చేయకపోవడంలో సిబ్బంది నిర్లక్ష్యమేనన్నారు. కలెక్టర్ జిల్లా సమావేశంలో వంగర వెనుకబడి ఉండడాన్ని తప్పు పట్టారని వెంటనే లక్ష్యసాధన చర్యలు తీసుకోకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఇంటి పన్నుల వసూలు లో కార్యదర్శులు నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.80 లక్షల వరకు వసూలు కావాల్సి ఉన్నా ఇప్పటి వరకు రూ. 6 లక్షలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి అధిగమించే విధంగా పర్యవేక్షించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్వీవీ ప్రసాద్‌కు ఆదేశించారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీధర్

హుండీ ఆదాయం రూ. 2.55 లక్షలు

రాజాంఅర్బన్: నవదుర్గా ఆలయం హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. పాలకొండ దేవాదాయ శాఖ తనిఖీదారు రవికుమార్ ఆధ్వర్యంలో ఈవో పి.శ్యామలరావు, ధర్మకర్త వి.నర్సింగరావు, సభ్యుడు కె.వెంకటరావు పర్యవేక్షణలో లెక్కించారు. 71 రోజులకు రూ. 2,55,745 వచ్చినట్లు వారు తెలిపారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

రాజాంఅర్బన్: కేసులను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు 23, 24 తేదీల్లో విధులను బహిష్కరించాలని నిర్ణయించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.సత్యశ్రీనివాస్ తెలిపారు. గురువారం కూడా విధులు బహిష్కరిస్తామని చెప్పారు.

విజేతలకు బహుమతి ప్రదానం

రాజాంఅర్బన్: విద్యానికేతన్ పాఠశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా 'టంగుటూరి జీవితచరిత్ర'పై వక్తృత్వ, 'మన ఆంధ్రకేసరి' అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. వక్తృత్వ పోటీలో బి.పూజిత, పి.జోత్స్న, పి.అనూష, వ్యాసరచనపోటీలో వి.శాంతిప్రియ, టి.గోవర్ధినులు విజేతలుగా నిలువగా కరస్పాండెంట్ గట్టి పాపారావు బహుమతుల ప్రదానం చేశారు. ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయులన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం గంటా శ్రీదేవి, డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

రేగిడి: చినలింగాలవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామస్థుడు రెడ్డి అప్పలనాయుడు, ఏపీఎస్ కానిస్టేబుల్ అక్కుపల్లి గోవిందరావు రూ.2 వేలు విలువ చేసే నోట్‌పుస్తకాలు, పెన్నులు, బ్యాగులను అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం మురపాక వెంకటరమణ, టి.జలదాక్షి పాల్గొన్నారు.


నోట్‌పుస్తకాలు అందజేస్తున్న హెచ్‌ఎం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శతశాతం అక్షరాస్యతే ధ్యేయం

పద్మ, మండల కోఆర్డినేటర్, సాక్షరభారత్



రేగిడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షర భారత్ కేంద్రాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని మండల సాక్షర భారత్ కో ఆర్డినేటర్ సీహెచ్ పద్మ అన్నారు. ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని వయోజన విద్యా కేంద్రాలు ఉన్నాయి? ఎంతమంది గ్రామ కోఆర్డినేటర్లుగా పనిచేస్తున్నారు?

జవాబు: మండలంలో 39 గ్రామ పంచాయతీల్లో 78 సాక్షర భారత్ కేంద్రా లున్నాయి. వీరితో పాటు స్వచ్ఛందంగా మరో 40 మంది పనిచేస్తున్నారు.

ప్ర: ఒక్కో కోఆర్డినేటర్ ఎంతమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి?

జ: సాక్షర భారత్‌కేంద్రంలో ఒక్కో కోఆర్డినేటర్ 30 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి.

ప్ర: ఏడు విడతల్లో ఎంతమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు?

జ: మండలంలో ఏడు విడతల్లో 8,250 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం.

ప్ర: ఎన్ఐఓఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఏయే తరగతుల ధ్రువపత్రాలు అందజేస్తారు?

జ: ఎన్ఐఓఎస్ పరీక్షలకు హాజరైన అక్షరాస్యులు ఉత్తీర్ణులైతే మూడు, ఏడు, ఎనిమిది తరగతుల ధ్రువీకరణపత్రాలు అందజేస్తాం. వీరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుంది.

ప్ర: పనిచేయని గ్రామ కోఆర్డినేటర్లపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: గ్రామస్థాయిలో సాక్షర భారత్ కేంద్రాల్లో సక్రమంగా పనిచేయని కోఆర్డినేటర్లకు శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారుల దృష్టిలో పెడతాం. కేంద్రాల బాగా పనిచేస్తున్నాయి.

ఆదర్శప్రాయుడు 'టంగుటూరి'

రాజాంరూరల్: స్వాతంత్ర్య కోసం గాంధీ అడుగుజాడల్లో పోరాటం చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని తహసీల్దార్ వై.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో టంగుటూరి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ శ్రీనివాసశర్మ, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐలు శ్రీకాంత్, షరీఫ్, వీఆర్వోలు సలాది మహేష్, రమణమూర్తి, ఎ.సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

వంగర: విద్యాభివృద్ధికి స్వాతంత్ర్య సమరయోదు దివంగత ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ ఎస్.తవిటినాయుడు అన్నారు. బుధవారం మడ్డువలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం స్థాపించి వేలాది మంది విద్యావేత్తలను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వంశీ, లక్ష్మీనారాయణ,విద్యార్థినిలు పాల్గొన్నారు.


రాజాంలో టంగుటూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

రేగిడి: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 148వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, ఎంపీడీవో బాసూరి శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బారిస్టర్ చదివి గాంధీజీ అడుగుజాడల్లో నడిచి ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పనిచేసి అందరికీ ఆదర్శనీయమయ్యారన్నారు. 14 సాగునీటి ప్రాజెక్టులు కట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రామకృష్ణారావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ పద్మ, టీడీపీ నాయకులు బొత్స సుశీలరమేష్‌నాయుడు, డీలర్ల సంఘ అధ్యక్షుడు సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.


రేగిడి: ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీడీవో శంకరరావు, వినయ్‌కుమార్

క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలం అప్పగింత

రాజాంరూరల్: కంచరాం సమీపంలో క్రీడా మైదానం ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు ఐదెకరాల స్థలాన్ని బుధవారం అప్పగించారు. జీఎంఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ప్రభుత్వానికి 34 ఎకరాల స్థలాన్ని 176వ సర్వే నెంబరులో అప్పగించగా అందులో ఐదెకరాల స్థలాన్ని క్రీడామైదానానికి కేటాయించారు. రాష్ట్ర బృందం రవి ఆధ్వర్యం లో స్థలాన్ని పరిశీలించి హద్దులు నిర్ణయించి తహసీల్దార్ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర బృంద ప్రతినిధి దేవానంద్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసకుమార్ తదితరులు మాట్లాడుతూ.. క్రీడా మైదానం ఏర్పా టుకు ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు సర్వేయర్ శంకరరావు, వీఆర్వోలు రమణమూర్తి, ఈశ్వరరావు, సాయి తదితరులు ఉన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

'ఎన్టీఆర్ ఇళ్లు' నిర్మించకుంటే రద్దు

● హౌసింగ్ ఈఈ బీవీ రాజేంద్రప్రసాద్

రేగిడి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేసిందని, అయితే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుంటే రద్దు చేస్తామని హౌసింగ్ ఈఈ బీవీ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం హౌసింగ్ కార్యాలయంలో కంప్యూటర్ సేవలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకొండ డివిజన్‌లో 3 నియోజకవర్గాలకు సంబంధించి 3,750 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇంతవరకు రూ. 12.45 కోట్లు బిల్లులు చెల్లించామన్నారు. అయితే డివిజన్‌లో 680 ఇళ్లే ఇంతవరకు ప్రారంభించలేదని పేర్కొన్నారు. పనులు ప్రారంభించని గృహ లబ్ధిదారులు వచ్చే నెల 7 లోగా ప్రారంభించకుంటే గృహాలు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. డివిజన్‌లో 7 మండల కేంద్రాల్లో హౌసింగ్ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించామని, మరో 6 మండలాల్లో త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 17,400 బేస్‌మెంట్ లెవెల్, బ్రిక్స్‌కు రూ.25 వేలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. నిర్మాణాల్లో అక్రమాలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. బినామీ ఇళ్లకు బిల్లులు చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు డీఈ ఎన్.విక్టరీ రావు, ఏఈ కృష్ణమూర్తి, కంప్యూటర్ ఆపరేటర్ బాబి తదితరులు ఉన్నారు.


ఆన్‌లైన్ సేవలు ప్రారంభిస్తున్న ఈఈ రాజేంద్రప్రసాద్

సీపీఎస్‌ను రద్దుచేయండి

రేగిడి: ఉద్యోగుల కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) రద్దు చేయాలని ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కుప్పిలి రమేష్, ఎం.గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఉంగరాడమెట్ట వద్ద శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల ఆర్థిక, సామాజిక భద్రతను హరించే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్‌కు ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

సేవా దృక్పథం కలిగి ఉండండి

రాజాంరూరల్: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవరచుకోవాలని హెచ్‌ఎం అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవలందించడంలో జూనియర్ రెడ్‌క్రాస్ సభ్యులు ముందుండాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రాజాంలో మొక్క నాటుతున్న హెచ్‌ఎం తదితరులు

వంగర: ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటి పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని టీడీపీ నాయకుడు వై. రమేష్ అన్నారు. బుధవారం రుషింగి ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు మానవ మనుగడకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


వంగర: మొక్క నాటుతున్న నాయకులు

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 23 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి గురువారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఏ.సి)- ఫిదా
సీతారామా (ఏ.సి)- జయ జానకి నాయక
సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

గ్రామీణ వైద్యుల గుర్తింపుపై హర్షం

కలెక్టరేట్: గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలందిస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీలను కమ్యూనిటీ పారా మెడికల్ సిబ్బందిగా ప్రభుత్వం గుర్తించడం హర్షణీయమని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండా విశ్వనాథం ఒక ప్రకటనలో తెలిపారు. సంవత్సరాలుగా సంఘం తరుపున పోరాడుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం గుర్తించినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో వైద్యసేవలందించే తమకు ఇంతవరకూ గుర్తింపు లేకపోవటంతో ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ప్రభుత్వం స్పందించి జీవో జారీచేయడంపై కనిమెట్ట రాఘవచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నగరంలో భారీ వర్షం..!




నగరంలోని జలమయమైన ప్రధాన రహదారులు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరంలో బుధవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. ఈ వర్షంతో నగరంలోని ప్రధాన వీధులన్నీ జలమయమయ్యాయి. ఎడతెరపిలేని వర్షం సాధారణ జనజీవనానికి విఘాతం కలిగించింది. ప్రజలు ఇబ్బందులు ఎదర్కొన్నారు. రహదారిపై అడుగుపైనున్న నీటిలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. కుండపోత వర్షంతో కొద్దిసేపు విద్యుత్ సరఫరా సైతం నిలిచిపోయింది.




వరద నీటితో తీవ్ర అసౌకర్యానికి గురైన వాహన చోదకులు, స్థానికులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బాబూరావు

టంగుటూరి జీవితం..ఆదర్శం

శ్రీకాకుళం సిటీ: టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం, ఆత్మవిశ్వాసం విద్యార్థులకు ఆదర్శప్రాయమని ప్రభుత్వ పురుషుల డిగ్రీకళాశాల (ఆర్ట్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబూరావు పేర్కొన్నారు. టంగుటూరి జయంతిని బుధవారం కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశం కోసం, ఆంధ్రరాష్ట్రం కోసం టంగుటూరి చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రిన్సిపాల్ అన్నారు.. కళాశాల ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.లచ్చన్న మాట్లాడుతూ టంగుటూరి జీవితం కష్టాలతో నడిచిందని.. కష్టాలను ఎదుర్కొని దేశసేవలో నిలిచారన్నారు. తెలుగుశాఖ అధిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నవయస్సులోనే రాజమండ్రి మేయర్‌గా అందరి మన్ననలు పొందారని, కష్టాలు ఎదుర్కొంటూ చదువు కొనసాగించారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. చరిత్ర విభాగాధిపతి చిన్నారావు ఆంధ్రరాష్ట్ర చరిత్రలో టంగుటూరి పాత్ర ఎనలేనిదని కొనియాడారు.

● కేంద్ర గ్రంథాలయంలో...

శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం 146వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డిప్యూటీ లైబ్రేరియన్ ఎస్‌వీ రమణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ పిలుపు అందుకొని రాష్ట్రంలో ఉప్పు సత్యాగ్రహానికి ప్రకాశం పంతులు నాయకత్వం వహించారని గుర్తుచేశారు. కార్యక్రమంల సిబ్బంది మురళీకృష్ణ, ఈశ్వరరావు, అమరనాథ్, యోగానంద్, రాము, సాయి, భానుమతి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు మద్దతు

శ్రీకాకుళం సిటీ: విద్యాసంస్థల్లో దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పుడు ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యలకు తాము సిద్ధంగా ఉన్నామని... ఆ పేరుతో విద్యార్థి సంఘాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని ప్రైవేటు విద్యాసంస్థల సంయుక్త కార్యాచరణ సమితి జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. శ్రీకాకుళంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తప్పు ఎక్కడ జరిగింది, బాధ్యులు ఎవరు వంటి వివరాలు ఖరారు కాకుండానే సిద్ధాంతాలు లేని వ్యక్తులు విద్యార్థి సంఘాలపేరిట భౌతిక దాడలకు దిగడం అన్యాయమన్నారు. ఉన్నత విద్యాప్రమాణాలతో విద్యను అందిస్తూ...ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధినిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై వ్యతిరేక ధోరణితో ముందుకుసాగడం విద్యార్థి సంఘాలకు సరికాదన్నారు. ప్రైవేటు పాఠశాలలు చేపడుతున్న ఆందోళన, బంద్‌కు జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు మద్దతు పలకడం మంచి పరిణామమన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు విద్యార్థి సంఘాలు, సంఘ వ్యతిరేక శక్తులనుంచి పరిరక్షణకు ఒక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రైవేటు పాఠశాలలనుంచి బి.లక్ష్మణరావు, ఎన్.వెంకటరావు, ప్రైవేటు జూనియర్ కళాశాలల సంఘం నుంచి సురంగి మోహనరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలనుంచి జామి భీమశంకరరావు, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి దుప్పల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కలెక్టరేట్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్ ఎన్‌జీసీ ఉపాధ్యాయురాలు పైడి భాగ్యలక్ష్మి అన్నారు. మట్టి విగ్రహాలు వాడడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి విగ్రహాలు వాడాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.శంకరరావు, ఉపాధ్యాయులు సీహెచ్‌వీ రాధాకృష్ణవేణి, డి.లక్ష్మి, పి.జీవరత్నం, టి.శ్రీపూర్ణిమ, చంద్రభూషణశతపతి, ఎస్.శాంతి పాల్గొన్నారు.

జగన్ అసభ్యకర వ్యాఖ్యలు కరపత్రంలో..

● ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు

డేఅండ్‌నైట్ జంక్షన్:ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కరపత్రాలుగా ముద్రించి ఉత్తరాంధ్రలో పంపిణీ చేయనున్నట్టు టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు వెల్లడించారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ముఖ్యమంత్రిని కాల్చి చంపాలి.. చొక్కా ఊడగొట్టాలి... ఉరితీయాలి, గడ్డితింటారు ఇలా సభ్యత లేకుండా జగన్ వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు. జగన్ ఉపయోగించిన పదాలను, ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలన్నింటినీ కరపత్రంలో ముద్రించామని తెలిపారు. సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ నంద్యాలలో వైసీపీ పోటీ చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన జగన్ నిజస్వరూపం ప్రజలకు తెలియజేస్తామన్నారు. గ్రామీణ వైద్యులను పారా మెడికల్ సిబ్బందిగా ప్రభుత్వం గుర్తించడం హర్షణీయమన్నారు. ఏ ప్రభుత్వం ఈ విధంగా గుర్తించలేదని...అందుకే త్వరలో భారీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. విలేఖర్ల సమావేశంలో ప్రధాన విజయరాం, కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నగరం...హరితవనం కావాలి

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరం హరితవనం కావాలని జిల్లాసామాజిక అటవీ విభాగం అధికారి ధనుంజయరావు ఆకాంక్షించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశమందిరంలో బుధవారం సాయంత్రం అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో వనం-మనం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం జరగాలని... కనీసం 200 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు ఉపాధ్యాయులు, విద్యార్థులే చేపట్టాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ మాట్లాడుతూ మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించడంపై విద్యార్థులను చైతన్యపరచాలని హెచ్‌ఎంలకు సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో ధనుంజయరావు

తపాలా శాఖ ఉద్యోగుల నిరసన

శ్రీకాకుళం సిటీ: పోస్టల్ శాఖలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని... ఆసమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు బుధవారం ఒక్కరోజు మెరుపుసమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ప్రధాన తపాలాకార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ జిల్లాకార్యదర్శి జి.వీరభద్రరావు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీచేయాలని, ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కె.సింహాచలం, పీజేవీ కార్యదర్శి చంద్రమోహన్, నారాయణరావు, జ్యోతిశ్వరరావు, చంద్రశేఖరరావు, రమేష్, ఈశ్వరరావు, సుదర్శనరావు, రఘురాం పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

శ్రీకాకుళం లీగల్ : విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం తప్పనిసరని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యామలాదేవి అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోనున్న సంస్థ కార్యాలయంలో బుధవారం కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవితంలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించుకోవాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయవిజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహమతులను అందజేశారు.



మాట్లాడుతున్న శ్యామలాదేవి



కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మీదేవి

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె బుధవారం కాకినాడలోని 45, 46 డివిజన్లలో పర్యటించారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని అభ్యర్థించారు. కాకినాడ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో ఎమ్మెల్యే తెలిపారు. అనూహ్య స్పందన లభిస్తోందన్నారు.

← కాకినాడలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం

పాతశ్రీకాకుళం : మహిళలు ఆదర్శవంతమైన జీవితం పొందాలని డీఈవో ఎ.ప్రభాకరరావు అన్నారు. బలగ మున్సిపల్ హైస్కూల్‌లో తెలుగు విద్యార్థి సమితి ఆధ్వర్యంలో సమాజంలో మహిళ పాత్ర అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకమన్నారు. మహిళలు ఏదైనా సాధించాలంటే ఏకాగ్రతగా పనిచేస్తారని చెప్పారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తూలుగు లక్ష్మీపతి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నంనాయుడు, ఉపాధ్యాయులు వాసు, ప్రసాద్, తెలుగు విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు ఆర్ఎల్‌వీఎస్ ప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.


మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న అప్పలసూర్యనారాయణ

పీవోపీ వద్దు..మట్టి విగ్రహాలే ముద్దు

● మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ

శ్రీకాకుళం సిటీ: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దని... మట్టివిగ్రహాలే వాడాలని మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని 21వ డివిజన్‌లోని డైమండ్ పార్క్‌వద్ద డివిజన్ ఇన్‌చార్జ్ పట్నాల పార్వదీశం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడను రక్షించుకునేందుకు మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిఒక్కరూ వాడాలన్నారు. టీడీపీ నగరపార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. టీడీపీ నాయకులు పట్నాల భవాని, సీతు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 600 మట్టి విగ్రహాల పంపిణీ

● సొంత ఖర్చుతో అందించిన ఉపాధ్యాయుడు త్రినాథరావు

శ్రీకాకుళం క్రైం: నగరపాలక సంస్థ పాఠశాలల్లో బుధవారం 600 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. గుజరాతీపేటలోని వరం నగరపాలకోన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి.ఇందిరామణి 300 మట్టి విగ్రహాలను పంపిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రోక్కం వెంకటేశ్వరావు, ఎ.చిన్నవాడు, గుజరాతీపేట, హయాతీనగర వాసులు పాల్గొన్నారు. బలగ నగరపాలక స్కూల్‌లోని 200 మట్టి వినాయకుని విగ్రహాలను, ఏడురోడ్ల జంక్షన్ వద్ద గల నందమూరి తారకరామారావు నగరపాలకోన్నత పాఠశాలలో 100 మట్టి విగ్రహాలను హెచ్‌ఎంలు పంపిణీ చేశారు. నగరంలో 600 విగ్రహాలను వరం స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఉప్పు త్రినాథరావు తన సొంత ఖర్చులతో తయారుచేయించి పంపిణీ చేయడంపై పలువురు అభినందించారు.

ఆనందోత్సవం పై అవగాహన

పాత శ్రీకాకుళం : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పండిట్ రవిశంకర్ భవనంలో బుధవారం ఆనందోత్సవం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కన్వీనర్ కేఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆపోలో ఫార్మసీ మేనేజర్ కె.అన్నాజీరావు, కె.నాగరాజు, కేవీటీ రాజు, కె.జోగారావు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్ - కమిషనర్ -	9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్ -	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి -	9849906972
జి.వేంకటేశ్వరరావు - ఇంజనీర్ -	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్ -	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి -	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి -	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్ -	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	9849908966

గణేష్ నవరాత్రి వేడుకలకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీధికో గణనాథుడ్ని ఏర్పాటు చేసేందుకు యువత సన్నద్ధమవుతోంది. వారం రోజుల కిందట నుంచే వినాయక చవితి సందడి ప్రారంభమైంది. మండపాల ఏర్పాటుతో పాటు విద్యుద్దీపాలంకరణలతో సందడి నెలకొంది. ఇప్పటికే మట్టి విగ్రహాలపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయడం సత్ఫలితాలనిస్తోంది. గత అనుభావాల దృష్ట్యా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టడం..స్పష్టమైన ఆదేశాలివ్వడంతో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నవరాత్రులు విజయవంతమయ్యేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



గణేష్ నవరాత్రులకు సర్వం సిద్ధం

ఆది దేవుడి వేడుకలకు సిద్ధమవుతున్న నగరం
మట్టి విగ్రహాల ఏర్పాటు
పర్యావరణానికి శ్రేయస్కరం
మండపాల నిర్వాహకులు జాగ్రత్తలతో
నవరాత్రులు విజయవంతం

(పాత శ్రీకాకుళం)

నగరంలో వినాయకచవితి సందడి ప్రారంభమైంది.వీధికొక గణనాథుడ్ని ఏర్పాటుచేసేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లుచేస్తున్నారు. దీనికి సంబంధించి పనుల్లో యువత నిమగ్నమైంది. వినూత్న రకాల్లో...పోటాపోటీగా విగ్రహాలు నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఆది దేవుడి పూజలు సమాజహితంతో పాటు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు, విఘ్నాలు లేకుండా చేసుకోవచ్చు.

● మట్టి విగ్రహాలే ముద్దు....

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో కూడా చైతన్యం పెరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా మట్టి విగ్రహాలనే ఏర్పాటుచేస్తున్నారు. అయితే కొంతమంది విగ్రహాలను సుందరంగా చూపించడానికి కొన్ని రసాయనాలు వాడుతుంటారు. అటువంటి వారికి అవగాహన కల్పించి మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, యువత తీసుకోవాలి.

● నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి

పోటాపోటీగా ఏర్పాటుచేసే మండపాల వల్ల నిర్వాహక ప్రతినిధుల మధ్య పోటీ వాతావరణం ఉంటుంది.అన్నివర్గాల ప్రజలు గణనాథుల ఏర్పాటులో నిమగ్నమవుతారు. ఈ నేపథ్యంలో సహజంగానే పోటీ వాతావరణం ఉంటుంది. ఇటువంటిది ఆరోగ్యకరంగానే ఉండాలి కానీ...ఆధిపత్యం చెలాయించే విధంగా ఉండకూడదు. మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు తప్పనిసరిగా పోలీసుల అనుమతిని తీసుకోవాలి. పదిరోజులు ముందుగా పోలీస్‌స్టేషన్‌లో చలానాను తీసుకోవాలి. మైక్‌సెట్‌లు పెట్టేటప్పుడు నివాసితులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. నిమజ్జన సమయాల్లో ఊరేగింపుల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. విద్యుద్దీపాలంకరణలో విద్యుత్ శాఖ వారి అనుమతి కూడా తీసుకుని ఏర్పాటు చేయాలి.


మండపాల ఏర్పాటు..విగ్రహాల తరలింపులో నిమగ్నమైన యువత

● ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియాలి

ఆది దేవుడి పూజలను పవిత్రంగా భావించాలి. మట్టి విగ్రహాలను ఏర్పాటుచేయడం చాలా మంచిది. కొందరు ఉత్సాహంగా వివిధ రకాల్లో విగ్రహాల ఏర్పాటుకు ప్రయత్నిస్తుంటారు. ఆ విధానం మంచిది కాదు. సాధారణంగా గణనాథుడు ఎలా ఉంటారో...అదే రీతిలో విగ్రహాలను నెలకొల్పాలి. మండపాల వద్ద అశ్లీలతకు తావిచ్చే ప్రదర్శనలు ఏర్పాటు చేయకూడదు. ఊరేగింపుల్లో వికృతమైన అశ్లీలతకు తావిచ్చే నృత్యాలు, రికార్డు డాన్స్‌లు ఏర్పాటచేయడం మంచిది కాదు. మండపాల వద్ద భక్తి కీర్తనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు ఏర్పాటుచేస్తే చాలా మంచిది.

మోదుకూరి కిరణ్‌శర్మ, ప్రధాన అర్చకులు, సంతోషిమాత ఆలయం

ఘనంగా జడ్పీ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి జన్మదిన వేడుకలు బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీ సీఈవో నగేష్ ఆధ్వర్యంలో సిబ్బంది చైర్‌పర్సన్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ, పాల్గొన్నారు.

టంగుటూరి సేవలు అనిర్వచనీయం

టంగుటూరి ప్రకాశంపంతులు దేశానికి చేసిన సేవలు అనిర్వచనీయమని జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం జడ్పీ సమావేశ మందిరంలో టంగుటూరి జయంతిని నిర్వహించారు.ధనలక్ష్మి ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళి అర్పించారు. జడ్పీ సీఈఓ నగేశ్, జిల్లా పంచాయతీ అధికారి కోటేశ్వరరావు, జడ్పీ చైర్‌పర్సన్ భర్త చౌదరి నారాయణమూర్తి, వంగర జడ్పీటీసీ బొత్స వాసుదేవరావునాయుడు పాల్గొన్నారు.


చైర్‌పర్సన్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఆక్రమణలపై నగరపాలక సంస్థ ఉక్కుపాదం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలోని శాంతినగర్ కాలనీలో కార్పొరేషన్ స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు ప్రారంభించిన వారిపై కమిషనర్ పీఏ శోభ ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై పక్కా సమాచారం అందుకున్న మున్సిపల్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు బుధవారం సాయంత్రం అక్కడకు చేరుకున్నారు. సహాయ సిటీ ప్లానర్ దేవకుమార్, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, సిబ్బంది అక్కడికి చేరుకొని ఆక్రమణలు తొలగించారు. ఎవరు ఆక్రమించాలో తెలియకపోవడంతో రెండోపట్టణ పోలీస్ స్టేషనులో ఫిర్యాదుచేశారు. ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ శోభ హెచ్చరించారు.




అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది

డెంగ్యూపై అప్రమత్తంగా ఉండండి

శ్రీకాకుళం: డెంగ్యూపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య ఆదేశించారు. ఈమేరకు జీవో 144ను బుధవారం ఆమె జారీచేశారు. ప్రస్తుతం వ్యాధులు ప్రబలుతున్నాయని... డెంగ్యూ జ్వరాలు నమోదుకాగానే తక్షణం జిల్లా వైద్యఆరోగ్యశాఖకు సమాచారమందించాలన్నారు. వ్యాధి నిర్ధారణకు రక్తపరీక్షలను నిర్వహించాలని స్పష్టంచేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నా.. సంబంధిత ఆసుపత్రులు తప్పనిసరిగా సమాచారం తెలియజేయాలని చెప్పారు.

ధర్మశాస్త్ర ఆలయంలో ప్రత్యేక పూజలు



గణపతి హోమం నిర్వహిస్తున్న అర్చకులు

పాతశ్రీకాకుళం: నగరంలోని శ్రీధర్మశాస్త్ర దేవాలయంలో అర్చకులు వేదుల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో బుధవారం నిత్యపూజలు, క్షీరాభిషేక పూజలు, అష్టోత్తర నామార్చన, గణపతి హోమం నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు నందికేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మిమిక్రీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 2 వరకూ నిత్యపూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతిరోజూ క్షీరాభిషేకం, అష్టోత్తరనామార్చణ, గణపతిహోమాలు ఉంటాయని తెలిపారు. బలగ అయ్యప్పస్వామి ఆలయంలో అర్చకులు దేవరకొండ శంకరనారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి క్షీరాభిషేకం, నిత్యపూజలు నిర్వహించారు. కల్యాణ వేంకటేశ్వరస్వామి, శివబాలాజీ ఆలయాల్లో అర్చకులు సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. విశ్రాంత గ్రంథాలయాధికారి గుంటుకు విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో వినాయకచవితి సందర్భంగా వినాయవ్రతకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కామేశ్వరరావు, నిష్టల నర్శింహమూర్తి పాల్గొన్నారు.

సుంకరపాలెంలో పొలం పిలుస్తోంది

సుంకరపాలెం(గార): సుంకరిపాలెంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పైల నవీన్ మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే సాగు పద్ధతులు చేపట్టాలన్నారు. యాంత్రీకరణను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అజోల్లా పెంపకం గురించి, దాని ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామానికి చెందిన ఎం.రామారావు పొలంలో అజోల్లాను ప్రయోగాత్మకంగా చల్లి చూపించారు. కాలిబాటలు ప్రయోజనం, జింక్ వాడకం, నీటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈవో ఎరుకనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ రిప్రజెంటేటివ్‌ల శాంతి ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ, 8 ఏపీఎంఎస్‌ఆర్‌యూల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీకాకుళం నగరంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇటీవల గోరఖ్‌పూర్‌లో బాబా రాఘవ దాస్ మెడికల్ కళాశాలలో ఆక్సిజన్ సరఫరా లేక మృతిచెందిన పసిపిల్లలను నివాళిగా, యూపీ ప్రభుత్వం బాధ్యతారాహిత్యానికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని చేపట్టారు. పీపీసీ కమిటీ కన్వీనర్ వై.శ్రీనివాస్, ఏపీఎంఎస్‌ఆర్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.సతీష్‌కుమార్, కార్యదర్శి ఎన్.మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఘటనకు యూపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఏఐఐఈఏ నాయకుడు ఆచారి, బీఎస్‌ఎన్‌ఎల్ నుంచి గోవర్ధనరావు, బీఈఎఫ్‌ఐ నుంచి ఎం.శ్రీనివాసరావు, ఆర్టీసీ నుంచి ఎస్‌డబ్ల్యూనేత లక్ష్మణరావు, ఏపీటీఎఫ్ నుంచి భానుమూర్తి, ఏపీఎంఎస్‌ఆర్‌యూ నుంచి డీవీటీ రాజు, దేవికిరణ్, కల్యాణ్‌రాజు పాల్గొన్నారు.

బరాటం కామేశ్వరరావుకు ఆత్మీయ సత్కారం

కలెక్టరేట్: తెలుగు రచయితల వేదిక గౌరవాధ్యక్షుడు, జిల్లా ధర్మప్రచారపరిషత్ ఉపాధ్యక్షుడిగా విశేష సేవలందిస్తున్న బరాటం కామేశ్వరరావుకు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బరాటం కామేశ్వరరావు ఎన్నో సేవలందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఆయన సేవలను గుర్తించి టీటీడీ సత్కరించడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తెలుగు రచయితల వేదిక సభ్యులు ఉత్తరావిల్లి నాగేశ్వరరావు, ఎస్.మోహనరావు, జి.చిరంజీవి, బి.గౌరీశంకర్, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


కామేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

తలాక్‌పై సుప్రీం తీర్పు హర్షణీయం


మహిళలకు స్వీట్లు పంచిపెడుతున్న ఉమామహేశ్వరి

పాత శ్రీకాకుళం : తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ శవ్వాన ఉమామహేశ్వరి అన్నారు. బుధవారం కార్యకర్తలతో కలిసి నగరంలో ముస్లిం మహిళలకు మిఠాయిలను పంచిపెట్టారు. వివక్షను నియంత్రించేలా సుప్రీం వెల్లడించిన తీర్పు శుభపరిణామమని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సైరాభాను, బేగం, కమర్‌జాన్, సునేఖాఖకాన్, ఛాయాదేవి, సత్యవతి, చంద్రావతి, జ్యోతీరాణి, భాగ్యలక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిలక్‌నగర్‌లో చోరీ?

చాపురం(శ్రీకాకుళం రూరల్): చాపురం పంచాయతీ తిలక్‌నగర్ కాలనీలో తలుపులు వేసి ఉన్న ఇంట్లో బుధవారం సాయంత్రం చోరీ జరిగింది. గుర్తించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి యజమాని విశ్రాంత టెలికాం డీఈ రాజు అని.... ఆయన బెంగుళూరులో ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలిసిన వెంటనే సీఐ రఘువీర్‌విష్ణు ఘటనాస్థలానికి చేరుకున్నారు. కానీ ఇంట్లోకి ప్రవేశించలేదు. ఎవరూ ఫిర్యాదు చేయలేదని.... ఫిర్యాదు చేయనిదే విచారణ చేపట్టలేమంటూ వెనుదిరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

టంగుటూరికి ఘన నివాళి

గార : టంగుటూరి జీవితం ఆదర్శనీయమని ఎంపీడీవో కాంతారావు, తహసీల్దారు సింహాచలం అన్నారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతుల జయంతిని నిర్వహించారు. ఎంపీడీవో, రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టంగుటూరి చిత్రపటానికి ఎంపీడీవో, తహసీల్దారు, ఇతర పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దారు ఎం.చక్రవర్తి, ఈవోపీఆర్డీ ఎస్.రామ్మోహనరావు, ఆర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో...

పాతశ్రీకాకుళం : కాజీపేట ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. సర్పంచ్ ముద్దాడ సుమతి, హెచ్ఎం గొర్లె మహేశ్వరరావు టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, శ్రీగౌరి, ఎంపీటీసీ సభ్యులు జి.బాబూరావు, ఎం.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


గారలో టంగుటూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీడీవో


కాలేజీ నిర్మించాల్సిన ప్రాంతం..ఇన్‌సెట్‌లో జారీచేసిన జీవో

ఫలించిన ఎదురుచూపులు

- నందిగాంకు జూనియర్ కాలేజీ మంజూరు
- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- ఇచ్చిన హామీని నెరవేర్చుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి: దశాబ్దాల కల నెరవేరింది. బౌగోళికంగా జిల్లాలో పెద్ద మండలమైన నందిగాంకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసింది. 2017-18 విద్యా సంవత్సరంలో కళాశాల తరగతులు ప్రారంభించాలని జీవోలో పేర్కొంది. దీంతో మండలంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకూ ఎన్నికల హామీగా ఉన్న జూనియర్ కాలేజీ ఏర్పాటు...మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో కార్యరూపం దాల్చుకుంది. ఇటు మైదాన, అటు కొండల ప్రాంతాల సమాహారంగా ఉన్న నందిగాం మండలానికి జూనియర్ కాలేజీ తప్పనిసరి అని...మండలానికి చెందిన విద్యార్థులు పలాస, టెక్కలి, మెళియాపుట్టి వంటి ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని మంత్రి అచ్చెన్న సీఎం చంద్రబాబుకు వివరించడంతో ఆయన స్పందించి కాలేజీ మంజూరు చేశారు. ముఖ్యంగా కొండల ప్రాంతంలోని దాదాపు 15 పంచాయతీల విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. రాజకీయాలకతీతంగా దీనిపై నేతలు స్పందిస్తున్నారు. చొరవచూపిన మంత్రి అచ్చెన్నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

● చాలా సంతోషంగా ఉంది..



దివంగత ఎర్రన్నాయుడు ఆశయం నెరవేరింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇద్దరు ముఖ్యమంత్రులు జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీ తుంగలోకి తొక్కారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ నె రవేర్చుతున్నాననే తృప్తి లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పట్టుబట్టి జూనియర్ కళాశాలను సాధించగలిగాను. కళాశాల ఏర్పాటుకు జీవో నా చేతులు మీదుగా విడుదల కావడం పట్టలేని సంతోషంగా ఉంది. రాష్ట్రంలో అతిపెద్ద మండలమైన నందిగాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించడం గర్వంగా ఉంది.

కింజరాపు అచ్చెన్నాయుడు, మంత్రి, స్థానిక శాసనసభ్యుడు

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

అంధకారంలో కవిటిఅగ్రహారం

కవిటిఅగ్రహారం(నందిగాం): కవిటిఅగ్రహారం అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మూడురోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో చీకట్లోనే కాలాన్ని వెళ్లదీయాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోయారు. విద్యుత్ సరఫరా నిలిపివేసిన విషయాన్ని స్థానిక ఏఈ, డీఈఈలకు చెప్పినా చర్యలు తీసుకోలేదని గ్రామానికి చెందిన బడే తిరుపతిరావు తదితరులు తెలిపారు. అసలే చీకటిరాత్రులు, ఆపైన వర్షాలు పడుతుండడంతో వీధులతో పాటు ఇళ్లల్లో కూడా చీకటి అలుముకొని చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి ఇబ్బందులు తొలగించాలని కోరారు.

సర్వీస్ రోడ్డులో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సు



గోతుల్లో కూరుకుపోయిన బస్సును నెడుతున్న దృశ్యం

పాకివలస(కోటబొమ్మాళి): పాకివలస సర్వీస్ రోడ్డులో బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు కూరుకుపోయింది. కొంతకాలంగా ఈ సర్వీసు రోడ్డు గోతులమయమై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. దీంతో వాహనదారులు, గ్రామస్థులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో బస్సు కూరుకుపోవడంతో గ్రామస్థులు దాన్ని బయటకు తీసేందుకు సహకరించారు.

శ్రమదానంతో రోడ్డు మరమ్మతులు

వింజాంపాడు(కోటబొమ్మాళి): హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధి వింజాంపాడు నుంచి జాతీయ రహదారి వరకు ఉన్న రెండు కిలో మీటర్ల రోడ్డును గ్రామస్థులు బుధవారం శ్రమదానంతో బాగుచేసుకున్నారు. ఈ రోడ్డు కొంతకాలంగా గోతులమయమై చినుకుపడితే చిత్తడిగా మారి ప్రయాణ యోగ్యంగా లేకపోవడంతో గ్రామస్థులు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఎన్నిసార్లు విన్నవించినా స్పందించలేదు. దీంతో గ్రామస్థులంతా చందాలు వేసుకొని గ్రావెల్, క్రషర్‌పౌడర్ తీసుకువచ్చి శ్రమదానంతో రోడ్డు బాగుచేసుకున్నారు.



రహదారిని శ్రమదానంతో బాగుచేసుకుంటున్న గ్రామస్థులు

రసాయన ఎరువులను మోతాదులో వాడాలి



పొలంపిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

ప్రతాపవిశ్వనాథపురం(నందిగాం): రసాయన ఎరువుల్ని మోతాదులో వాడాలని మండల వ్యవసాయాధికారి కె.సురేష్ రైతులకు సూచించారు. బుధవారం ఆయన ప్రతాపవిశ్వనాథపురం, చెరుకుపల్లి గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించి మాట్లాడారు. మోతాదుకు మించి యూరియా, డీఏపీ వాడితే తెగుళ్ల సోకుతాయన్నారు. అగ్గితెగులు, పొడతెగులు ఆశించకుండా తీసుకోవాల్సిన చర్యల్ని వివరించారు. అనంతరం నరేంద్రపురంలో ఉన్న చంద్రన్న రైతు క్షేత్రాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతు నీలవేణి, ఏఈవో పి.సురేష్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

'విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి'

టెక్కలి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అర్హత ఉంటే సరిపోదని, దాంతో వృత్తి విద్యా నైపుణ్యాన్ని పెంచుకోవాలని బీఎస్‌జేఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సెక్రటరీ కోత మురళీధర్ అన్నారు. బుధవారం ఆయన కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజర్ గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత ప్రపంచ ధోరణిని అవగాహన చేసుకొని తమ నైపుణ్యాభివృద్ధిని మెరుగుపర్చుకొని ముందస్తు ప్రణాళికలతో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్‌రూంలు తయారుచేసేందుకు అన్నివిధాలా ప్రోత్సాహం అందజేస్తున్నామని, డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి మక్కువున్న రంగంలో రాణించేందుకు సాంకేతిక సహాయాన్ని ఇస్తున్నామని తెలిపారు.

'టంగుటూరి సేవలు చిరస్మరణీయం'



టెక్కలి: టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు



నందిగాం: ప్రకాశం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ రామకృష్ణ

టెక్కలి: రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జయంతిని బుధవారం టెక్కలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి పోరాటపటిమ ఈ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.తిరుపతిరావు ఆధ్వర్యంలో టంగుటూరి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.గోపాల్, ఎన్‌హెచ్‌కే జనార్దనరావు, డాక్టర్ ఎస్.ధర్మారావు, ఎ.రామారావు తదితరులు పాల్గొన్నారు. మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ, ఎంపీడీవో వై.రవీంద్రకుమార్, ఈవోపీఆర్‌డీ హరిహరరావు, మామిడి రాము, మట్ట పురుషోత్తం పాల్గొన్నారు. శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి తమిరె వైకుంఠరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ పట్నాయక్, ఎంపీటీసీ సభ్యుడు సోమేశ్వరరావు, డి.తులసీరాంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నాగభూషణం, కె.రామకృష్ణ, భాస్కరరావు, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశంకు ఘన నివాళి

నందిగాం: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జయంతిని నందిగాం ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రకాశం చిత్రపటానికి జడ్పీటీసీ సభ్యుడు కె.బాలకృష్ణారావు, ఎంపీడీవో పి.రాంబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ ఎ.రాంబాబు, మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరి ఆదర్శప్రాయుడు

కోటబొమ్మాళి: టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను ఆదర్శంగా తీసుకుందామని ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఎంపీడీవో ఎ.రేణుక అన్నారు. మండల కార్యాలయంలో టంగుటూరి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టంగుటూరి దేశానికి, ముఖ్యంగా రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోయిన రమేష్, వైస్ ఎంపీపీ కళ్లి నాగయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్ నేతృత్వంలో ఆర్ఐలు ప్రకాశరావు, శ్రీనివాసరావు, సిబ్బంది టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

టెక్కలి: నెలకు పది(2012కు ముందు ఉన్న క్రిమినల్ కేసులు) కేసులు చొప్పున సత్వర న్యాయం చేయాలని హైకోర్టు జీవో జారీచేయడాన్ని నిరసిస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విధులను బహిష్కరించారు. ఈ విధానం వలన సాక్షులను తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయని, న్యాయవాదులకు ఇక్కట్లు తప్పవనే ఉద్దేశ్యంతో విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెండి గౌరీపతి, కార్యదర్శి పేడాడ బాబూరావు, దివ్వల వివేకానంద, సాయిరాజు, తిర్లంగి జానకిరామయ్య, పేడాడ బాబూరావు, మెట్ట గోవిందు, మధు, రమణరావు, వైకుంఠరావు పాణిగ్రాహి, పొట్నూరు ఆనందు, దవళ రాజేశ్వరరావు, బాలకృష్ణ, జగన్నాయకులు, రాజన్నాయుడు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి కోర్టు వద్ద నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

కోటబొమ్మాళిలో...

కోటబొమ్మాళి: స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ సివిల్‌జడ్జి కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. 2018 మార్చిలోగా పెండింగ్‌లో ఉన్న కేసులు విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు నిరసనగా తామంతా విధులను బహిష్కరిస్తున్నామని న్యాయవాదులు తెలిపారు. ఈ సర్క్యులర్ ద్వారా న్యాయవాదులకు చిన్నచూపు చూస్తున్నట్లే భావిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండ వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'మట్టి వినాయకుడినే పూజిద్దాం'

చాకిపల్లి(టెక్కలి): నేషనల్ గ్రీన్‌కోర్ విద్యార్థులతో చాకిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాల వర్క్‌షాప్‌ను ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయాల్లో భాగంగా పూజలు చేయాలే గానీ, అది మన మనుగడకు అవరోధం కాకూడదని, మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించాలని తెలిపారు. నేషనల్ గ్రీన్‌కోర్ ఇన్‌చార్జ్ యు.గణపతిరావు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన, రసాయనిక రంగులతో చేసిన బొమ్మలను పూజించడం వలన నీరు, నేల, గాలి కలుషితం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారావు, చిట్టెన్న, శ్రీనివాస్, విక్రమరావు, సోమశేఖర్, చిన్నారావు, మురళీకృష్ణ, జగదీశ్వరరావు, కాంచన, వాణి, వెంకటేష్, నీలకంఠేశ్వరరావు,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చాకిపల్లి గ్రామంలో మట్టి విగ్రహాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



మట్టి వినాయక ప్రతిమలతో విద్యార్థుల ప్రదర్శన

గ్రంథాలయాధికారికి సన్మానం



గ్రంథాలయాధికారిని సన్మానిస్తున్న దృశ్యం

టెక్కలిటౌన్: విధి నిర్వహణలో విశిష్టమైన సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పితాని సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్న గ్రంథాలయాధికారి తమిరె వైకుంఠరావును బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఇండుగ సోమేశ్వరరావు, చంద్రశేఖర్ పట్నాయక్, దుక్క తులసీరాంరెడ్డి, ఆర్.నాగభూషణం, కె.రామకృష్ణ, జి.రామమోహన్ రెడ్డి, జె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

'బురద నీరు వచ్చినా పట్టించుకోరా?'

టెక్కలిటౌన్: పట్టణంలో తాగునీటి కొళాయిల ద్వారా బురదనీరు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం నాయకుడు నంబూరి షణ్ముఖరావు అన్నారు. కాలువల్లోని మురుగునీరు, రోడ్లపై ప్రవహించిన వర్షం నీరు పైపుల్లోకి చేరుతోందంటే అధికారుల నిర్లక్ష్యం ఎలా ఉందో తెలుస్తోందన్నారు. పైపులైన్లు పాడై నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. టెక్కలిలో కలుషిత నీరు తాగి ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారని, సరైన వైద్యం లభించడం లేదన్నారు.

మూడు దశాబ్దాల కల... ఈడేరిన వేళ

● ఎట్టకేలకు నందిగాంకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు ● జీవో విడుదల ● సర్వత్రా హర్షం

టెక్కలి: ఎట్టకేలకు నందిగాంకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరయింది. 2017-18 విద్యా సంవత్సరంలోనే కాలేజీ ప్రారంభించాలని ప్రభుత్వం జీవోఆర్‌టీ నెం.155/23-08-2017 విడుదల చేసింది. దీంతో నందిగాం మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. విస్తీర్ణంలో రాష్ట్రంలో అతి పెద్ద మండలం నందిగాం అయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకాలేదు. గతంలో ప్రజాప్రతినిధులు నందిగాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదు. కె.అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత జూలై 26, 2014న మదనాపురం కస్తూర్బా విద్యాలయం ప్రారంభోత్సవానికి(జూన్3, 2015) వచ్చినప్పుడు లఖిదాసుపురం టీడీపీ సమావేశంలో, జూలై 16, 2015న నందిగాంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో, ఆగస్టు 5, 2017 నందిగాంలో పాఠశాల


నందిగాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహించేది ఈ భవనాల్లోనే

అదనపు భవనాలు ప్రారంభోత్సవంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకువస్తానని ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చింది. మూడు దశాబ్దాలుగా జూనియర్ కళాశాల కోసం ఈ ప్రాంతీయులు ఎదురుచూస్తున్నా కల ఈడేరినట్లయింది. ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సిన ఆవస్యకతను మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో చివరకు ఇది కార్యరూపం దాల్చింది. ఎట్టకేలకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ జూనియర్ కళాశాల మంజూరు ఉత్తర్వులు విడుదల చేశారు. దీంతో నందిగాం మండల వాసులు ఇంటర్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బంది తప్పనుంది. మొత్తం మీద నందిగాం లాంటి వెనుకబడిన మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంత్రి అచ్చెన్నాయుడు ఏర్పాటు చేయించడంతో ఈ ప్రాంతవాసుల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

పట్టుబట్టి సాధించా



దివంగత ఎర్రన్నాయుడు కల ఫలించింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇద్దరు ముఖ్యమంత్రులు వై.ఎస్. రాజశేఖరరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి నందిగాంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీ తుంగలోకి తొక్కారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చుతున్నాననే తృప్తి లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పట్టుబట్టి మరీ జూనియర్ కళాశాలను సాధించగలిగా. నందిగాం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు జీవో నా చేతులు మీదుగా విడుదల కావడం సంతోషంగా ఉంది.

- అచ్చెన్నాయుడు, రాష్ట్ర మంత్రి

నందిగాంలో మిన్నంటిన సంబరాలు

నందిగాం: ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ జీవో జారీ చేయడంతో నందిగాంలో సంబరాలు మిన్నంటాయి. మంత్రి అచ్చెన్నాయుడు పట్టుదలతో కృషిచేసి కళాశాల మంజూరుచేయించడంతో నందిగాంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేశారు. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయనున్న జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బాణసంచా కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. వంశధార ప్రాజెక్ట్ చైర్మన్ మళ్ల బాలకృష్ణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు కొన్ని ప్రసాదరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. అభివృద్ధే టీడీపీ మంత్రమని వారు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పి.దీనబంధునాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఎం.మోహనరావు, ఎస్.జానకిరాం, సర్పంచ్‌లు మాదిన లోకనాథం, దట్టి శ్రీనివాసరావు, తమిరె నర్సింహులు, ముదిలి సింహాచలం, శిష్టు గున్నయ్య, పోలాకి మోహనరావు, జీరు మోహనరావు, కుజ్జ తాతయ్య, నాయకులు బలగ భీమారావు, కిష్టమ్మ, చలపతిరావు, రవికుమార్, గడ్డెయ్య, నారాయణరావు, సుభద్ర, సింహాద్రినాయుడు, ప్రదీప్‌కుమార్ పాణిగ్రహి, లక్ష్మణరావు, ప్రసాదరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


నందిగాంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వినాయక విగ్రహాల పంపిణీ


టెక్కలిలో వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దుర్గారావు

టెక్కలి: టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్‌లో పండ్ల వ్యాపారం చేసుకుంటున్న లఖినాన దుర్గారావు బుధవారం వెయ్యి వినాయక విగ్రహాలను, వినాయక వ్రతకల్ప పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మూడేళ్లుగా విగ్రహాలను, పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. పండగల్లో వినాయక చవితి ఆది పండగని, అందుకే ఉచితంగా పేదలకు వినాయక విగ్రహాలు, వ్రతకల్ప పుస్తకాలు పంపిణీ చేస్తున్నానని దుర్గారావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. అనకాపల్లి, తునిలో ఈ విగ్రహాలను కొనుగోలుచేసి తీసుకువచ్చినట్లు చెప్పారు. దుర్గారావును పలువురు అభినందించారు.

'సాధనతోనే మెరుగైన ఫలితాలు'


విద్యార్థినులతో పాఠం చదివిస్తున్న ఉపవిద్యాశాఖాధికారి

టెక్కలి: నిత్య సాధనతోనే మెరుగైన ఫలితాలు సాధ్యమని టెక్కలి డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి బి.సత్యనారాయణమూర్తి చెప్పారు. బుధవారం ఆయన స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల పఠనాశక్తిని పరిశీలించారు. బట్టీపట్టే విధానాన్ని పక్కన పెట్టి సబ్జెక్టుల వారీ చదువుకుంటే మంచి ఫలితాలు సాధించగలరన్నారు. ఏ ఒక్కరు తెలివితక్కువ వారు కారని, సబ్జెక్టు మీద దృష్టి పెట్టి చదివితే విజయాలు సొంతం చేసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నేమాని అరుణకుమారి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ


విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్యామసుందరాపురం(టెక్కలిటౌన్): మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ప్రభుత్వం మంజూరుచేసిన భోజన ప్లేట్లను శ్యామసుందరాపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ జి.భూలక్ష్మి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ఖగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ జి.నాగ్వేరరావు, పొట్నూరు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు కనకాచలం విగ్రహావిష్కరణ

టెక్కలి: ప్రజా సంఘాల నాయకుడు హనుమంతు కనకాచలం విగ్రహాన్ని గురువారం టెక్కలి మండలం తలగాంలో ఆవిష్కరించనున్నట్లు సీపీఎం నాయకుడు నంబూరి షణ్ముఖరావు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

'రజకులను ఎస్సీల్లో చేర్చాలి'

సంతబొమ్మాళి: రజకులను ఎస్సీల్లో చేర్చాలని మండల రజక సంఘం అధ్యక్షుడు ధర్మవరపు అప్పారావు డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ నాయకులు హామీలు ఇస్తున్నారు తప్ప వాటి అమలును విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అణగారిన వర్గాలుగా ఉన్న రజకుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలిచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు ప్రైవేట్ విద్యా సంస్థల బంద్

టెక్కలి: రాష్ట్ర విద్యా సంస్థల ఐక్యవేదిక పిలుపు మేరకు గురువారం అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాల్సిందిగా జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ గౌరవాధ్యక్షుడు రాధాచరణ్ పట్నాయక్, జిల్లా అధ్యక్షుడు మెట్ట వైకుంఠరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై విద్యా సంఘాలు చేస్తున్న దౌర్జన్యాలకు నిరసనగా ఈ బంద్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని కోరారు.